ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక




ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి

Publisher&Editor: 9391690609,Office :7893003409
aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/

www.aksharamtelugudaily.com

సుఖ

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

శనివారం 15 జూన్ 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 86 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## జూలై 7 నుంచి బోనాలు..



## లా అండ్ ఆర్డర్ పట్ల

# కఠినంగా వ్యవహరించాలి

### డీజీపీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు

హైదరాబాద్, జూన్ 14 (అక్షరం న్యూస్)

తెలంగాణలో లా అండ్ ఆర్డర్ పట్ల కఠినంగా వ్యవహరించాలని డీజీపీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. పెద్దపల్లి జిల్లాలో జరిగిన మైనర్ అమ్మాయి అత్యాచారం, హత్య ఘటనపై పూర్తి స్థాయి విచారణ చేయాలని డీజీపీని ఆదేశించారు.పోక్సో చట్టాన్ని, ఐపీసీ చట్టాన్ని వినియోగించి, ఫోరెన్సిక్‌ను సమర్థంగా వాడుకొని కేసును పకడ్బందీగా విచారణ చేసి అతిత్వరగా ఫాస్ట్ ట్రాక్ కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేయాలని డీజీపీకి ఆదేశాలు ఇచ్చారు. నిందితునికి కఠిన శిక్ష పడేలా చూడాలని ఆదేశించారు. పెద్దపల్లి జిల్లాలో ఆరేండ్ల బాలికపై అత్యాచారానికి పాల్పడి హత్య చేసిన అమానుష ఘటనపై ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. వెంటనే పోక్సో యాక్ట్ కింద కేసు నమోదు చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం తగిన న్యాయం చేస్తుందని భరోసా ఇచ్చారు.



## ధరణి పోర్టల్‌లో సమస్యలకు

# త్వరలోనే పరిష్కారం

### రెవెన్యూ, గృహ, సమాచార పౌర సంబంధాలశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

హైదరాబాద్, జూన్ 14 (అక్షరం న్యూస్)

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తీసుకువచ్చిన ధరణి పోర్టల్ వల్ల రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది కుటుంబాలు భూ సమస్యలతో సతమవుతూ సమస్యలను ఎదుర్కొంటున్నాయని ఈ పోర్టల్‌తో ఎన్నో కుటుంబాలు ఛిన్నాభిన్నం అయ్యాయని రెవెన్యూ, గృహ (హౌసింగ్), సమాచార పౌర సంబంధాలశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.పార్లమెంట్ ఎన్నికల ప్రక్రియ ముగిసిన తర్వాత తాను స్వయంగా ఖమ్మం జిల్లాలో క్షేత్రస్థాయిలో పర్యటించినప్పుడు ప్రతి గ్రామంలో రెండు వందల కుటుంబాలకు



# త్వరలోనే 13,000 టీచర్ పోస్టులు భర్తీ

### రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

నల్లగొండ, జూన్ 14 (అక్షరం న్యూస్)

ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు విద్యను అందించాలని రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఆయన నల్గొండ జిల్లా నార్కట్‌పల్లి మండలం బ్రాహ్మణ వెల్లంల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు యూనిఫామ్స్, పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చదువుతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని, అందువల్ల తల్లిదండ్రులు తప్పనిసరిగా పిల్లలందరినీ బడికి పంపించాలని కోరారు.రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలను పటిష్టం చేయడం ద్వారా నాణ్యమైన విద్యను అందించేందుకు రూ.600 కోట్ల నిధులు విడుదల చేశామన్నారు. పట్టుదలతో కృషి చేస్తే సాధించలేనిది ఏదీ లేదని, విద్యార్థులు పెద్ద లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని చదవాలన్నారు. త్వరలోనే 13,000 కొత్త టీచర్ పోస్టులను భర్తీ చేయనున్నట్లు ఆయన తెలిపారు. అంతకుముందు మంత్రి విద్యార్థుల చేత సామూహిక అక్షరాభ్యాసం చేయించారు.




## మాజీ మంత్రి కేటీఆర్‌కు

# హైకోర్టు నోటీసులు



## హైదరాబాద్‌లో 5 వేల కిలోల

# డ్రగ్స్ ధ్వంసం



## ఉట్కూరు హత్యపై సీఎం రేవంత్ రెడ్డి

# ఆగ్రహం.

### చర్యలు తీసుకోవాలని డీజీపీకి ఆదేశాలు



# యెడ్యూరప్పకు ఊరట..

### 17 వరకు అరెస్ట్ వద్దని హైకోర్టు ఆదేశం

బెంగళూరు : లైంగిక వేధింపుల కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి బీఎస్ యెడ్యూరప్పకు ఊరట లభించింది. ఆయనను ఈ నెల 17 వరకు అరెస్ట్ చేయవద్దని కర్ణాటక హైకోర్టు పోలీసులకు ఆదేశించింది. మైనర్ బాలికపై లైంగిక వేధింపులకు పాల్పడ్డారంటూ యెడ్యూరప్పపై కర్ణాటక సీఐడీ పోలీసులు పోక్సో కేసు నమోదు చేశారు.




## ఇటలీలో మోడీ

# బిజీబిజీ..



# హామీల అమల్లో కాంగ్రెస్ విఫలం

### మాజీ మంత్రి హరీశ్ రావు


రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నీటి మూటలను తలపిస్తున్నాయని హరీశ్ రావు అన్నారు. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో హామీలు అమలు చేస్తామని బాండ్ పేపర్లపై రాసిచ్చిన కాంగ్రెస్ పార్టీ 191 రోజులు గడిచినా అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు.



## డీఎస్సీ అభ్యర్థులకు

# గుడ్ న్యూస్..

### డిగ్రీలో కనీస మార్కుల అర్హత శాతం తగ్గింపు



# ధరణి పోర్టల్‌లో సమస్యలకు త్వరలోనే పరిష్కారం

పైగా భూ సంబంధిత సమస్యలను ఎదుర్కొంటున్న విషయం తన దృష్టికి వచ్చిందని పేర్కొన్నారు.

ఈ సమస్యల నుంచి ఉపశమనం కలిగించడానికి ధరణి పోర్టల్‌ను పునర్వ్యవస్థీకరించి భూ సంబంధిత వ్యవహారాలను అందుకు సంబంధించిన చట్టాలలో మార్పులు తేవాల్సిన అవసరం ఏర్పడిందని, ఈ దిశగా ఇప్పటికే అవసరమైన చర్యలు చేపట్టామని ఆయన వెల్లడించారు. శుక్రవారం డా.బీ.ఆర్.అంబేద్కర్ సచివాలయంలోని తన కార్యాలయంలో మంత్రి శ్రీనివాస్ రెడ్డి ధరణి కమిటీ సభ్యులు ఎం.కోదండరెడ్డి, ఎం.సునీల్ కుమార్, మధుసూదన్‌లతో సమావేశమయ్యారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గత ప్రభుత్వం ఎంతో హడావిడిగా ఎలాంటి అధ్యయనం చేయకుండా తీసుకువచ్చిన ధరణి పోర్టల్ కారణంగా ప్రజలు ఎన్నో సమస్యలు ఎదుర్కొన్నారని, ఈ సమస్యలను పరిష్కరించేందుకు తమ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతను ఇస్తోందని చెప్పారు.

ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రెవెన్యూ వ్యవస్థ (ధరణి) ప్రక్షాళన చేసేందుకు సత్వర చర్యలు తీసుకుంటున్నామని, ధరణి పోర్టల్ అమలు కారణంగా వచ్చిన సమస్యలను అధ్యయనం చేయడానికి అయిదుగురు సభ్యులతో కమిటీని ఏర్పాటు చేశామని, ఈ కమిటీ చేసిన సిఫారసులపై సమావేశంలో సుదీర్ఘంగా చర్చించామని, ఈ కమిటీ తుది నివేదిక ప్రభుత్వానికి సమర్పించేకంటే ముందు అన్నీ జిల్లా కలెక్టర్లతో సమావేశం నిర్వహించాలని నిర్ణయించినట్టు వెల్లడించారు.

ఈ కమిటీ రాష్ట్రంలో భూ సంబంధిత నిపుణులు, అధికారులతో చర్చించడంతో పాటు 18 రాష్ట్రాలలోని ఆర్‌వోఆర్ చట్టాన్ని (యాక్ట్‌ను) క్షుణ్ణంగా పరిశీలించిందని భూమి వివాదాల పరిష్కారం కోసం రెవెన్యూ ట్రిబ్యునల్‌లను ఏర్పాటు చేయాలని, భూమికి సంబంధించిన ముఖ్యమైన చట్టాలను కలిపి ఒకే చట్టంగా రూపొందించాలని కమిటీ సూచించిందని మంత్రి పొంగులేటి వెల్లడించారు.

## తెలంగాణలో కొనసాగుతున్న ఆవర్తన ద్రోణి..

పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు

**హైదరాబాద్, జూన్ 14 (అక్షరం న్యూస్)**



తెలంగాణ నుంచి మధ్య బంగాళాఖాతంలోని ప్రాంతాల వరకు కొనసాగిన ద్రోణి శుక్రవారం రాయలసీమ నుంచి పశ్చిమ మధ్య బంగాళాఖాతం మీదుగా మధ్య బంగాళాఖాతం వరకు సగటు సముద్ర మట్టం నుంచి 3.1 కి.మీ నుంచి 5.8 కి.మీ మధ్యలో కొనసాగుతుంది. గాలులు పశ్చిమ దిశ నుంచి తెలంగాణ రాష్ట్రం వైపుకు వీస్తున్నాయి. దీని ప్రభావంతో రాబోయే మూడు రోజులు రాష్ట్రంలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కొన్ని చోట్ల కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ శాఖ తెలిపింది. శని, ఆదివారాల్లో రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులు గంటకు 30 నుంచి 40 కి.మీ వేగంతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది.

శుక్రవారం మెదక్ జిల్లాలో వడగాళ్ల వాన కురిసినట్లు అధికారులు తెలిపారు. వికారాబాద్ జిల్లాలో కొన్ని చోట్ల భారీ వర్షం కురిసినట్లు తెలిపారు. శనివారం రాష్ట్రంలోని నిజామాబాద్, నల్లగొండ, సూర్యాపేట, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట,జోగులాంబ గద్వాల జిల్లాలలో అక్కడక్కడ వర్షం కురిసే అవకాశం ఉందని తెలిపింది. అదే విధంగా ఆదివారం నిజామబాద్, రాజన్న సిరిసిల్ల,కరీంనగర్,పెద్దపల్లి, ములుగు, భద్రాద్రికొత్తగూడెం, ఖమ్మం, నల్లగొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగామ, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల్ జిల్లాల్లో అక్కడక్కడ వర్షం కురిసే అవకాశం ఉన్నట్లు తెలిపింది. దీంతో ఆయా జిల్లాలకు రెండు రోజులు వాతావరణ శాఖ ఎల్లో అలెర్ట్ జారీ చేసింది.

## ఉట్కూరు హత్యపై సీఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం

నారాయణపేట, జూన్ 14 (అక్షరం న్యూస్)

నారాయణపేట జిల్లా ఊట్కూరులో జరిగిన హత్యపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఊట్కూరు మండలం చిన్నపొర్ల గ్రామంలో పొలం వద్ద సంజీవ్ అనే వ్యక్తిని మరో ఇద్దరు వ్యక్తులు కర్రలతో కొట్టారు. ఈ ఘటనలో తీవ్ర గాయాలపాలైన సంజీవ్‌ను మహబూబ్ నగర్ జిల్లా ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ ఘటనపై సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. అరాచకాలు, హత్యలకు పాల్పడేవారిపై చర్యలు తీసుకోవాలని డీజీపీకి ఆదేశాలు జారీ చేశారు. శాంతిభద్రతల విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లు తేలితే పోలీసులపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## హామీల అమల్లో కాంగ్రెస్ విఫలం

పొరుగు రాష్ట్రం ఏపీలో అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి చంద్రబాబు అన్ని రకాల పింఛన్లు పెంచారు. మరోవైపు ఒరిస్సా ముఖ్యమంత్రికి వరి కనీస మద్దతు ధర రూ. 3100గా నిర్ణయించారు అని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరిచి ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా వృద్ధులు, వితంతువులకు 4వేలు, వికలాంగులకు 6వేలు పింఛన్లు పెంచేలా తక్షణమే నిర్ణయం తీసుకోవాలి, అదేవిధంగా ఎన్నికల హామీలో చెప్పినట్లుగా అన్ని రకాల వడ్లకు బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## నా స్థలం నాకు ఇప్పించండి

ఖమ్మం/ తల్లాడ జూన్ 14 (అక్షరంన్యూస్)

ఇందిరమ్మ పథకం కింద 2009లో తనకు కేటాయించిన 75 గజాల స్థలం ( ప్లాట్ నెంబర్ ఎ బి 253 ) ను కొందరు కబ్జా చేశారని ,
తనకు తన స్థలం ఇప్పించాలని కోరుతూ జాయింట్ కలెక్టర్ మధుసూదన్ నాయక్ కు బాధితురాలు తాడోజు నాగమణి వినతి పత్రాన్ని అందజేశారు. ఖమ్మం నగరం కు అతి సమీపం లోని కోయ చెలుక రెవిన్యూ గ్రామ సర్వే నెంబర్ 192 పరిధిలో వచ్చే పువ్వాడ ఉదయ్ నగర్ కాలనీ లో ఇందిరమ్మ పథకం కింద 75 చదరపు గజాల స్థలాన్ని మంజూరు చేశారని వినతి పత్రంలో నాగమణి వివరించారు. ఆర్థిక కారణాల దృష్ట్యా ఆ స్థలంలో బేస్మెంట్ వరకు నిర్మాణం చేసుకోగా తమకు తెలియకుండా ప్రియాంక అనే ఆమే అక్కడ ఇల్లు కూడా నిర్మించుకోవడం జరిగిందని తెలిపారు. పువ్వాడ ఉదయ్ నగర్ సర్పంచ్ సోదరుడు కాంపాటి రాంబాబు తన రాజకీయ పలుకుబడితో పంచాయతీ కార్యదర్శిని కూడా ప్రలోభ పెట్టి , తన కూతురు ప్రియాంక పేరును పంచాయతీ రికార్డులలో ఎక్కించడమే కాకుండా కరెంట్ మీటర్ సైతం ఆమె పేరు మీద తీసుకున్నారని ఆరోపించారు. ఇప్పటికి కూడా తాసిల్దార్ కార్యాలయంలో ఈ ప్లాట్ నెంబర్ ఎ - 253 , తాడోజు నాగమణి అనగా తన పేరు మీదే ఉందని స్పష్టం చేశారు. ఈ విషయమే అనేక దఫాలుగా అనేక మంది అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి ఫలితం కనిపించలేదని వినతిపత్రంలో నాగమణి ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కబ్జా కు గురైన తన స్థలాన్ని తనకు తిరిగి ఇప్పించాలని , తనకు తగిన న్యాయం చేయాలని జెసి మధుసూదన్ నాయక్ విన్నవించారు. బాధితురాలు తాడోజు నాగమణి వెంట ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ప్రజా సంఘాల ఐక్యవేదిక చైర్మన్ డాక్టర్ కె వి. కృష్ణారావు , కో - చైర్మన్ బాణోతు బద్రు నాయక్ , వీరనారీమణుల ఆశయ సాధన సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్యా ఉపేంద్ర బాయి, జిల్లా ప్రధాన కార్యదర్శి మామిడాల ఝాన్సీ , రవీందర్ నాయక్ , జయ, లలిత బాయి తదితరులున్నారు.



## ప్రభుత్వ భూముల్లో యదేచ్ఛగా సెల్ ఫోన్ టవర్ల నిర్మాణం

### - పట్టించుకోని ప్రభుత్వాధికారులు.

**రేకుల ఇండ్లకు లేని పరిమిషన్లు, సెల్ ఫోన్ టవర్లకు ఎక్కడివి...**

**ఇండ్ల మధ్యలో టవర్ నిర్మాణాల వల్ల ప్రమాదం ఉందంటూ కమిషనర్, ఎమ్మార్వో, మేయర్ లకు ఫిర్యాదు చేసిన : శ్రీ లక్ష్మీ నరసింహా స్వామీ కాలనీ వాసులు...**



**అక్షరంన్యూస్, జవహర్ నగర్:**

మేడ్చల్ జిల్లా జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్, 28వ డివిజన్, శ్రీ లక్ష్మీ నరసింహా స్వామీ కాలనిలోని , సర్వే నెంబర్ 691లో ఎలాంటి అనుమతులు లేకుండా గతంలో తాత్కాలిక సెల్ ఫోన్ టవర్ ను ఏర్పాటు చేయడం జరిగింది. అది కాస్త ఇప్పుడు అదే ( సర్వే నెం.. 691 ) ప్రభుత్వ స్థలంలో పర్మినెంట్ గా ఉండే విధంగా సన్నాహాలు చేస్తూ గత వారం రోజుల నుంచి సెల్ ఫోన్ టవర్ నిర్మాణంలో గుర్తుతెలియని వ్యక్తులు నిమగ్నమై పనులు కొనసాగిస్తున్నారు. ఇదంతా జరుగుతున్న జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు, రెవెన్యూ యంత్రాంగం నిమ్మకు నీరు ఎత్తనట్టుగా వ్యవహరించడం జవహర్ నగర్ ప్రజలకు ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ లో నిరుపేదలు చిన్న రేకుల ఇల్లు కట్టుకుంటేనే పర్మిషన్లు లేవంటూ కూల్చివేసే ప్రభుత్వ అధికారులు, సెల్ ఫోన్ టవర్లకు అనుమతులు ఎక్కడివంటూ, ఇలా పర్మినెంట్ గా సెల ఫోన్ టవర్ ను నిర్మించి వేలకు వేలు కిరాయిలు దండుకునే వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం ఏంటని జవహర్ నగర్ ప్రజలు ఆశ్చర్య పడుతున్నారు. ఈ సెల్ ఫోన్ టవర్ల వల్ల చుట్టుపక్కల కుటుంబాల ప్రజలకు ప్రమాదమంటూ, శ్రీ లక్ష్మీనరసింహ కాలనీవాసులు, జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ తాజ్ మోహన్ రెడ్డి, కాప్రా ఎమ్మార్వో ఎమ్మార్వో సుచరుత, జవహర్ నగర్ మేయర్ శాంతి కోటేష్ గౌడ్, డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్ లకు ఫిర్యాదు చేయడం జరిగింది. ఫిర్యాదులను స్వీకరించిన అనంతరం సెల్ టవర్ నిర్మాణ స్థలాన్ని పరిశీలించి నిజనిర్ధారణ అనంతరం టవర్ నిర్మాణాన్ని నిలిపివేస్తామని కాలనీ ప్రజలకు హామీలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ లక్ష్మీ నరసింహా స్వామీ కాలనీ అధ్యక్షుడు కె కె చారి, ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్, ఉపాధ్యక్షుడు వెంకన్న, కోశాధికారి నరేష్ , సభ్యులు రామకృష్ణ .... తదితరులు పాల్గొన్నారు.



## హైదరాబాద్‌లో 5 వేల కిలోల డ్రగ్స్ ధ్వంసం

**హైదరాబాద్, జూన్ 14 (అక్షరం న్యూస్)**

సైబరాబాద్‌లో ఐదు వేల కిలోల డ్రగ్స్‌ను అధికారులు ధ్వంసం చేశారు. మూడేళ్లుగా పట్టుబడిన వివిధ రకాల డ్రగ్స్ ను ఈరోజు ధ్వంసం చేశారు. ఈ మేరకు అధికారులు ప్రకటించారు. బాలానగర్, రాజేంద్రనగర్, మాదాపూర్, మేడ్చల్, శంషాబాద్ మండలాల్లోని 30 పోలీస్ స్టేషన్ల పరిధిలో 122 కేసుల్లో పట్టుబడిన డ్రగ్స్‌ను ధ్వంసం చేసినట్లు అధికారులు తెలిపారు.అలాగే 2600 లీటర్ల హాష్ ఆయిల్, కొకైన్‌ను అధికారులు ధ్వంసం చేశారు. హైదరాబాద్ సమీపంలోని బయో మెడికల్ ఫ్యాక్టరీలో ఈ డ్రగ్స్‌ను ధ్వంసం చేశారు. ధ్వంసం చేసిన డ్రగ్స్‌లో 15 రకాల నార్కోటిక్ డ్రగ్స్ ఉన్నాయి.

## డీఎస్సీ అభ్యర్థులకు గుడ్ న్యూస్..

**హైదరాబాద్, జూన్ 14 (అక్షరం న్యూస్)**

తెలంగాణలో ప్రభుత్వ ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి సంబంధించి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. డీఎస్సీకి దరఖాస్తు చేసుకునే అభ్యర్థులకు డిగ్రీలో కనీస మార్కుల శాతాన్ని తగ్గించింది. ఈ మేరకు గతేడాది సెప్టెంబరులో జారీచేసిన ఉత్తర్వులను సవరిస్తూ.. తాజాగా విద్యాశాఖ కార్యదర్శి బుర్రా వెంకటేశం మరోసారి ఉత్తర్వులు జారీచేశారు.

ఇప్పటిదాకా స్కూల్ అసిస్టెంట్, భాషా పండిట్లు, ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్లు పోస్టులకు జనరల్ కేటగిరి అభ్యర్థులకు డిగ్రీలో కనీసం 50 శాతం మార్కులు, బీసీ, ఎస్సీ, ఎస్టీ వంటి ఇతర కేటగిరి అభ్యర్థులకు డిగ్రీలో కనీసం 45 శాతం మార్కుల నిబంధన ఉండేది. అయితే జనరల్ అభ్యర్థులకు 45 శాతంగా, ఇతరులకు 40 శాతానికి కుదిస్తున్నట్లు తాజా ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

డీఎస్సీకి దరఖాస్తు చేసేవారి సందేహాలు తీర్చేందుకు అధికారులు హెల్ప్‌డెస్క్‌ను ఏర్పాటుచేశారు. సాంకేతిక సహాయం కోసం విద్యార్థులు 91541 14982, 63099 98812 నంబర్లతోపాటు, %ష్ట్రవశ్రీజూనవంన్ ంనం౨2024ఏస్త్రఝఖఅశ్రీ.ఛిశీఎ% ఈ-మెయిల్ ద్వారా సంప్రదించవచ్చు.

## మాజీ మంత్రి కేటీఆర్‌కు హైకోర్టు నోటీసులు

**హైదరాబాద్, జూన్ 14 (అక్షరం న్యూస్)**

బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ కు రాష్ట్ర హైకోర్టు నోటీసులు జారీ చేసింది. నామినేషన్ సందర్భంగా కేటీఆర్ సమర్పించినటువంటి ఎన్నికల అఫిడవిట్లలో తప్పుడు ప్రచారం ఉందంటూ కాంగ్రెస్ నేత కేకే మహేందర్ రెడ్డి, లగిశెట్టి శ్రీనివాసులు పిటిషన్ దాఖలు చేశారు.

ఈ పిటిషన్ పై విచారణ చేపట్టిన న్యాయమూర్తి జస్టిస్ నామవరపు రాజేశ్వరరావు.. నాలుగు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని కేటీఆర్ తోపాటు రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి, సిరిసిల్ల రిటర్నింగ్ ఆఫీసర్ కు నోటీసులు జారీ చేశారు. తదుపరి విచారణను హైకోర్టు వాయిదా వేసింది.

## యెడ్యూరప్పకు ఊరట..

వీరి ఎఫ్ఐఆర్ మేరకు సెషన్స్ కోర్టు ఆయనపై నాన్ బెయిలబుల్ అరెస్ట్ వారంట్ జారీ చేసింది. ఈ నెల 17 న సీఐడీ విచారణకు హాజరవుతానని ఇదివరకే పోలీసులకు యెడ్యూరప్ప సమాచారం ఇచ్చారు. ఈ నేపథ్యంలో ఆయన బెయిల్ కోసం కర్ణాటక హైకోర్టును ఆశ్రయించారు.

ఈ నెల 17 న విచారణకు హాజరవుతున్నందున అప్పటి వరకు తన క్లయింట్‌ను అరెస్ట్ చేయకుండా ఉండాలని యెడ్యూరప్ప తరపు న్యాయవాది వాదించారు. దీనికి అంగీకరించిన హైకోర్టు.. యెడ్యూరప్పను ఈ నెల 17 వరకు అరెస్ట్ చేయకూడదని ఆదేశించింది. ప్రస్తుతం యెడ్డీ ఢిల్లిలో ఉన్నారు. సహాయం కోసం ఆయన నివాసానికి వెళ్లిన తన కుమార్తెపై యెడ్యూరప్ప లైంగిక దాడికి పాల్పడ్డారని బాధిత బాలిక తల్లి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఆయనపై పోక్సో చట్టం కింద కేసు నమోదైంది.

## జూలై 7 నుంచి బోనాలు..



**హైదరాబాద్, జూన్ 14 (అక్షరం న్యూస్)**

వచ్చే నెల 7 నుంచి బోనాలు వేడుకలు ప్రారంభం కానున్నాయి. గోల్కొండలోని జగదాంబికా గుడి నుంచి మొదలు కానున్నది. ప్రతి ఏటా ఆషాడంలో బోనాలు మొదలవుతాయి. ఈ సందర్భంగా మహంకాళి అమ్మవారికి మొక్కులు చెల్లించడం జరుగుతుంది. భక్తులు అమ్మవారికి నైవేద్యం పెడతారు. పోతరాజుల నృత్యాలతో అమ్మవారికి బోనం సమర్పిస్తారు. హైదరాబాద్ నగరంలో ప్రతి ఏడాది బోనాలు మూడు దశలలో జరుగుతుంది.వాటిని గోల్కొండ బోనాలు, లష్కర్ బోనాలు, ఉజ్జయినీ మహంకాళి బోనాలు అని జరుపుకుంటారు. 150 ఏళ్ల క్రితం కలరా మహమ్మారి రావడంతో తొలిసారి ఈ బోనాలు పండుగ వేడుకలు జరుపుకున్నారని చరిత్ర చెప్తుంది. మహంకాళి అమ్మవారి ఆగ్రహం కారణంగానే నాడు కలరా వ్యాపించిందని ఓ నమ్మకం.. అప్పటి నుంచి అమ్మవారికి బోనాల వేడుకలు నిర్వహిస్తూ వస్తున్నారు.

## ఇటలీలో మోడీ బిజీ బిజీ

### అగఅగ్ర నేతలతో సమావేశం

ఇటలీలో జరుగుతున్న జీ 7 దేశాల శిఖరాగ్ర సదస్సులో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బిజీబిజీగా ఉన్నారు. ఆయన వివిధ దేశాల అధినేతలతో ద్వైపాక్షిక సమావేశాలు జరిపారు. మోడీని కలిసేందుకు, ఆయనతో సమావేశమయ్యేందుకు జీ7 దేశాల అధినేతలు ఉత్సాహం చూపించారు. మోడీ కేంద్రంగా జీ7 సదస్సు జరిగినట్లుగా కనిపించింది. ఈ సదస్సుకు మోడీ సెంటర్ ఆఫ్ అట్రక్షన్‌గా నిలిచారు. బ్రిటన్ ప్రధాని, ఫ్రాన్స్ అధ్యక్షుడు, ఇటలీ దేశ ప్రధాని.. ఇలా అందరూ మోడీతో చర్చలు జరపడానికి ప్రాధాన్యతనిచ్చారు. మోడీతో ఉక్రెయిన్ దేశాధ్యక్షుడు జెలెన్స్కీ ప్రత్యేకంగా సమావేశమయ్యారు.

# ఉపాధి హామీ జాబ్ కార్డుపై అందిన కాడికి దోచుకుంటున్న సీవో...

**-ఆలస్యంగా బయటపడ్డ అవినీతి తిమింగళం...**
**-సిఓ ని తొలగించాలని ఎంపీడీవో కు దరఖాస్తు చేసుకున్న ఫీల్డ్ అసిస్టెంట్లు...**
**-దరఖాస్తు అందచేసి నెలలు గడుస్తున్న పట్టించుకోని స్థానిక ఎంపీడీవో...**
**-అధికారుల నిర్లక్ష్యంతో నష్టపోతున్న ఉపాధి హామీ కార్మికులు...**

**మహబూబాబాద్ /గార్ల /జూన్ 14/అక్షరం న్యూస్...**



మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండల పరిధిలో నిర్వహిస్తున్న ఉపాధి హామీ పథకం విభాగంలో పనిచేస్తున్న కంప్యూటర్ ఆపరేటర్ (%జూ%) అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నాడని కార్మికులు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. వివరాల్లోకి వెళ్తే మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఉపాధి హామీ విభాగంలో కంప్యూటర్ ఆపరేటర్ గా విధులు నిర్వహిస్తున్న (%జూ%) భీమా ఉపాధి హామీ జాబ్ కార్డు మంజూరు చేయాలంటే 1000 నుండి 800 రూపాయలు అక్రమంగా కార్మికుల దగ్గర వసూలు చేస్తున్నాడని దానివల్ల కార్మికులకు తీవ్ర నష్టం జరుగుతుందని వెంటనే కంప్యూటర్ ఆపరేటర్ భీమాను విధుల నుండి తొలగించాలని మండల పరిధిలో ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్లు అందరూ కలిసి ఎంపీడీవో కి వినతిపత్రం అందచేశారు. అంతేకాదు అసలు ఉపాధిహామీ కార్మికులకు జాబ్ కార్డ్ మంజూరు చేయాలన్నా, అధనంగా కార్మికులను జాబ్ కార్డులో యాడింగ్ చేయాలన్నా స్థానిక ఫీల్డ్ అసిస్టెంట్లకు కార్యదర్శులకు సమాచారం ఇవ్వకుండా చేయరాదు. కానీ అమాయక కార్మికుల దగ్గర అక్రమంగా డబ్బులు వసూలు చేస్తూ సంబంధిత అధికారులకు ఏటువంటి సమాచారం లేకుండానే ఇష్టం వచ్చినట్లు జాబ్ కార్ధులను మంజూరు చేస్తున్నాడని, పనిచేసిన కార్మికులకు మాస్టర్ ప్రింట్ లు తొందరగా ఇవ్వడం లేదని, దానివల్ల కార్మికులు రోజు పనికి రాకపోవడం వలన తీవ్ర నష్టం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కంప్యూటర్ ఆపరేటర్ పై గతంలో పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసిన చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని, ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేకపోవడంతోనే సిఓ ఇలాంటి అక్రమాలకు పాల్పడుతున్నాడని కార్మికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇదే విషయంపై స్థానిక ఫీల్డ్ ఆఫీసర్లు అనేకసార్లు సిఓకు విన్నవించిన వారి మాటలను లెక్కచేయకుండా మళ్లీ అదే పునరావృతం చేస్తున్నాడని దీంతో కార్మికులంతా అయోమయ పరిస్థితుల్లో పడి ఉపాధి హామీ పనులకు రావడం మానేస్తున్నారని కాబట్టి ఇలాంటి అవినీతి అధికారులను వెంటనే విధుల నుండి తొలగించాలని స్థానిక ఎంపీడీవోకు వినతిపత్రం అందించారు. వినతి పత్రం అందించి నెలలు గడుస్తున్న ఇంతవరకు అతనిపై ఏలాంటి చర్యలు తీసుకోకపోవడంతో పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా కంప్యూటర్ ఆపరేటర్ పై చర్యలు తీసుకోవాలని కార్మికులు డిమాండ్ చేస్తున్నారు.

# వాడి వేడిగా సాగిన చివరి మండల సర్వసభ్య సమావేశం

**నేలపై కూర్చుని నిరసన తెలిపిన ఎంపిటిసిబీ అందే స్వప్న**





**కరీంనగర్ /చిగురుమామిడి/జూన్ 13 (అక్షరం న్యూస్)**

చిగురు మామిడి మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో గురువారం ఎంపీపీ కొత్తవినీత శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన చివరి మండల సర్వసభ్య సమావేశం వాడి వేడిగా కొనసాగింది. సుందరగిరి నుండి ఇందుర్తి వరకు డబల్ బిటి రోడ్ గత 8 నెలల నుండి రోడ్డు పనులు పూర్తి చేయకుండా, కాంక్రేట్(బండ రాళ్లు) రోడ్డుపై పోసి తార్ రోడ్డు వేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న, కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలంటూ... ఇందుర్తి-1 ఎంపిటిసి అందే స్వప్న నెల పై కూర్చుని నిరసన తెలిపారు. వారికి మద్దతుగా మిగతా ఎంపీటీసీలు వైస్ ఎంపీపీ బేతి రాజి రెడ్డి, మిట్టపల్లి మల్లేశం, పెసరు జమున, కొత్తూరి సంధ్య, మేడబోయిన తిరుపతి, ఏలేటి రవీందర్ రెడ్డి మద్దతు తెలిపారు.ఇటీవల ఇందుర్తి గ్రామం నుండి సుందరగిరికి వెళ్తున్న ద్విచక్ర వాహనదారుడు బండరాళ్లపై పడి కాలు విరిగిపోవడం జరిగింది. ఆ కుటుంబ యజమాని ఆస్పత్రి పాలు అవడంతో, ఆ కుటుంబం చిన్నభిన్నమైందని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా గాగి రెడ్డి పల్లె గ్రామానికి చెందిన పలువురు కూడా, రోడ్డుపై కంకర రాళ్ళతో నింపడం ద్వారా పలువురు ద్విచక్ర వాహనదారులు ప్రమాదాల బారిన పడినారని తెలిపారు. రోడ్డు పనుల లో ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కాంట్రాక్టర్ లైసెన్స్ ను రద్దు చేసి, మరో కాంట్రాక్టర్ కి పనిని అప్పచెప్పి త్వరగా రోడ్డు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఎంపీడీవో మధుసూదన్ ఆర్ అండ్ బి అధికారులను చరవాణి ద్వారా సంప్రదించగా నిర్లక్ష్యంగా మాట్లాడుతూ మధ్యలోనే ఫోన్ కట్ చేశారు. అదేవిధంగా ఇందుర్తి గ్రామంలోని అంగన్వాడి కేంద్రం-03 నందు కరెంటు కలెక్షన్ తొలగించడంపై ఎంపిటిసి అందే స్వప్న, విద్యుత్ శాఖ అధికారి ఏ ఈ పై మండిపడ్డారు. విద్యుత్ కలెక్షన్ తొలగిస్తే, ఎండ తీవ్రతకి ఏదైనా పిల్లల జరిగితే పరిస్థితి ఏంటని, ఎవరు బాధ్యత వహిస్తారని వారిని ఆమె నిలదీశారు. విద్యుత్ శాఖ అధికారి ఏఈ మాట్లాడుతూ.. విద్యుత్ కలెక్షన్ ప్రైవేట్ వ్యక్తులపై ఉండటం వలన విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరిగిందని తెలిపారు. ఇలాంటి వి మరోసారి జరగకుండా చూసుకుంటానని వారు తెలిపారు. విద్యుత్ శాఖ అధికారులపై ఎంపీడీవో మధుసూదన్ అసహనం వ్యక్తం చేశారు. హరితహారం లో నాటిన మొక్కల్ని విద్యుత్ తీగల కింద ఉన్నాయని, పూర్తిగా చెట్లను తొలగించడం ఏంటని అన్నారు. విద్యుత్ తీగల కు తగిలే కొమ్మలు మాత్రమే తొలగించాలని ఎంపీడీవో అన్నారు. కష్టపడి మొక్కలు నాటు తుంటే మీరు తొలగించడం ఏంటని... అలా చేస్తే మా దృష్టికి వచ్చినట్టయితే విద్యుత్ శాఖ వారిపై చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి గికురు రవీందర్, ఎంపీడీవో మధుసూదన్, వైస్ ఎంపీపీ బేతి రాజు రెడ్డి, ఎంపిటిసిలు మిట్టపల్లి మల్లేశం, మేడబోయిన తిరుపతి, అందే స్వప్న, కొత్తూరి సంధ్య, పెసర జమున, ఏలేటి రవీందర్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో అభివృద్ధి

**-పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు**
**-బడిబాట కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెరిగేలా ఉపాధ్యాయుల కృషి**
**-పాఠశాలలోని గ్రంథాలయానికి 10 వేల రూపాయల విరాళం ప్రకటన**
**-అమర్ నగర్ మండల పరిషత్ అప్పర్ ప్రైమరీ స్కూల్లో విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్ లను పంపిణీ చేసిన పెద్దపల్లి ఎమ్మెల్యే**

**పెద్దపల్లి, ప్రతినిధి జూన్ -14 అక్షరం న్యూస్**




ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తెలంగాణ ప్రభుత్వం అభివృద్ధి చేస్తుందని, ప్రజలంతా తమ పిల్లలను నమ్మకంతో ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు కోరారు.శుక్రవారం పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు పెద్దపల్లిలోని అమర్ నగర్ మండల పరిషత్ అప్పర్ ప్రైమరీ పాఠశాలను సందర్శించి విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, స్కూల్ యూనిఫామ్ లు పంపిణీ చేశారు. పాఠశాలకు విచ్చేసిన పెద్దపల్లి ఎమ్మెల్యేకు ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనస్వాగతం పలికారు. పాఠశాలను ఆసాంతం పరిశీలించిన ఎమ్మెల్యే అమ్మ ఆదర్శ కమిటీ ద్వారా చేపట్టిన పనుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో నిర్మించిన రీడింగ్ కార్నర్ రూమ్ ను, తరగతి గదులలో ఏర్పాటు చేసిన ఐవిపి ప్యానెల్స్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా లిపెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ,లి జూన్ 6 నుంచి జూన్ 19 వరకు ప్రభుత్వం నిర్వహిస్తున్న బడిబాట కార్యక్రమాన్ని మన పెద్దపల్లి జిల్లాలో విజయవంతం చేసేందుకు ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారని అన్నారు. ప్రతి పిల్లవాడు పాఠశాలల్లో నమోదు అయ్యే విధంగా ఉపాధ్యాయులు చర్యలు తీసుకుంటున్నారని, గతంలో నిర్వీర్యమైన ప్రభుత్వ పాఠశాలలను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తమ ప్రభుత్వం 1100 కోట్ల ఖర్చుచేసి పునరుద్ధరించి, ప్రభుత్వ పాఠశాలల్లో అవసరమైన అన్ని వసతులు విద్యార్థులకు కల్పించామని అన్నారు. ప్రస్తుతం మండల పరిషత్ అప్పర్ ప్రైమరీ స్కూల్లో 150 మంది విద్యార్థులు చదువుతున్నారని, వచ్చే విద్యా సంవత్సరం విద్యార్థుల సంఖ్య రెట్టింపు కావాలని, అనవసరంగా ప్రజలు తమ పిల్లలను ప్రైవేటు బడులకు పంపి డబ్బు వృధా చేసుకోవద్దని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. పాఠశాలలో వచ్చే చిన్న, చిన్న సమస్యలను వెంటనే తన దృష్టికి తీసుకొని రావాలని ఆ సమస్యల సత్వర పరిష్కారానికి సంపూర్ణ సహకారం అందించడం జరుగుతుందని ఎమ్మెల్యే అన్నారు. పాఠశాలలో ఉన్న గ్రంథాలయాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే గ్రంథాలయంలో మంచి పుస్తకాలు కొనుగోలు చేసి విద్యార్థుల కోసం అందించేందుకు పదివేల రూపాయలను సొంత నిధుల నుంచి విరాళం ప్రకటించారు.

అనంతరం ఎమ్మెల్యే పాఠశాలలోని విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్, పాఠ్య పుస్తకాలను పంపిణీ చేశారు. పాఠశాలలో కొత్తగా చేరిన పిల్లలచే అక్షరాభ్యాసం ఎమ్మెల్యే చేయించారు.ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి రెడ్డి డి.మాధవి, మండల విద్యాశాఖ అధికారి సురేందర్, ప్రధానోపాధ్యాయులు మంజులత, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్పర్సన్, పంచాయతీ సెక్రెటరీ, ఎంపిఓ ఇతర ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కండిషన్ లేని స్కూల్ బస్సుల పై డేగకన్ను...!?

**- మెదక్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఆర్. వెంకటస్వామి విస్తృత తనిఖీలు....**
**-కౌడిపల్లి, నర్సాపూర్ మండలాల్లో రెండు స్కూల్ బస్సులు సీజ్.**



**మెదక్ బ్యూరో, కౌడిపల్లి, నర్సాపూర్, జూన్ 14 (అక్షరంన్యూస్):**

మెదక్ ల్లాలో పాఠశాలలు, కళాశాలలు ప్రారంభమైన్నందున స్కూల్ యాజమాన్యాలు పిల్లలను రవాణా చేసే బస్సులను తప్పనిసరిగా కండిషన్ లో ఉంచుకోవాలని మెదక్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఆర్. వెంకటస్వామి విస్తృత తనిఖీలు చేపట్టారు.శుక్రవారం మెదక్లోని కౌడిపల్లి, నర్సాపూర్ మండలాలలోని ఆయన స్కూళ్ళు, కాలేజీల బస్సులను తనిఖీలు చేపట్టారు. పాఠశాలలు ప్రారంభం కావడంతో విద్యార్థులను రవాణా చేసే స్కూల్ బస్సు లపై ఫోకస్ పెట్టారు.. ఈ సందర్భంగా నిబంధనలు పాటించని స్కూలు బస్సులపై వేటు వేస్తున్నారు. ఈ నేపథ్యంలోఫిట్నెస్ , టాక్స్ లేకుండా నిబంధనలను పాటించని రెండు స్కూల్ బస్సులును సీజ్ చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ... ఫిట్నెస్, ఇన్సూరెన్స్, పర్మిట్, డ్రైవర్ డ్రైవింగ్ లైసెన్స్, ఫయర్ సేఫ్టి కిట్, ఫస్ట ఎయిడ్ కిట్ అన్ని తప్పనిసరిగా ఉండాలని సూచించారు. ఎటువంటి అనుమతులు, పత్రాలు లేకుండా బస్సులను విచ్చలవిడిగా తిప్పితే చట్టపరంగా చర్యలు తీసుకోవడమే కాకుండా జరిమానాలు విధించడం జరుగుతుందని వెల్లడించారు. స్కూల్లు, కళాశాలల యాజమాన్యాలకు ఆయన క్షుణ్ణంగా అవగాహన కల్పించి తగు చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పలువురు సిబ్బంది ఉన్నారు.






# సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా వుండాలి

**-ఎంపీపీ ఆరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్**



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) జూన్ 14 అక్షరం న్యూస్:**

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని రామగిరి ఎంపీపీ ఆరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్ అన్నారు. శుక్రవారం ఎంపీడీఓ శైలజ రాణి, డాక్టర్ ప్రదీప్ తో కలిసి మండలంలోని బేగంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి సీజనల్ వ్యాధులపై నిర్వహించిన సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు ప్రస్తుతం వాతావరణంలో మార్పుల వల్ల సాధారణ జ్వరాలు వచ్చే అవకాశం ఉంటుందన్నారు. రాబోయే వర్షాకాలనికి గ్రామాల్లో పారిశుధ్య కార్యక్రమాలు ఎప్పటికప్పుడు చేపట్టేల కృషి చేయాలన్నారు. వానకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులపై డెంగీ, మలేరియా, డయేరియా వంటి వ్యాధులను ఆదిలోనే అడ్డుకట్ట వేసేందుకు ముందస్తు జాగ్రత్తలు పాటించాలని, ఒకవేళ ఎక్కడైనా ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడినట్లు సమాచారం వచ్చిన వెంటనే రంగంలోకి దిగి చికిత్స అందించేందుకు వీలుగా ఏర్పాట్లు చేయాలన్నారు. వ్యాధుల వ్యాప్తి కారకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, ఈగలు, అపరిశుభ్రత, నిల్వ నీరు, మురుగునీరు, దోమకాటుతో అతిసార, కామెర్లు, టైఫాయిడ్, మలేరియా, కలరా డెంగీ తదితర వ్యాధులు ప్రబలే అవకాశాలున్నాయని వీటిపై ప్రజలను అప్రమత్తం చేయలన్నారు. గ్రామాల్లో వ్యర్థపు నీరు వీధుల్లోకి విడిచిపెట్టకుండా ఇంకుడుగోతులు తవ్వుకోవడం మంచిదన్నారు.

# 15 రోజుల్లో టాస్క్ భవనం ఆధునీకరణ పనులు పూర్తి చేయాలి

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**-టాస్క్ భవనాన్ని ఆకస్మికంగా సందర్శించి భవన ఆధునీకరణ పనులు తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి ప్రతినిధి, జూన్ -14 అక్షరం న్యూస్**

టాస్క్ భవనం ఆధునీకరణ పనులు వేగవంతం చేయాలని, 15 రోజుల్లో ప్రతిపాదించిన పనులు పూర్తిచేసి ప్రారంభానికి సన్నద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులను సూచించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పెద్దపల్లి ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణం లోని టాస్క్ భవనాన్ని ఆకస్మికంగా సందర్శించి టాస్క్ భవనం ఆధునీకరణ పనులను తనిఖీ చేశారు. పెద్దపల్లి టాస్క్ భవన ఆధునీకరణ పనులను ఆసాంతం పరిశీలించిన కలెక్టర్, పనులు వేగవంతం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,లి జూలై 15 నుంచి టాస్క్ భవనంలో మొదటి బ్యాచ్ శిక్షణ తరగతులు ప్రారంభం అయ్యేలా జూన్ 30 లోగా పనులు పూర్తి చేయాలనీ తెలిపారు. కార్పొరేట్ లుక్ వచ్చే విధంగా టాస్క్ భవనం ఆధునీకరణ ఉండాలని, టాస్క్ భవనంలో వినియోగించే విద్యుత్ లైట్లు మోడ్రన్ లుక్ తో ఉండే విధంగా చూసుకోవాలని, మంచి స్టాండెర్డ్ కంపెనీ లైట్లు వినియోగించాలని కలెక్టర్ సూచించారు. టాస్క్ భవనంలో విద్యార్థుల కోసం మోడర్న్ ల్యాబ్ ఏర్పాటు చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్ వెంట ఉమ్మడి కరీంనగర్ జిల్లా టాస్క్ మేనేజర్ గంగా ప్రసాద్, పి.ఆర్. - డి.ఈ. శంకరయ్య, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలి

**ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి శివశంకర్ డిమాండ్.**



**నాగర్ కర్నూల్ జూన్ 14 (అక్షరం న్యూస్)**

రాష్ట్ర వ్యాప్తంగా అర్హులైన పేదల అందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి శివశంకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రేషన్ కార్డుల జారీ విషయం లో నిర్లక్ష్యం చేయకుండా,వెంటనే నూతన రేషన్ కార్డులు ఇచ్చి పేదల సంక్షేమానికి కృషి చేయాలని కోరారు. ప్రస్తుతం రేషన్ కార్డు ఉంటేనే అన్నిటికీ అర్హతలు ఉన్నాయని కులం ఆదాయ దృవీకరణ పత్రాలకు ఆరోగ్యశ్రీ వర్తించాలన్న, నిరుపేదలకు ఇండ్లు దరఖాస్తు చేసుకోలన్న రేషన్ కార్డు అవసరమని రాష్ట్ర ప్రభుత్వం ఈవిషయం పై ప్రత్యేక దృష్టి సారించి అర్హులందరికీ రేషన్ కార్డులు అందేవిధంగా చర్యలు తీసుకొని ప్రక్రియ ప్రారంభించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు . ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు ఏకాంబరం, బాల పేరు, పి శంకరయ్య పాల్గొన్నారు,

## ఈ నెల 27న పోలీసులు సీజ్ చేసిన వాహనాలకు వేలం పాట

**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ జూన్.14 /అక్షరం న్యూస్**




జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లలో వివిధ కేసుల్లో సీజ్ చేసిన మరియు అన్ క్లెయిమ్డ్ గా నిర్ధారించబడిన 323 వాహనాలను ఎస్పీ రోహిత్ రాజ్ ఆదేశాల మేరకు ఈ నెల 27వ తారీఖున వేలంపాట నిర్వహించనున్నట్లు ఎంటిఓ ఓ.సుధాకర్ రావు ఈ రోజు ఒక ప్రకటనలో వెల్లడించారు. జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లలో సీజ్ చేసిన మరియు వదిలివేయబడిన వాహనాలను వాటి యజమానులు తిరిగి పొందకపోవడంతో ఇట్టి వాహనాలను జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు ఉంచడమైనదని తెలిపారు. ఇందులో 306 ద్విచక్రవాహనాలు మరియు 17 ఆటో/కార్లు మొత్తం 323 వాహనాలు ఉన్నాయని మరియు పోలీస్ శాఖకు సంబంధించి కాలం చెల్లిన టైర్లు, బ్యాటరీలు మరియు స్పేర్ పార్ట్స్ నకు ఈనెల 27వ తారీఖున ఉదయం 10 గంటల నుండి వేలంపాట జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు వేలం వేయనున్నట్లు ఎంటిఓ తెలియజేసారు. వేలంపాటలో పాల్గొనడానికి ఆసక్తి కలవారు 8712682145 నెంబర్ కి ఫోన్ చేసి సంప్రదించాలని కోరారు.

# పెండింగ్ ధరణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

**- సిసిఎల్ఏ కమీషనర్ నవీన్ మిట్టల్**
**-ప్రజావాణి ద్వారా వచ్చే దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి**
**-జిల్లాలో ఉన్న భూముల మార్కెట్ విలువ రిపోర్ట్ సమర్పించాలి**
**-పెండింగ్ ధరణి దరఖాస్తుల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, -తహసిల్దారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సీసీఎల్ఏ కమీషనర్**



**పెద్దపల్లి, ప్రతినిధి జూన్ -14 అక్షరం న్యూస్**

పెండింగ్ ధరణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని సిసిఎల్ఏ కమీషనర్ నవీన్ మిట్టల్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. శుక్రవారం సిసిఎల్ఏ కమీషనర్ నవీన్ మిట్టల్ హైదరాబాద్ సీసీఎల్ఏ కార్యాలయం నుంచి రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జగిత్యాల, మెదక్, సిద్దిపేట జిల్లా కలెక్టర్లతో పెండింగ్ ధరణి దరఖాస్తుల పరిష్కారంపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ లతో కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. సీసీఎల్ఏ కమీషనర్ నవీన్ మిట్టల్ మాట్లాడుతూ,లి లోక్ సభ ఎన్నికల షెడ్యూల్ ప్రకటన కంటే ముందు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి 1.38 లక్షల పెండింగ్ ధరణి దరఖాస్తులను పరిష్కరించామని అన్నారు. ప్రస్తుతం పెండింగ్ లో ఉన్న ధరణి దరఖాస్తుల పరిష్కారానికి మరోసారి ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని, తహసిల్దార్, రెవెన్యూ డివిజన్ అధికారి, అదనపు కలెక్టర్, కలెక్టర్ స్థాయిలలో పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించేందుకు ప్రణాళిక బద్ధంగా కృషి చేయాలని అధికారులకు సూచించారు. సక్సేషన్, పెండింగ్ మ్యూటేషన్ వంటి దరఖాస్తులను రికార్డులు పరిశీలించి వెంటనే పరిష్కరించాలని, డేటా కరెక్షన్ దరఖాస్తులు క్షేత్రస్థాయి విచారణ చేపట్టి పరిష్కరించా లని అన్నారు. మండలాల వారీగా పెండింగ్ దరఖాస్తులను రివ్యూ చేసుకోవాలని, అధికంగా పెండింగ్ ఉన్న మండలాలకు అవసరమైన అదనపు సిబ్బందిని కేటాయించాలని ఆయన సూచించారు. ధరణి వెబ్ సైట్ సంబంధించి జిఎల్ ఎం, టిఎం 33 దరఖాస్తులలో డిజిటల్ సంతకాల ప్రక్రియ మార్పులు చేస్తున్నామని, కొన్ని సమస్యలు తహసిల్దార్ స్థాయిలో, మరికొన్ని సమస్యలు రెవెన్యూ డివిజన్ అధికారి, మరికొన్ని సమస్యలు కలెక్టర్ స్థాయిలో పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నా మని అన్నారు.ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రాష్ట్ర స్థాయిలో ప్రతి మంగళవారం, శుక్రవారం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే భూ సంబంధిత సమస్యలను సైతం కలెక్టర్లకు బదిలీ చేయడం జరుగుతుందని, వీటిని అత్యంత ప్రాధాన్యతతో సత్వర పరిష్కారం జరిగేలా చూడాలని సిసిఎల్ఏ కమీషనర్ పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా భూముల రిజిస్ట్రేషన్ విలువ పెంపు ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలిస్తుందని, దీని కోసం జిల్లాలో భూముల మార్కెట్ విలువ, ప్రస్తుత రిజిస్ట్రేషన్ విలువ వివరాలతో కూడిన నివేదికను అందించాలని, మార్కెట్ విలువ నమోదులో ఎక్కడా స్థానికంగా ఎటువంటి వివాదాలు రాకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. సబ్ రిజిస్టర్ కార్యాలయం ఏర్పాటుకు అనువైన భవనం లేదా భూమి కేటాయించి ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్లకు సూచించారు.

సీసీఎల్ఏ నుంచి జిల్లా కలెక్టర్లకు రిటర్న్ వచ్చిన దరఖాస్తులలో అధికంగా ఆర్.ఎస్.ఆర్ దరఖాస్తులు, సంబంధిత ఆధారిత డాక్యుమెంట్లు జత చేయని దరఖాస్తులు ఉంటాయని అన్నారు. ఆర్ఎస్ఆర్ దరఖాస్తులలో తప్పుడు ఎంట్రీ జరిగిందా ధ్రువీకరించి, తప్పుడు ఎంట్రీని తొలగించి , ఆర్ఎస్ఆర్ సవరణకు రిపోర్టుతో సహా దరఖాస్తులు పంపాలని కలెక్టర్లకు సీసీఎల్ ఏ కమీషనర్ సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,లి పెద్దపల్లి జిల్లాలో అదనపు కలెక్టర్, రెవెన్యూ డివిజన్ అధికారుల,తహసిల్దార్ల స్థాయిలలో పెండింగ్ ఉన్న ధరణి దరఖాస్తులను ప్రత్యేక కార్యాచరణ అమలు చేసి వచ్చే గురువారం నాటికి పరిష్కరిస్తామని అన్నారు. పెద్దపల్లి, సుల్తానాబాద్, ధర్మారం మండలాలలో అధికంగా ధరణి దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నందున ఆ మండలాలకు అవసరమైన అదనపు బృందాలను కేటాయించి దరఖాస్తులు వేగవంతంగా పరిష్కారం అయ్యేలా చూస్తామని అన్నారు. పెద్దపల్లి జిల్లాలో రామగుండంలో సబ్ రిజిస్టర్ కార్యాలయ ఏర్పాటుకు భవనం గుర్తించామని, అదేవిధంగా పెద్దపల్లిలో సబ్ రిజిస్టర్ కార్యాలయ ఏర్పాటుకు అందుబాటులో ఉన్న పంచాయతీ భవనాన్ని కేటాయిస్తామని కలెక్టర్ తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం లిజిల్లాకలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులతో మాట్లాడుతూ,లి ప్రతి మండలంలోని తహసిల్దార్ కార్యాలయంలో పెండింగ్ ధరణి దరఖాస్తులను స్కానింగ్ చేసేందుకు ప్రత్యేక బృందాలను సిద్ధం చేసుకోవాలని, మండలం లో పెండింగ్ ఉన్న దరఖాస్తులను త్వరిత గతిన పరిష్కరించేందుకు రోజువారి లక్ష్యాలను కేటాయించడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. రాబోయే గురువారం నాటికి ఎట్టి పరిస్థితుల్లో జిల్లాలో పెండింగ్ ధరణి దరఖాస్తులు ఉండవద్దని, ధరణి దరఖాస్తులను తిరస్కరిస్తున్న నేపథ్యంలో కారణాలు, సంబంధిత ఆధారిత డాక్యుమెంట్లు స్పష్టంగా అప్ లోడ్ చేయాలని, ఇది ప్రజలకు బహిర్గతం అవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో రెవెన్యూ డివిజన్ అధికారులు హనుమా నాయక్, తహసిల్దార్ లు, కలెక్టరేట్ ఏ.ఓ. శ్రీనివాస్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక రుగ్మతలను పారద్రోలే బాధ్యత కమ్యూనిస్టులదే

**-పురోగమన ఆధునిక భారతం మార్క్సిజంతోనే సాధ్యం....**
**-సమ సమాజ స్థాపనే లక్ష్యంగా ముందుకు సాగుదాం సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే :కూనంనేని సాంబశివరావు**
**-మతోన్మాదపు విష భావజాలం నుండి దేశాన్ని కాపాడుకోవాలి :ప్రొ.ఖాసీం**
**-ప్రారంభమైన సీపీఐ జిల్లా రాజకీయశిక్షణా తరగతులు ,అరుణ పతాకాన్ని ఆవిష్కరించి ప్రారంభించిన కూనంనేని**




**భద్రాద్రి జిల్లా/ పాల్వంచ/ జూన్.14/ అక్షరం న్యూస్:**

దేశంలో నానాటికీ గతి తప్పుతున్న, మితిమీరిన పరిస్థితులు గాడిలో పడాలన్నా, పురోగమన ఆధునిక భారతాన్ని చూడాలన్నా మార్క్సిజ సిద్ధాంతం ఒక్కటే దిక్కని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. పాల్వంచ కేంద్రంగా రెండు రోజుల పాటు జరుగుతున్న సిపిఐ జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగుతులను ఆయన మొదటి రోజైన శుక్రవారం సిపిఐ జెండా ఎగురవేసి ప్రారంభించారు. అనంతరం జిల్లా కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం అధ్యక్షతన జరిగిన సభలో కూనంనేని మాట్లాడుతూ మానవునికి మెరుగైన జీవన విధానాన్ని అందించగలిగేది మార్క్సిజం మాత్రమే అని, సామాజిక ఆర్థిక అసమానతలను రూపుమాపి సమ సమాజ స్థాపన జరగాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. భారతదేశ రాజ్యాంగాన్ని, ప్రజాస్వామిక భావాలను, ప్రజల సాంఘీక సమానత్వం, సాంస్కృతిక జీవవైవిద్యాన్ని కాపాడాల్సిన బాధ్యత కమ్యూనిస్టులమైన మనపై ఉందన్నారు. శతాబ్ధపు విప్లవోద్యమంలో అనేక ఎత్తు పల్లాలలను కమ్యూనిస్టు పార్టీ చవి చూసిందని, ఆ నాటి నుండి నేటి వరకు పీడిత తాడిత ప్రజలకు అండగా ఎర్ర జెండా నిరంతరం ఎగురుతూనే ఉందన్నారు. అధికారం ఉన్నా, లేకున్నా, పదవులు ఉన్నా లేకపోయినా ప్రజలను ఏకం చేసి ప్రభుత్వాల ధ్వందనీతిని ఎండగడుతూ ముందుకు సాగడమే కమ్యూనిస్టు నిజమై సిద్ధాంతం అన్నారు. మతం, కులం, వర్గ, వర్ణ పేరుతో భారతదేశ సామాజిక వ్యవస్థ గతి తప్పిందని, దానిని గాడిలో పెట్టి సామాజిక రుగ్మతలను రూపుమాపేందుకు పనిచేయాలన్నారు. పెట్టుబడిదారీ వ్యవస్థ ప్రజలపై పెత్తనం చెలాయిస్తోందని, వ్యక్తిపూజ పెరిగిందని, సిద్ధాంతాలను ప్రక్కనబెట్టి స్వార్థపూరిత రాజకీయ వ్యవస్థను తయారు చేస్తున్నారని మండిపడ్డారు. ఇలాంటి పరిస్థితులను శాస్త్రీయపద్ధతుల్లో ఎదుర్కోవాలని, ఇందుకోసం కమ్యూనిస్టులు అనునిత్యం ప్రజల్లో ఉంటూ వారిని చైతన్య పర్చాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. దేశంలో మతం పేరిట రాజకీయ రాజ్యం ఏర్పడిందని, మతోన్మాదులు చేతుల్లో భారతదేశం కీలుబొమ్మగా మారిపోయిందని, ప్రజా శ్రేయస్సు, మౌళిక వనరుల కల్పన కంటే గుళ్ళు గోపురాలకు ప్రాధాన్యత ఇస్తు ప్రజల మెదళ్లను కాషాయమయం చేస్తున్నారని, అదికాదని వాదించిన వారిని దేశద్రోహులుగా చిత్రీకరిస్తూ మానప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ రాజకీయ శిక్షణా తరగతుల ద్వారా చైతన్యవంతులై పురోగమించాలన్నారు.




**సామాజిక విషభావాజాలం నుండి దేశాన్ని కాపాడుకోవాలి ప్రొ.ఖాసీం**

విషభావాజాలాన్ని సమాజంలో చొప్పిస్తున్నారని, దానిని దేశాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రొఫెసర్ ఖాసీం అన్నారు. సిపిఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శిక్షణా తరగతులకు ఆయన మొదటి రోజు వక్తగా హాజరై కులం- మతం- వర్గపోరాటం అనే అంశంపై బోధించారు. పాశ్చాత్య దేశాల్లో ఎక్కడా కులం, మతం వ్యవస్థ కనిపించదని, కేవలం ఒక్క భారత దేశంలోనే ఈ దుస్థితి ఉందన్నారు. అక్కడ మనుష్యులంతే సమానమే అని, కానీ ఇక్కడ కులం, మతం, వర్గం, వర్ణం అంటూ తప్పుడు పద్ధతులను బలవంతంగా రుద్ది కొందరు స్వార్థపూరిత మతవాదులు పబ్బం గడుపుకుంటున్నారని చెప్పారు. మనువాద ప్రభావం దేశభవిష్యత్కు అత్యంత ప్రమాదకరమని, మతం పేరుతో ఏర్పడిన శక్తులు పెట్టుబడి దారీ వర్గాన్ని పెంచిపోషిస్తూ అధికారమే లక్ష్యంగా వ్యవస్థను నాశనం చేస్తున్నారన్నారు. మతం కేవలం మానవుల సృష్టే అని, భారతదేశంలో కమ్యూనిస్టు పార్టీ స్థాపించబడిన తర్వాత ఇక్కడి పరిస్థితులు భిన్నంగా ఉన్నాయని, సమాజంలో అనేకమైన రుగ్మతలను ఆ నాటి పార్టీ చర్చించిందని, దీనిపై సరైన పద్ధతిలో ముందుకు సాగాలని నిర్ణయించి 1988వ సం.లో మొదటి సారిగా కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా కులంపై చర్చ జరిపిందని స్పష్టం చేశారు. వెట్టిచాకిరీకి గురవుతున్న సామాజిక వర్గాన్ని గుర్తించి వారిని చైతన్య పరిచేందుకు పెద్ద ఎత్తున పోరాటాలు శ్రీకారం చుట్టిందన్నారు. ఎస్సి,ఎస్టి,బిసి, మైనార్టీలు ఏకమైన నాడే, మత వ్యవస్థ నిర్మూలన జరిగిన నాడే సరైన సమాజం ఏర్పడుతుందని, ఇందు కోసం మేధావులు, యువకులు, విద్యావంతులు, కమ్యూనిస్టులు ముక్తకంఠంతో ముందుకు సాగాల్సిన అవసరం ఉందని చెప్పారు. అనంతరం సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు నూతన సవాళ్లు, పార్టీ నిర్మాణంపై మాట్లాడారు. నూతన లేబర్ కోడ్లపై ఎం.డీ. యూసఫ్, భారత కమ్యూనిస్టు పార్టీ చరిత్రపై ప్రొ. యుగల్ రాయలు మాట్లాడారు. నరాటిప్రసాద్ ప్రిన్సిపల్గా వ్యవహరించిన తొలిరోజు శిక్షణా తరగతుల్లో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాష, రాష్ట్రకార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్య, రాష్ట్రసమితి సభ్యులు ముత్యాల విశ్వనాధం, మున్నా లక్ష్మీ కుమారి, జిల్లా కార్యవర్గ సభ్యులు ఏపూరి బ్రహ్మం, సరెడ్డి పుల్లారెడ్డి, ఎస్ఓ సలీం, చంద్రగిరి శ్రీనివాసరావు, కమటం వెంకటేశ్వరరావు, చలిగంటి శ్రీనివాస్, రేసు ఎల్లయ్య, చంద్ర నరేంద్రకుమార్, దేవరకొండ శంకర్, మండల, పట్టణ కార్యదర్శులు వీశంశెట్టి పూర్ణచంద్రరావు, అడుమిల్లి సాయిబాబా, గుండెపిన్ని వెంకటేశ్వరరావు, భుక్యా ధస్రు, డి సుధాకర్, పద్మానాభరాజు, గుగులోత్ రామచందర్, బంధం నాగయ్య, బొర్రా కేశవులు, జి. రామకృష్ణ, ఉయికె నారాయణ, ఎండి యూసఫ్, పి సతీష్, ధర్మ, వాగబోయిన రమేష్, అనంతనేని సురేష్, మువ్వ వెంకటేశ్వరరావు, జిల్లా సమితి సభ్యులు, ప్రజా సంఘాల బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జీరో విద్యుత్ ప్రమాదాల లక్ష్యంగా చర్యలు

**పెద్దపల్లి విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ బి.సుదర్శన్**

**పెద్దపల్లి, ప్రతినిధి జూన్ -14 అక్షరం న్యూస్!**

నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్ పెద్దపల్లి సర్కిల్ పరిధిలో జీరో విద్యుత్ ప్రమాదాల లక్ష్యంగా పూర్తి స్థాయిలో చర్యలు చేపట్టామని పెద్దపల్లి విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ బొంకూరి సుదర్శన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రధానంగా భద్రత పట్ల నిర్లక్ష్యం, అవగాహన లోపం వలన, విద్యుత్ వినియోగదారుల గృహాలలో నాణ్యమైన వైరింగ్ లేకపోవడం వల్ల , నాసిరకం విద్యుత్ పరికరాలు వాడటం వలన, రైతులు స్విచ్ బోర్డు /మోటార్ స్టార్టర్ ల దగ్గర భద్రత ప్రమాణాలు (ఎర్తింగ్) పాటించక పోవడం వలన విద్యుత్ ప్రమాదాలు తరచుగా జరుగుతున్నాయని అన్నారు. ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ ఉద్యోగులు భద్రత పట్ల అత్యంత జాగ్రత్త గా వ్యవహరించాలని, ఎప్పటికప్పుడు సూచనలు జారీ చేస్తూ వారికి భద్రత పరికరాలు అందజేస్తున్నామని అన్నారు. విద్యుత్ ప్రమాదాలను నివారించడానికి, క్షేత్ర స్థాయిలో పనిచేసే ఉద్యోగులందరూ తగిన జాగ్రత్తలు పాటించాలని, సెక్షన్ ఇంఛార్జి ప్రతిరోజూ 15 నిమిషాలు పనికి ముందు భద్రతా చర్యల గురించి సిబ్బందితో చర్చించాలని అన్నారు. మెయింటెనెన్స్/అవుట్ వర్క్ జరుగుతున్న చోట సెక్షన్ ఆఫీసర్/ఏడీఈ ఆకస్మిక తనిఖీ చేయాలని, భద్రతా ప్రక్రియలో ఏదైనా ఉల్లంఘన ఉన్నట్లు గుర్తించినట్లయితే చర్యలను తీసుకోవాలని, డివిజనల్ ఇంజనీర్/టెక్నికల్/సర్కిల్ ఆఫీస్ నోడల్ సేఫ్టీ ఆఫీసర్, ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ సిబ్బంది భద్రతా నిబంధనలకు లోబడి పనిచేస్తున్నారా లేదా అని ఆకస్మిక తనిఖీలు చేపట్టాలని అన్నారు. విద్యుత్ ప్రమాదాలపై భద్రతా జాగ్రత్తలను ప్రజలకు అవగాహన పెంపొందించడానికి మున్సిపాలిటీ/కార్పొరేషన్ కార్యాలయాలు, బస్టాండ్, రైల్వే స్టేషన్లు, బహిరంగ ప్రదేశాలు, సినిమా థియేటర్లు, క్రాస్ రోడ్ జంక్షన్లు, పాఠశాలలు, కళాశాలలు, మొదలైన ప్రదేశాల్లో విద్యుత్ భద్రత అవగాహన సదస్సులు, నివారణ సూచనలు, జాగ్రత్తలు తెలియజేసే విధంగా ఏర్పాట్లు చేయాలనీ అన్నారు.



టీజీ ఎన్పీడీసీఎల్ లో తాజా ప్రమాణాల భద్రతా విధానాలతో ఉద్యోగులకు తగు శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తూ, సిబ్బందికి అన్ని రకాల భద్రత పరికరాలు అనగా హెల్మెట్, గ్లోవ్స్, పోర్టబుల్ ఎర్తింగ్ షార్ట్ సర్క్యూట్ కిట్లు, సేఫ్టీ షూస్, ఇన్సులేటెడ్ టూల్స్, వోల్టేజ్ డిటెక్టర్ మొదలైనవి అందచేస్తూ, వారికీ నియమిత కాల వ్యవధిలో సమీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు. విద్యుత్ ప్రమాదాలను నివారించడానికి ఫీల్డ్ సిబ్బంది నుండి సీనియర్ అధికారుల వరకు ఉద్యోగులందరి నుండి సమిష్టి కృషి అవసరమని, సమర్థవంతంగా ప్రమాదాలు తగ్గించడానికి అన్ని అంశాలలో భద్రతకు ప్రాధాన్యత ఇవ్వడం చాలా ముఖ్యమని , నిరంతర శిక్షణ, భద్రతా పద్ధతులను బలోపేతం చేయడం వలన సంస్థలోభద్రతా ప్రమాణాలను పెంచగలిగే స్థాయిని తీసురావాలని ఆకాంక్షించారు. విద్యుత్ ప్రమాదాలు తగ్గించడానికి క్షేత్ర స్థాయిలో ప్రతి ఒక్కరు విధిగా భద్రతా పరమైన చర్యలు తీసుకోవాలని, జీరో విద్యుత్ ప్రమాదాల లక్ష్యంగా పనిచేయాలని బొంకూరి సుదర్శన్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## కరాటే పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను అభినందించిన జిల్లా కలెక్టర్




**పెద్దపల్లి, ప్రతినిధి జూన్ -14 అక్షరం న్యూస్**

కరాటే పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన జిల్లాకు చెందిన విద్యార్థులను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అభినందించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా నుంచి కరాటే పోటీలలో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచి పతకాలు సాధించిన విద్యార్థినీ, విద్యార్థులను రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ లతో కలిసి అభినందించారు. గత నెల 19న గోవాలోనీ మనోహర్ పారీకర్ ఇండోర్ స్టేడియంలో యూనివర్సల్ 369 షోటోకాన్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటర్నేషనల్ మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్షిప్ 2024 పోటీలలో కాల్వ శ్రీరాంపూర్ మండలం జడ్పిహెచ్ఎస్ వెన్నంపల్లి పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న సిహెచ్.వైష్ణవి, నిహారిక , ఈ.శ్రీనిత , ఈ. శ్రీహర్షిని, 10వ తరగతి చదువుతున్న నిదర్శిని పాల్గొని కాటా విభాగంలో నాలుగు బంగారు పతకాలు, ఆయుధ కాటా విభాగంలో ఒక వెండి, ఒక కాంస్య పతకాలను సాధించగా, వారిని జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే, అదనపు కలెక్టర్ లు అభినందించారు.అదేవిధంగా రామగుండం లోని సాక్రెడ్ హార్ట్ హై స్కూల్ కు చెందిన అమృత్ సాయి అనే విద్యార్థి మలేషియాలో నిర్వహించిన పదవ అంతర్జాతీయ ఓకినావా గోజుర్యు ఎపోసిటి కరాటే ఛాంపియన్ షిప్ లో పాల్గొని అండర్ 16 క్యాటగిరిలో బంగారు పతకం, వెటరన్ క్యాటగిరిలో వెండి పతకం సాధించగా సదరు విద్యార్థిని అభినందించారు. ఈ కార్యక్రమంలో జడ్పిహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు కే.శ్రీనివాస్, కరాటే మాస్టర్ కాల్వ రమేష్, కరాటే డిప్యూటీ గ్రాండ్ మాస్టర్ మొండయ్య, తదితరులు పాల్గొన్నారు.

## బేగంపేటలో 900 లీటర్ల గుడుంబా ధ్వంసం

**-దాడి నిర్వహించిన టాస్క్ ఫోర్స్ పోలీసులు**

**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) జూన్ 14 అక్షరం న్యూస్:**



రామగిరి మండలం బేగంపేట గ్రామంలో గుడుంబా బట్టి లపై శుక్రవారం రామగుండం కమిషనరేట్ ఏరియా టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించారు. రామగుండం కమిషనర్ పి.శ్రీనివాసులు ఆదేశాలతో సీఐ రమేష్ బాబు, ఎస్సై కటికే రవి ప్రసాద్, రాజేష్ ఆధ్వర్యంలో 900 లీటర్ల బెల్లం పానకం, బట్టీలను ధ్వంసం చేశారు. నమ్మదగిన సమాచారంతో బేగంపేట్ క్రషర్ ఏరియాల గుట్టలలో గుడుంబా బట్టి లను ఏర్పాటు చేశారని సమాచారం పోలీసులకు అందింది. ఈ బట్టిలను ధ్వంసం చేసి గుడుంబాను పారబోశారు. పోలీసులను చూసి నిర్వాహకులు పారిపోయారు. ఈ దాడులతో టాస్క్ ఫోర్స్ కానిస్టేబుల్ సంగం రాజేందర్, శ్రీనివాస్, మల్లేష్, మహేందర్, శేఖర్ లు పాల్గొన్నారు.

## అమ్మ ఆదర్శ పాఠశాలలో చేపట్టె పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి.

**సి ఈ ఓ గోపాల్ నాయక్,**
**ఎంపిడిఓ కార్యాలయం అకస్మిక తనిఖీ.**



**నాగర్ కర్నూల్ జిల్లా/ తెల్కపల్లి/ జూన్ 14 (అక్షరం న్యూస్)**

అమ్మ ఆదర్శ పాఠశాలలో చేపట్టిన పనుల్లో నాణ్యత ప్రమాణాల పాటించాలనిజిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్య నిర్వహణాధికారి గోపాల్ నాయక్ సూచించారు శుక్రవారం తెల్కపల్లి ఎంపీడీఓ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు . కార్యాలయ రికార్డు లను సిబ్బంది హాజరును పరిశీలించారు. అనంతరం చిన్నముద్దునూర్, కార్వాంగ, తాళ్లపల్లి గ్రామాల్లో అమ్మ ఆదర్శ పాఠశాలలో నిధులను వినియోగించుకొన్న వాటి వివరాలను అడిగి తెలుసుకున్నారు ఇంకా పెండింగ్ లో ఉండి చేపట్టవలసిన పనుల వివరాలను సంబంధిత ప్రధానోపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. పనులను నాణ్యత ప్రమాణాల విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు సిఈఓ తో పాటు, ఎం పి డి ఓ ఈ. కృష్ణయ్య, ఎఇ పంచాయతీ రాజ్ ఎఇ మల్లారెడ్డి, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పరమేశ్వర్ రెడ్డి, తిరుపతయ్య, ఫర్జానా పాల్గొన్నారు.

## విద్యార్థులను అభినందించిన ప్రధాన ఉపాధ్యాయులు సాంబయ్య

**ఓదెల/పెద్దపల్లి జూన్ 14(అక్షరం న్యూస్)**

(నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్షిప్) సాధించిన విద్యార్థినిలకు అభినందించి శుభాకాంక్షలు తెలియజేసిన ప్రధానోపాధ్యాయులు సాంబయ్య ఉపాధ్యాయులు ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు సాంబయ్య మాట్లాడుతూ ఓదెల మండలంలోని పొత్కపల్లిజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 8వ తరగతి చదువుతున్న పొత్కపల్లికి చెందిన విద్యార్థినిలు కండెం వైష్ణవి మరియు ఫాసియా తబస్సుమ్ లు నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్షిప్ పరీక్షలో ప్రతిభ కనబరచి స్కాలర్షిప్ కు ఎంపిక కావడం జరిగిందని ఈ విద్యార్థినిలకు ప్రతి సంవత్సరమునకు ఒక్కొక్కరికి రూ. 12000 చొప్పున నాలుగు సంవత్సరముల పాటు కేంద్ర ప్రభుత్వం స్కాలర్షిప్ అందిస్తుంది అన్నారు ఈ నేపథ్యంలోవిద్యార్థినులను మరియు శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయులను సన్మానించుకోవడం అదేవిధంగా ప్రతిభ కనబరిచి స్కాలర్షిప్ కి ఎంపికైన విద్యార్థులకు సన్మానించుకోవడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు అదేవిధంగా ప్రతి విద్యార్థి ఒక పట్టుదలతో కృషి చేస్తే దానికి మేము తప్పకుండా ఆద్యం పోసి ఆయుధంగా తయారు చేసి వారిని ప్రయోజకులనూ తయారు చేసే బాధ్యత మాదని అన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వి శ్రీనివాస్, భద్రయ్య, ఎన్ శ్రీనివాస్, రమేష్, జైపాల్ రెడ్డి, రఘుపతి, రామకృష్ణ, అమృత కిషోర్, షబానా బేగం, జి రవి, టి రవిందర్, పద్మావతి దేవి, శంకరమ్మ, సుజన, సంజీవ్ మరియు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు



## విద్యార్థులు గార్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలోనే అడ్మిషన్లు పొందాలి...

**ఆర్. గోవిందరావు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్...**



మహబూబాబాద్ /గార్ల /జూన్ 14/అక్షరం న్యూస్...

గార్ల,ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ అడ్మిషన్లు జరుగుతున్నవని,పదవ తరగతి పాస్ అయిన విద్యార్థులు అందరూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలోనే అడ్మిషన్ పొందాలని కళాశాల ప్రిన్సిపల్ ఆర్ గోవిందరావు ఒక ప్రకటనలోతెలిపారు. ప్రస్తుతానికి 70 అడ్మిషన్లు పైగా జరిగినవని తెలియజేశారు.. కళాశాలలో అందిస్తున్న గ్రూపులు:ఎంపీసీ, బైపిసి , సీఈసీ,హెచ్ఈసి,తెలుగు మీడియం మరియు ఇంగ్లీష్ మీడియం కలదు,కావున విద్యార్థులు దూర ప్రాంతాలకు వెళ్లకుండా అన్ని వసతులు కలిగిన ప్రభుత్వ కళాశాలలోనే చేరాలని విద్యార్థులను వారి తల్లిదండ్రులను కోరారు. సైన్స్ విద్యార్థులు గడచిన విద్యా సంవత్సరాలలోఇంజనీరింగ్ మరియు అగ్రికల్చర్ విభాగాలలో మంచి సీట్లు సాధించారని తెలిపారు.కళాశాలలో అన్నిరకాల వసతులు కల్పించామని తెలిపారు.రూపాయి ఫీజు లేకుండా ఉచిత అడ్మిషన్,ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీ,అనుభవం కలిగిన అధ్యాపకులతో భోదన అందిస్తున్నామని తెలిపారు.అన్ని సౌకర్యాలు కలిగిన సైన్స్ ల్యాబ్స్,అర్హులైన %బాజ,నా, దీజ%,మైనారిటీ విద్యార్థులకు స్కాలర్ షిప్ సౌకర్యం కలదు అని తెలిపారు.విశాలమైన క్రీడా మైదానం,సైన్స్ విద్యార్థులకు ఐఐటీ,జె ఈ ఈ,నీట్, మరియు ఎంసెట్ స్థాయిలో విద్యాబోధన అందిస్తున్నామన్నారు.లైబ్రరీ- రీడింగ్ రూమ్ వసతి సౌకర్యం,బస్సు పాస్ సౌకర్యం,జాతీయ సేవా పథకం,(%చీూ%)-పర్యావరణ చైతన్యం..కలవు అన్నారు.

## సెవెన్ బి కాలనీలో సింగరేణి స్క్రాప్ పట్టుకున్న ఎస్అండ్ పిసి సిబ్బంది



జ్యోతి నగర్ జూన్ 14 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ఆర్ జీవన్ ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ నమ్మదగిన సమాచారం మేరకు శుక్రవారం గోదావరిఖని 7బి కాలనీ లోని వినాయక మండపం వెనకాల పాత ఇంటి దగ్గర చెట్లలో సింగరేణి కి సంబంధించిన స్క్రాప్ ను ఎస్ అండ్ పిసిసి సిబ్బంది పట్టుకున్నారు . ఈ స్క్రాప్ విలువ 44 వేల రూపాయలు ఉంటుంది. స్క్రాప్ ఉందని సమాచారంతో ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ వీరారెడ్డి ఆధ్వర్యంలో జూనియర్ ఇన్స్పెక్టర్స్ .చంద శ్రీనివాస్ అక్బర్ అలీ , జమదార్ సంక రాజేష్ ,ఇంటెలిజెన్స్ టీం ఎం తిరుపతి,ఎన్.రాధాకృష్ణ, ఏ సి టి ఎస్ టీం గుర్రాల నరసయ్య మల్లికార్జున్ తో కలిసి వెళ్లి తనిఖీ చేయగా సింగరేణికి సంబంధించిన స్క్రాప్ ను రికవరీ చేయడమైనది.ఇట్టి స్క్రాప్ ను వేమెంటు చేయగా 1,780 కిలోలు.దీని యొక్క విలువ..44,500 రూపాయలుగా ఉంటుంది.

## 100 శాతం ఉత్తీర్ణత సాధించిన హెచ్ ఎం లకు సన్మానం చేసిన కందుల సంధ్యారాణి



జ్యోతి నగర్ జూన్ 14 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ఎల్కపల్లి జిల్లా పరిషత్ పాఠశాల, అంతర్గాం జిల్లా పరిషత్ పాఠశాలలో శుక్రవారం పాలకుర్తి జెడ్పిటిసి బీజేపీ ఇంఛార్జి కందుల సంధ్యారాణి వంద శాతం ఉత్తీర్ణత సాధించిన సందర్భంగా హెడ్ మాస్టర్ విమల మరియు ఏకాంబరం ను సత్కరించి, జ్ఞాపికలను బహుకరించి విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కందుల సంధ్యారాణి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల అయినా ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా వంద శాతం ఉత్తీర్ణత సాధించడం హర్షణీయం అన్నారు. ఈ ఫలితాల వల్ల ప్రజల్లో కూడా ప్రభుత్వ పాఠశాలల మీద నమ్మకం కలుగుతుంది అని ఉద్ఘాటించారు. ఉపాధ్యాయులు కూడా విద్యార్థుల సంఖ్య పెంచడంలో కృషి చేయాలు అని అన్నారు. 3 ఏళ్ల కింద విద్యార్థుల సంఖ్య లేక మూత పడే స్థాయి నుండి మళ్ళీ పుంజుకునేలా కృషి చేసిన ప్రధాన ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు బాణాల స్వామి, ఉపాధ్యాయులు విజయలక్ష్మి, శోభ, నిర్మల, సుమిద, ఉమారాణి, శ్రీనివాస్, రాజమల్లు, ప్రేమ్, భవాని, శ్రీనివాస్,నాగరత్న,రేణుక,శోమశేఖర్ ,కొమురయ్య, అరుణ,వసంత,భాస్కర్ రెడ్డి,మధుకర్, పద్మావతి,రాజ్యలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరాలో అంతరాయం వినియోగదారులు సహకరించాలి

పెద్దపల్లి టౌన్ జూన్ 14 అక్షరం న్యూస్ పెద్దపల్లి పట్టణంలో నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని తెలిపారు సహాయక డివిజనల్ ఇంజనీర్ ఎం సత్యనారాయణ పెద్దపల్లి టౌన్ 2 సెక్షన్ పరిదిలో గల ప్రదేశాలలో ఉదయం 7.00 గంటల నుండి 10.00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయబడునని విద్యుత్ లైన్ లకు తాకే చెట్ల కొమ్మలు తొలగించుట కొరకు మరియు విద్యుత్ లైన్లో మరమ్మతుల కారణంగా పెద్దపల్లి లోని నల్ల పోచమ్మవాడ తెనుగువాడ చింతలవాడ మసీద్ ఏరియా బండారి కుంట అమర్ నగర్ ప్రగతినగర్ మీషన్ హైస్కూల్ ఏరియా క్రిస్టెయిన్ కాలనీ టీచర్స్ కాలనీ లలో విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని తెలియజేశారు అందుకు విద్యుత్ వినియోగదారులు సహకరించగలరని కోరారు.

## ఢిల్లీ లో కేంద్ర మంత్రి ని కలిసిన బీజేపీ నాయకులు...



కరీంనగర్, తిమ్మాపూర్ జూన్ 14 (అక్షరం న్యూస్)

కేంద్ర హోం శాఖ సహాయ మంత్రిగా భాధ్యతలు స్వీకరించిన బండి సంజయ్ ను కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని బీజేపీ మండల అధ్యక్షులు శుక్రవారం ఢిల్లీ లో కలిసారు.కేంద్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి, పూల బొకే అందించి శాలువాలతో ఆయనకు సన్మానం చేసారు.అనంతరం మిఠాయిలు తినిపించి అభినందనలు తెలిపారు. కరీంనగర్ కౌన్సిలర్ గా రాజకీయ ప్రస్థానం ప్రారభించి ప్రజల మద్దతుతో కరీంనగర్ ఎంపీ గా గెలిచిన సంజయ్ కు కేంద్ర మంత్రి స్థాయిని కల్పించిన బీజేపీ కి ప్రజలు జేజేలు పలుకుతున్నారని వివిధ మండలాలకు సంబందించిన బీజేపీ అధ్యక్షులు పేర్కొన్నారు. కేంద్ర మంత్రి ని కలిసిన వారిలో జమ్మికుంట పట్టణ అధ్యక్షులు జీడి మల్లేష్, హుజురాబాద్ పట్టణ అధ్యక్షులు గంగిశెట్టి రాజు, సైదపూర్ మండల అధ్యక్షులు కందుల శ్రీనివాస్ రెడ్డి, తిమ్మాపూర్ మండల అద్యక్షులు సుగుర్తి జగదీశ్వర చారి, మనకొండూర్ మండల అధ్యక్షులు రాపాక ప్రవీణ్, ఇల్లంధకుంట మండల అధ్యక్షులు సింగిరెడ్డి తిరుపతి రెడ్డి, చిగురుమామిడి మండల అధ్యక్షులు పైడిపల్లి శ్రీనివాస్, కమలాపూర్ మండల అధ్యక్షులు కట్కూరి అశోక్ రెడ్డి, అక్కతి వాసు, ఎగ్గేటి హరీష్, శ్రవణ్, మల్లారెడ్డి తదితరులు ఉన్నారు.

## ఎన్టిపిసి సివిల్ డిపార్ట్మెంట్లో పనిచేసే కాంట్రాక్ట్ కార్మికులకు అలవెన్సులువెంటనే చెల్లించాలి

జ్యోతి నగర్ జూన్ 14 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ఎన్టిపిసి రామగుండం సంస్థలో సివిల్ డిపార్ట్మెంట్లో గత కొన్ని సంవత్సరాలుగా పెయింటింగ్, మేషన్, కార్పెంటర్ తదితర పనులు చేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు చట్టప్రకారం రావలసిన కనీస వేతనం, అలవెన్సు, బోనస్, సెలవు దినాల వేతనం చెల్లించే విధంగా హెచ్ ఆర్ యజమాన్యం సంబంధిత ఏజెన్సీలకు ఉత్తర్వులు జారీ చేయాలని కోరుతూ శుక్రవారం సిఐటియు అనుబంధ రామగుండం ఇండస్ట్రియల్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి నాంసాని శంకర్ యాజమాన్యానికి మెమోరండం ఇచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా సివిల్ డిపార్ట్మెంట్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు, వారికి కాంట్రాక్టర్ చట్ట ప్రకారం కార్మికులకు రావలసిన వేతనాలు అలవెన్సు చెల్లించడం లేదని, కార్మికులు ఆర్థికంగా చాలా ఇబ్బందులకు గురవుతున్నారని, వెంటనే కాంట్రాక్టర్ వారికి చట్టప్రకారం వేతనాలు చెల్లించే విధంగా, హెచ్ఆర్ అధికారులు చర్యలు తీసుకుని, సమస్యను పరిష్కరించాలని యజమాన్యానికి విజ్ఞప్తి చేశారు.

## వర్షాకాల దృష్ట్యా సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్**



పెద్దపల్లి టౌన్ జూన్ 14 అక్షరం న్యూస్

పెద్దపల్లి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో సాధారణ సమావేశం నిర్వహించడం జరిగింది అందులో భాగంగా గత నెల నాలుగో వార్డ్ కౌన్సిలర్ అయినటువంటి కొంతం శ్రీనివాస్ రెడ్డి పరపాదించినందుకు వారి ఆత్మకు శాంతి కలగాలని మౌనం పాటించారు వైస్ చైర్ పర్సన్ నజీమిన్ సుల్తాన మోబిన్ కమిషనర్ ఆకుల వెంకటేష్ మరియు కౌన్సిలర్లు కో ఆప్షన్ సభ్యులు అనంతరం జరిగినటువంటి కౌన్సిల్ సమావేశంలో రానున్న వర్షాకాలం దృష్ట్యా సీజనల్ వ్యాధుల పట్ల పెద్దపల్లి పట్టణంలోని ప్రతి వార్డుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరియు సానిటేషన్ సిబ్బందికి అవసరం అయినటువంటి మిషానిరీలు మరియు వారి ఆరోగ్యభాద్రత పట్ల వారికి రైన్ కోర్ట్స్ అలాగే కౌన్సిల్ ముందు ప్రవేశ పెట్టడం జరిగింది అనంతరం కౌన్సిల్ ముందు పొందుపరిచినటువంటి పలు అంశాలను కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో కమిషనర్ ఆకుల వెంకటేష్ మేనేజర్ శివప్రసాద్ మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## గుగులోతు వెంకన్న పాడెను మోసిన ఎమ్మెల్యే మురళి నాయక్...



మహబూబాబాద్/కేసముద్రం/జూన్14/అక్షరం న్యూస్:-కాంగ్రెస్ పార్టీ నాయకులు సబ్ స్టేషన్ తండ తాజా మాజీ సర్పంచ్ గుగులోతు వెంకన్న ఇటీవలె రోడ్డు ప్రమాదంలో గాయాలపాలై వరంగల్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం మధ్యాహ్నం తుదిశ్వాస విడిచారు.ఈ నేపథ్యంలో సబ్ స్టేషన్ తండాలో శుక్రవారం నాడు గుగులోతు వెంకన్న అంత్యక్రియల్లో ఎమ్మెల్యే మురళి నాయక్ పాల్గొని స్వయంగా పాడె మోశారు.పార్టీని నమ్ముకున్న వారికి అండగా ఉంటామని నిరూపించారు.గుగులోతు వెంకన్న కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.మృతుడి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా నిలబడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంటా జెన్న భరత్ చందర్ రెడ్డి,డిసిసి వైస్ ప్రెసిడెంట్ అంబటి మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అల్లం నాగేశ్వరరావు,బండారు వెంకన్న,దస్రు నాయక్,చిన్న వెంకన్న,తరాల వీరేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు....

## అన్ని దానాల కన్నా రక్తదానం మిన్న

**రక్తదానం వల్ల ఆరోగ్యానికి ఎలాంటి ఇబ్బంది ఉండదు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.: జేవీఎల్.శిరీష**



భద్రాద్రి జిల్లా /పాల్వంచ/ జూన్.14/ అక్షరం న్యూస్బీ రక్తదానం వల్ల ఆరోగ్యానికి ఎలాంటి ఇబ్బంది ఉండదని జిల్లా వైద్య,ఆరోగ్య శాఖ అధికారి డా. జేవీఎల్.శిరీష సూచించారు. ప్రపంచ రక్త దాతల దినోత్సవం సందర్భంగా, భద్రాద్రి వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో, స్థానిక మెడికల్ కాలేజీ మరియు కొత్తగూడెం ప్రభుత్వ వైద్యశాలలో ఏర్పాటు చేసిన మెగా రక్త దాన శిబిరాన్ని జిల్లా వైద్య,ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ జే.వి.ఎల్ .శిరీష రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిణి డా శిరీష మాట్లాడుతూ ఈ యొక్కరక్త దానం వలన ఎంతోమందికి ప్రాణాపాయ స్థితి నుండి కాపాడడానికి దోహద పడుతుందని , రక్తదానం ఇవ్వడం వలన ఆరోగ్యానికి ఎలాంటి ఇబ్బంది ఉండదని, అన్నదానం ఆకలి తీరుస్తుందని, విద్యాదానం జీవితాన్నిస్తుందని, రక్తదానం నిండు ప్రాణాలను నిలబెడుతుందని, అన్ని దానాల కన్నా రక్తదానం మిన్న అని ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి రక్తదానం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్. లక్ష్మణ్ గౌడ్, సూపరింటెండెంట్ డాక్టర్ రాధా మోహన్, డిప్యూటీ డిఎం.అండ్.హెచ్ఒ,డాక్టర్ సుకృత తదితరులు పాల్గొన్నారు.

## డ్రం సీడర్ సాంకేతికత గురించి రైతులకు వివరించిన శాస్త్రవేత్తలు



రామగిరి (పెద్దపెల్లి జిల్లా) జూన్ 14 అక్షరం న్యూస్:

డ్రం సీడర్ సాంకేతికతను ఉపయోగించి వరి సాగులో మెలకువలు అధిక దిగుబడి ఎలా సాధించుకోవాలి అనే అంశం పై రైతులకు శిక్షణ కార్యక్రమం ను శుక్రవారం రామగిరి మండలంలోని కృషి విజ్ఞాన కేంద్రం రామగిరి ఖిల్లా లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మురళి అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ మంథని ముఖ్య అతిథిగా విచ్చేసి డ్రం సీడర్ సాంకేతికత ను ఉపయోగించి వరి సాగులో మెలకుల గురించి రైతులకి వివరించారు. డాక్టర్ వై వెంకన్న, కీటక విభాగ శాస్త్రవేత్త మాట్లాడుతూ డ్రం సీడర్ సాంకేతికతను రైతులు ఆచరిస్తున్నప్పుడు కలుపు యాజమాన్యం అదేవిధంగా చీడపీడల యాజమాన్యం గురించి రైతులకు వివరించారు. బి భాస్కర్ రావు ఉద్యాన విభాగ శాస్త్రవేత్త మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల నుండి కృషీ విజ్ఞాన కేంద్రం, రామగిరి ఖిల్లా రైతులని డ్రం సీడర్ సాంకేతికత వైపు ప్రోత్సహిస్తుంది అని అదేవిధంగా రైతుల క్షేత్రలలో ఈ సాంకేతికతను పరిశీలించి విజయం సాధించామని తెలిపారు. డాక్టర్ కిరణ్ పెల్లి ముత్తిక శాస్త్రవేత్త మాట్లాడుతూ డ్రమ్స్ లీడర్ సాంకేతికత పని చేయు విధానం ను ప్రత్యక్షంగా రైతులకి వివరించారు. డాక్టర్ వినోద్ కుమార్ విస్తరణ విభాగ శాస్త్రవేత్త మాట్లాడుతూ దత్తత గ్రామాలలో డ్రమ్స్ సీడర్ ను రైతులకు పంపిణీ చేశామని ఆసక్తి గల రైతులు గ్రామపంచాయతీ కార్యాలయాల్లో అద్దెకు తీసుకొని ఈ సాంకేతికతను వాడాలని ఈ సాంకేతికత వలన రైతులకు చాలావరకు లాభాలు ఉన్నాయని ముఖ్యంగా కూలీల ఖర్చు మరియు విత్తన ఆదా అదేవిధంగా పంట 15 రోజుల ముందు చేతికి రావడం అంతేకాకుండా నీటిని కూడా సాధ్యమైనంత వరకు ఆదా చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తల బృందం, మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు రైతు తదితరులు పాల్గొన్నారు.

## రక్తదాతకు గవర్నర్ ద్వారా అవార్డు...



రామగిరి (పెద్దపల్లి జిల్లా) జూన్ 14 అక్షరం న్యూస్ :

మంథని కి చెందిన పోతరవేని క్రాంతి కుమార్ కు గవర్నర్ ద్వారా అత్యధిక సార్లు రక్తదానం చేసిన దాతగా అవార్డు అందుకున్నారు.ప్రపంచ రక్త దాతల దినోత్సవం సందర్భంగా శుక్రవారం జూన్ 14 వ తేదీన హైదారాబాద్ లోని రాజ్ భవన్ లో గవర్నర్ ద్వారా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా జరిగే అవార్డుల ప్రదానోత్సవం లో భాగంగా పెద్దపల్లి జిల్లా నుండి మంథని బోయిన్ పేట్ కు చెందిన పోతరవేని క్రాంతి కుమార్ కు 48 సార్లు రక్తదానం, 6 సార్లు ప్లేట్ లెట్స్ దానం చేసినందుకు గాను అవార్డు ను అందుకున్నారు...ఈ సందర్భంగా క్రాంతి కుమార్ తనకు అవార్డు పొందడానికి ప్రోత్సహించిన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ పెద్దపల్లి జిల్లా చైర్మన్ కావేటి రాజగోపాల్ కి వైస్ చైర్మన్ తూమ్ రవీందర్ కి ఎం.సి మెంబర్ మేడగొని వెంకటేష్ కి ధన్యవాదాలు తెలియజేశారు. ఇదేక్రమంలో 49 వ సారి రాజ్ భవన్ లో రక్త దానం చేసిన క్రాంతి కుమార్ ను రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ కావేటి రాజగోపాల్, వైస్ చైర్మన్ తూమ్ రవీందర్, మేడ గోని వెంకటేష్ పలువురు మంథని వాసులు అభినందించారు.



## వెంకన్న పార్థివదేహానికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్...




మహబూబాబాద్/కేసముద్రం/జూన్ 14/అక్షరం న్యూస్:-కేసముద్రం మండలం సబ్ స్టేషన్ తండ తాజా మాజీ సర్పంచ్ గుగులోతు వెంకన్న ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయాలపాలై చికిత్స పొందుతూ గురువారం మృతి చెందారు.కాగా విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ శుక్రవారం నాడు బాధితుడి ఇంటికి చేరుకుని వెంకన్న పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బాధితుడి కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు.వెంకన్న మృతి సబ్ స్టేషన్ తండ గ్రామ ప్రజలకు తీరనిలోటని వారి ఆత్మ శాంతి చేకూరాలని ఈ సందర్భంగా భగవంతుని ప్రార్థించారు...

## చిన్నగొట్టిముక్కుల గుమ్మడి శివకుమార్ కుటుంబానికి జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త ఆర్థికసాయం

**తన స్వంత డబ్బులు 10 వేల రూపాయల ఆర్థిక సహాయం...**

**జడ్పీటీసీకి కృతజ్ఞతలు తెలిపిన బాధిత కుటుంబ సభ్యులు...**



మెదక్ బ్యూరో శివ్వంపేట, జూన్ 14 (అక్షరం న్యూస్)

మండలంలోని చిన్నగొట్టిముక్కుల గ్రామానికి చెందిన గుమ్మడి శివకుమార్ కుటుంబానికి జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త 10 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. గ్రామానికి చెందిన గుమ్మడి శివకుమార్ భుజం వెముక ప్రమాదవశాత్తు విరిగి అతను ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకున్న జడ్పీటీసీ మహేష్ గుప్త బాధిత కుటుంబాన్ని ఇంటికి వెళ్లి పరామర్శించి, ప్రమాద వివరాలు తెలుసుకుని ఆసుపత్రి ఖర్చుల కోసం తనవంతు సహాయంగా తన స్వంత డబ్బులు 10 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించి, ఆర్థికంగా అండగా నిలిచారు. ఈసందర్భంగా జడ్పీటీసీ మాట్లాడుతూ శివకుమార్ ప్రమాదంలో గాయపడటం బాధాకరమని, ఆయన కుటుంబానికి మరింత అండగా ఉంటామన్నారు. ఆపదలో ఉన్న తమ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించి, ఆదుకున్న జడ్పీటీసీ మహేష్ గుప్తకు బాధిత కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో నాయకులు గుమ్మడి ఎల్లయ్య, సయ్యద్ సలీం, రాములు, సయ్యద్ గౌస్, శివకుమార్, రాహుల్, అలీమ్, మణికుమార్, గుమ్మడి శేఖర్, అద్నాన్, తదితరులు పాల్గొన్నారు.

## ఈదురుగాలులకు నష్టపోయిన కుటుంబాలను ప్రభుత్వమే ఆదుకోవాలి....

**రైతు రక్షణ సమితి జిల్లా గౌరవ అధ్యక్షులు అక్కమొల్ల మైసయ్య యాదవ్...**



మెదక్ బ్యూరో శివ్వంపేట, జూన్ 14 (అక్షరం న్యూస్)

మండలంలో గురువారం సాయంత్రం వీచిన బలమైన ఈదురు గాలులు, గాలివానా దాటికి నష్టపోయిన బాధిత కుటుంబాలను తక్షణమే ప్రభుత్వమే అన్నివిధాలా ఆదుకోవాలని రైతు రక్షణ సమితి జిల్లా గౌరవ అధ్యక్షులు అక్కమొల్ల మైసయ్య యాదవ్ అన్నారు. మండలంలోని లింగోజీగూడ గ్రామ శివారులో గాలివానా భీభత్సానికి పూర్తిగా కూలిపోయిన కోళ్ల పారాలను పరిశీలించి, బాధిత కుటుంబాలను ఆయన పరామర్శించారు. ఈసందర్భంగా మైసయ్య యాదవ్ మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యం, ఈదురు గాలులతో నష్టపోయిన దొంతి మల్లేష్, దొంతి ప్రసాద్, వంజరి శ్రీనివాస్ కుటుంబాలను ప్రభుత్వం తక్షణమే ఆర్థికంగా ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.తక్షణ సహాయం కింద బాధిత కుటుంబాలకు 10 లక్షల చొప్పున నష్టపరిహారం ప్రభుత్వం అందించాలని ఆయన డిమాండ్ చేశారు. పోతిరెడ్డిపల్లి తండాలో ఇల్లు కూలిపోయి రోడ్డున పడ్డ బానవత్ లక్ష్మీ కుటుంబానికి ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మించి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.బాధిత కుటుంబాలకు రైతు రక్షణ సమితి అండగా ఉంటుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.ఈకార్యక్రమంలో లింగోజీగూడ తాజామాజీ ఉపసర్పంచ్ దొంతి పోచమ్మ లక్ష్మణ్, చెన్నాపురం నర్సిములు, చెన్నాపురం యాదగిరి, కర్రె సాయిలు, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## చిరు విశ్వంభరలో బాలీవుడ్ స్టార్ కునాల్ కపూర్

హైదరాబాద్,జూన్ 14 అక్షరం న్యూస్)

అగ్ర కథానాయకుడు చిరంజీవి ప్రధానపాత్రలో వశిష్ఠ దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం 'విశ్వంభర' తాజాగా మరో కొత్త సమాచారంతో అభిమానుల్లో జోష్ పెంచింది. ఇందులో ఓ బాలీవుడ్ నటుడు పవర్‌ఫుల్ పాత్రలో కనిపించనున్నట్లు తెలిపింది. బాలీవుడ్ నటుడు కునాల్ కపూర్ 'విశ్వంభర' టీమ్‌లో జాయిన్ అయినట్లు తెలుపుతూ దర్శకుడు పోస్ట్ పెట్టారు. ఇందులో కునాల్ విలన్‌గా కనిపించనున్నారంటూ కొన్ని రోజులుగా ప్రచారం జరుగుతోంది. తాజాగా ఈ హీరోపై పోస్ట్ పెట్టిన నిర్మాణ సంస్థ.. ఆయన ఏ పాత్రలో కనిపించనున్నారనే విషయాన్ని మాత్రం గోప్యంగా ఉంచింది. ఇందులో కునాల్ పాత్ర చాలా పవర్‌ఫుల్‌గా ఉంటుందని.. ఆయన విలన్ అని తెలిసే ట్విస్ట్ సినిమాకే హైలైట్ అని టాక్. ఇప్పటికే ఈ బీటౌన్ హీరోపై కొన్ని కీలకమైన సన్నివేశాలను కూడా చిత్రీకరించినట్లు సమాచారం.

## సేవకు కులమతాలు అడ్డు రావని మానవత్వం చాటిన మడిపెల్లి మల్లేష్

**చాంద్ బి అనే వృద్ధురాలికి దాతల సహకారంతో ఇల్లు కట్టించిన మల్లేష్... ప్రారంభించిన ఎమ్మెల్యే**



జ్యోతి నగర్ జూన్ 14 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్

రామగుండం కార్పొరేషన్ పరిధిలోని 21వ డివిజన్ ముబారక్ నగర్ కు చెందిన చాంద్ బి అనే 70 సంవత్సరాల వృద్ధురాలు కు దాతల సహకారంతో స్ఫూర్తి సేవ ఫౌండేషన్ అధ్యక్షులు మడిపల్లి మల్లేష్ నిర్మించిన ఇంటిని శుక్రవారం రామగుండం శాసనసభ్యులు మక్కాన్సింగ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మడిపల్లి మల్లేష్ను శాలువాతో సత్కరించారు. ఇంటి నిర్మాణానికి సహకరించిన దాతలకు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. కాగా ఈ ఈ ఇంటి నిర్మాణం వెనక ఆసక్తికరమైన మానవీయకోణం దాగి ఉంది. 21వ డివిజన్లో చాంద్ బి అనే వృద్ధురాలు పూరి గుడిసె మీద ప్లాస్టిక్ కవర్లు కప్పుకొని నివసిస్తున్న విషయాన్ని గోదావరిఖనికి చెందిన ఉప్పల్ల శ్రీధర్ ద్వారా చంద్ బీ అమ్మ యొక్క పరిస్థితిని తెలుసుకున్న సేవా స్ఫూర్తి ఫౌండేషన్ అధ్యక్షులు మడిపెల్లి మల్లేష్ వెంటనే చంద్ బీ ఉంటున్నా ముబారక్ నగర్ వెళ్లి చాంద్ బీ అమ్మ గుడిసె పరిస్థితిని చూసి 10 రోజుల్లో నూతన ఇల్లు నిర్మాణం చేసి ఇస్తానని అమ్మ కు మాట ఇచ్చి అనుకుంట్లుగా ఇంటి నిర్మాణ పూర్తి చేశారు. చంద్ బి అమ్మ కు మల్లేష్ యొక్క ఆత్మీయుల మరియు శ్రీ సీత రామ సేవా సమితి సబ్యుల అందరి సహకారంతో నూతన ఇల్లు నిర్మాణం పూర్తి చేసి స్థానిక ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ చేతుల మీదగా శుక్రవారం రోజున గృహప్రవేశం చేయించి చంద్ బీ అమ్మకు నూతన ఇళ్లను అప్పగించారు. అనంతరం మడిపెల్లి మల్లేష్ మాట్లాడుతూ కరోనా కష్టకాలం నుండి నేటి వరకు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తు పేద ప్రజలకు తోడుగా ఉంటున్నానాని గతంలో కూడా పీకే రామయ్యా కాలనీలో కొడుకు కోడలు చనిపోయి ఎవరు లేక ఉండటానికి కూడా ఇల్లు లేక 13 సంవత్సరాల మనువరాలు తో చిన్న పందిరి కింద తలదాచుకుంటున్నా చంద్రమ్మ అనే అమ్మ కూడా నాఆత్మీయుల సహకారంతో.మరియు శ్రీ సీతా రామ సేవా సమితి సభ్యుల సహకారంతో నూతన ఇల్లు నిర్మాణం చేసి ఇవ్వడం జరిగిందని చంద్ బీ అమ్మ ఇల్లు తో రెండోవ ఇల్లు నిర్మాణం చేశామని మల్లేష్ తెలిపారు నేను చేస్తున్న ప్రతి కార్యక్రమానికి నా వెన్నంటే ఉంటు నాకు సహాయ సహకారాలు అందిస్తున్న

నా ఆత్మీయుల అందరికీ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు మల్లేష్ తెలిపారు. ఈ ఇంటి నిర్మాణంలో దాదాపు 49 మంది దాతలు సహాయం చేయగా శ్రీ సీతారామ సేవా సమితి ఆధ్వర్యంలో చేసిన సహాయం ఎక్కువ గా ఉంది.

## స్టేడియంలో ఓపెన్ జిమ్ ను ప్రారంభించిన రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్





జ్యోతి నగర్ జూన్ 14 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

స్థానిక జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో ఎమ్మెల్యే నిధుల నుండి (సిడిఎఫ్) దాదాపుగా 15 లక్షల రూపాయలతో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ ను శుక్రవారం ఉదయం రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. సింగరేణి స్టేడియంలో నిర్మించిన ఈ ఓపెన్ జిమ్ వాకర్స్ స్థానికులు క్రీడాకారులతో కలిసి ఆయన రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ,గత ఎన్నికల వేళ స్టేడియంలో ప్రచారం నిర్వహిస్తున్న సమయంలో ఇక్కడి వాకర్స్, సీనియర్ సిటిజన్, యువ క్రీడాకారులు ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేయగా, వారికిచ్చిన హామీ మేరకు నియోజకవర్గ అభివృద్ధి నిధుల నుండి ఎమ్మెల్యే నిధుల నుచి) దాదాపుగా 15 లక్షల రూపాయలతో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారుఇచ్చిన మాటకు కట్టుబడి పనిచేయడం నా నైజమని అన్నారుప్రజలందరి మద్దతుతో రామగుండం నియోజకవర్గాన్ని అభివృద్ధి దిశగా మార్చేందుకు కృషి చేస్తూ, ఆరు (6) గ్యారంటీలను అమలుచేస్తూ ప్రజాపాలనను కొనసాగిస్తామని,ఈ ఓపెన్ జిమ్ ను ప్రజలందరూ సద్వినియోగ పరుచుకోవాలని కోరారు..అనంతరం స్టేడియం వాకర్స్ టీం సభ్యుల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ని శాలువాతో ఘనంగా సత్కరించారు..అనంతరం స్టేడియంలోని వాకర్స్ , సీనియర్ సిటిజన్ మరియు యువక్రీడాకారులకు ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ గారు ఉడకబెట్టిన గుడ్లు, అరటిపండ్లు పంపిణీ చేశారు..ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో నగర మేయర్ అనిల్ కుమార్ కార్పొరేటర్ పెద్దెల్లి ప్రకాష్ మహంకాళి స్వామి బొంతల రాజేష్ కాల్వ లింగస్వామి పాత పెల్లి ఎల్లయ్య అడ్డాల రామస్వామి మారెల్లి రాజిరెడ్డి టి సుదర్శన్ కోట రవి పూర్ణ శ్రీనివాస్ బాల అంకుస్ ముస్తఫా తాళ్ల రాజేశ్వరరావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,నగర మేయర్, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, ప్రముఖ న్యాయవాదులు, కార్పోరేషన్ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ వివిధ విభాగాల అధ్యక్షులు, మహిళలు పాల్గొన్నారు.

## పారదర్శకంగా ఇ.పి ఆపరేటర్ ఎంపిక

**జీ.ఎం ఎన్ సుధాకర్ రావు**



రామగిరి (పెద్దపెల్లి జిల్లా) జూన్ 14 అక్షరం న్యూస్:

అంతర్గత ఇ.పి ఆపరేటర్ ట్రైనింగ్ ప్రాక్టికల్ పరీక్షలను అత్యంత పారదర్శకంగా నిర్వహించడం జరుగుతుందని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.సుధాకర రావు అన్నారు. శుక్రవారం జి.ఎం కార్యాలయం లో ఇ. పి ఆపరేటర్ ట్రైనింగ్ పోస్టుల భర్తీకి నిర్వహించే ప్రాక్టికల్ పరీక్షలకు సంబంధించిన ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ ఆర్జీ-2,ఆర్జీ-3 మరియు ఏ.పి.ఏ ఏరియాల్లో విధులు నిర్వహిస్తున్న సింగరేణి ఉద్యోగులు 332 మంది ఇ.పి ఆపరేటర్ పరీక్ష కొరకు దరఖాస్తు చేసుకోగా, ఇటీవల వారికి హాల్ టికెట్ జారీ చేయడం జరిగినదని, అట్టి అభ్యర్థులకు రామగుండం-3 ఏరియా సెంటినరీ కాలనీ లోని రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణము నందు ఈనెల 18 నుండి 20 వరకు జరిగే ప్రాక్టికల్ పరీక్షలు అత్యంత పారదర్శకంగాను,ఎటువంటి అవకతవకాలకు ఆస్కారం లేకుండా నిర్వహించడం జరుగుతుందని అన్నారు. అభ్యర్థులు నిర్ణీత సమయంలో హాజరుకావాలని, ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా పరీక్షలకు హాజరుకావాలని తెలియజేశారు. అలాగే రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణం నందు ప్రాక్టికల్ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఎస్ వో టూ జీ ఎం జి.రఘుపతి, ఏరియా సేఫ్టీ అధికారి సి. హెచ్. వెంకట రమణ, ప్రాజెక్ట్ అధికారి కే .రాజేందర్, డి జీ ఎం ఐ ఈ డి కే. చంద్ర శేఖర్, సివిల్ డి జీ ఎం పద్మారాజు, పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్ రెడ్డి, ఏరియా సెక్యూరిటీ అధికారి ఇ. లక్ష్మి నారాయణ, ప్రాజెక్ట్ ఇంజినీర్లు ఆర్. శ్రీనివాస్, ఎం.నాగరాజు, డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి లతో పాటు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీలో చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి.....

**సీడీపీఓ హేమభార్గవి...**

**చిన్నారుల ఆరోగ్యం కోసం అంగన్వాడీ కేంద్రాలలో స్పెషల్ డ్రైవ్...**



మెదక్ బ్యూరో శివ్వంపేట, జూన్ 14 (అక్షరం న్యూస్)

అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక ద్రుష్టి పెడుతున్నామని నర్సాపూర్ సీడీపీఓ హేమభార్గవి అన్నారు. శుక్రవారం మండలంలోని చెంది, భీమ్లా సక్రు తండా గ్రామపంచాయతీ పరిధిలోని మాల్యాతండా అంగన్వాడీ కేంద్రాన్ని ఆమె తనిఖీ చేశారు. ఈసందర్భంగా సీడీపీఓ మాట్లాడుతూ శివ్వంపేట సెక్టర్ పరిధిలోని 28 అంగన్వాడీ కేంద్రాలలో గల చిన్నారుల ఆరోగ్యం కోసం స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని ఆమె అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అంగన్వాడీ బడిబాట కార్యక్రమం నిర్వహించి అంగన్వాడీ కేంద్రాలలో చిన్నారులను చేర్పించేవిదంగా చర్యలు చేపట్టామని ఆమె తెలిపారు. అంతకుముందు అంగన్వాడీ కేంద్రాలలోని చిన్నారుల బరువులు, ఎత్తు కొలతలను ఆమె పరిశీలించి, అంగన్వాడీ సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈకార్యక్రమంలో అంగన్వాడీ సూపర్ వైసర్లు వసుమతి, సంతోష, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించిన హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్



కరీంనగర్/సైదాపూర్,జూన్14(అక్షరం న్యూస్):మండలంలోని, జాగిరిపల్లి గ్రామంలో ఆంధ్రజ్యోతి రిపోర్టర్ బండారి గట్టయ్య,తల్లి,బూడిద పల్లి గ్రామంలో,దోనికెన రాజయ్య,వెన్నంపెల్లి గ్రామంలో మారుపాక మహేష్ లు ఇటీవలే మరణించిన విషయం తెలుసుకొని శుక్రవారం వారి కుటుంబ సభ్యులను హుస్నాబాద్ మాజీ శాసన సభ్యులు వొడితల సతీష్ కుమార్ పరామర్శించారు.అనంతరం వారి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.వారి ఆత్మకి శాంతి చేకూరాలని భగవంతుడు వారి కుటుంబానికి మనో ధైర్యాన్ని ప్రసాదించాలని అన్నారు.ఇక్కడ ఎంపిపి సారబుడ్ల ప్రభాకర్ రెడ్డి,తెరాస మండల అధ్యక్షుడు సోమారపు రాజయ్య,పాక్స్ చైర్మన్ బిళ్ళ వెంకట్ రెడ్డి,నాయకులు కొమురయ్య,వీరన్న,తిరుపతి, చెల్మెల్ల రాజేశ్వర్ రెడ్డి,మోహన్ రావు తదితరులు ఉన్నారు.

# పెండింగ్ ధరణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి...

- నవీన్ మిట్టల్, సీసీఎల్ఏ కమిషనర్...
- ప్రజావాణి ద్వారా వచ్చే దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి...
- జిల్లాలో ఉన్న భూముల మార్కెట్ విలువ రిపోర్ట్ సమర్పించాలి...
- పెండింగ్ ధరణి దరఖాస్తుల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, తహసిల్దారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సీసీఎల్ఏ కమీషనర్...



మహబూబాబాద్/గార్ల /జూన్ 14/ అక్షరం న్యూస్...

పెండింగ్ ధరణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని సిసిఎల్ఏ కమీషనర్ నవీన్ మిట్టల్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.

సిసిఎల్ఏ కమీషనర్ నవీన్ మిట్టల్ హైదరాబాద్ సీసీఎల్ఏ కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్లతో పెండింగ్ ధరణి దరఖాస్తుల పరిష్కారంపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, రెవెన్యూఅదనపు కలెక్టర్ ఎం. డేవిడ్ లతో కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.

సీసీఎల్ఏ కమీషనర్ నవీన్ మిట్టల్ మాట్లాడుతూ,లోక్ సభ ఎన్నికల షెడ్యూల్ ప్రకటన కంటే ముందు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి 1.38 లక్షల పెండింగ్ ధరణి దరఖాస్తులను పరిష్కరించామని అన్నారు. ప్రస్తుతం పెండింగ్ లో ఉన్న ధరణి దరఖాస్తుల పరిష్కారానికి మరోసారి ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని, తహసిల్దార్, రెవెన్యూ డివిజన్ అధికారి, అదనపు కలెక్టర్, కలెక్టర్ స్థాయిలలో పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించేందుకు ప్రణాళిక బద్ధంగా కృషి చేయాలని అధికారులకు సూచించారు.

సక్సేషన్, పెండింగ్ మ్యూటేషన్ వంటి దరఖాస్తులను రికార్డులు పరిశీలించి వెంటనే పరిష్కరించాలని, డేటా కరెక్షన్ దరఖాస్తులు క్షేత్రస్థాయి విచారణ చేపట్టి పరిష్కరించా లని అన్నారు. మండలాల వారీగా పెండింగ్ దరఖాస్తులను రివ్యూ చేసుకోవాలని, అధికంగా పెండింగ్ ఉన్న మండలాలకు అవసరమైన అదనపు సిబ్బందిని కేటాయించాలని ఆయన సూచించారు.

ధరణి వెబ్ సైట్ సంబంధించి జిఎల్ ఎం, టిఎం 33 దరఖాస్తులలో డిజిటల్ సంతకాల ప్రక్రియ మార్పులు చేస్తున్నామని, కొన్ని సమస్యలు తహసిల్దార్ స్థాయిలో, మరికొన్ని సమస్యలు రెవెన్యూ డివిజన్ అధికారి, మరికొన్ని సమస్యలు కలెక్టర్ స్థాయిలో పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నా మని అన్నారు.

ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రాష్ట్ర స్థాయిలో ప్రతి మంగళవారం, శుక్రవారం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే భూ సంబంధిత సమస్యలను సైతం కలెక్టర్లకు బదిలీ చేయడం జరుగుతుందని, వీటిని అత్యంత ప్రాధాన్యతతో సత్వర పరిష్కారం జరిగేలా చూడాలని సిసిఎల్ఏ కమీషనర్ పేర్కొన్నారు.

రాష్ట్ర వ్యాప్తంగా భూముల రిజిస్ట్రేషన్ విలువ పెంపు ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలిస్తుందని, దీని కోసం జిల్లాలో భూముల మార్కెట్ విలువ, ప్రస్తుత రిజిస్ట్రేషన్ విలువ వివరాలతో కూడిన నివేదికను అందించాలని, మార్కెట్ విలువ నమోదులో ఎక్కడా స్థానికంగా ఎటువంటి వివాదాలు రాకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. సబ్ రిజిస్టర్ కార్యాలయం ఏర్పాటుకు అనువైన భవనం లేదా భూమి కేటాయించి ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్లకు సూచించారు.

సీసీఎల్ఏ నుంచి జిల్లా కలెక్టర్లకు రిటర్న్ వచ్చిన దరఖాస్తులలో అధికంగా ఆర్.ఎస్.ఆర్ దరఖాస్తులు, సంబంధిత ఆధారిత డాక్యుమెంట్లు జత చేయని దరఖాస్తులు ఉంటాయని అన్నారు. ఆర్ఎస్ఆర్ దరఖాస్తులలో తప్పుడు ఎంట్రీ జరిగిందా ధ్రువీకరించి, తప్పుడు ఎంట్రీని తొలగించి , ఆర్ఎస్ఆర్ సవరణకు రిపోర్టుతో సహా దరఖాస్తులు పంపాలని కలెక్టర్లకు సీసీఎల్ ఏ కమీషనర్ సూచించారు.

వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ, జిల్లాలో అదనపు కలెక్టర్, రెవెన్యూ డివిజన్ అధికారుల,తహసిల్దార్ల స్థాయిలలో పెండింగ్ ఉన్న ధరణి దరఖాస్తులను ప్రత్యేక కార్యాచరణ అమలు చేసి త్వరలో పరిష్కరిస్తామని అన్నారు.

వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లాకలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, సంబంధిత అధికారులతో మాట్లాడుతూ, ప్రతి మండలంలోని తహసిల్దార్ కార్యాలయంలో పెండింగ్ ధరణి దరఖాస్తులను స్కానింగ్ చేసేందుకు ప్రత్యేక బృందాలను సిద్ధం చేసుకోవాలని, మండలం లో పెండింగ్ ఉన్న దరఖాస్తులను త్వరిత గతిన పరిష్కరించేందుకు రోజువారి లక్ష్యాలను కేటాయించడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో మహబూబాబాద్, తొర్రూరు ఆర్డీఓ లు ఎల్.అలివేలు, నరసింహారావు కలెక్టరేట్ పర్యవేక్షకులు భద్రకాళి, రమణి, వివిధ మండలాల తహసీల్దార్ లు పాల్గొన్నారు.

## చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో మహిళ దారుణ హత్య

**కత్తితో గొంతు కోసిన ఆటో డ్రైవర్ భరత్ (అలియాస్ శ్రీనివాస్ గౌడ్)**

అక్రమ సంబంధమే హత్యకు కారణమా..?





శేరిలింగంపల్లి జూన్ 14 అక్షరం క్రైమ్ ప్రతినిధి చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ మహిళ దారుణ హత్యకు గురైంది. స్థానికంగా సంచలనం సృష్టించిన ఘటన నల్లగండ్ల లక్ష్మి విహార్ ఫేస్ 1 లో చోటుచేసుకుంది. పోలీసులు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కర్ణాటక సేడం ప్రాంతానికి చెందిన విజయలక్ష్మి(32) అనే మహిళ తన భర్త, పదేళ్ల కుమారుడితో కలసి లక్ష్మీ విహార్ ఫేజ్ 1లో నివాసం ఉంటుంది. స్థానిక అపర్ణ టవర్స్ లో వంటమనిషిగా పనిచేస్తుంది. భర్త కూలి పనులు చేస్తుంటు జీవనం సాగిస్తున్నారు. కాగా శుక్రవారం మధ్యాహ్నం విజయలక్ష్మి దారుణ హత్యకు గురైంది. ఓ దుండగుడు కత్తితో ఆమె గొంతు కోసి హతమార్చాడు.

**చందానగర్ పోలీసులకు లొంగిపోయిన నిందితుడు**

రక్తపు మడుగులో పడి ఉన్న విజయ లక్ష్మి...అనంతరం నిందితుడు చందానగర్ పోలీస్ స్టేషన్ లో లొంగిపోయినట్టు సమాచారం. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. అక్రమ సంబంధమే మహిళ హత్యకు కారణమని పోలీసుల ప్రాథమిక విచారణలో తెలింది. కాగా ఘటన స్థలికి చేరుకున్న క్లూస్ టీం ఆధారాలు సేకరించే పనిలో పడింది.

**ఆటో డ్రైవర్ కానీ... ఫైనాన్స్ వ్యాపారం చేస్తుంటాడు.!**

ఆటోడ్రైవర్ భరత్ అలియాస్ శ్రీనివాస్ గౌడ్

ఐతే నిందితుడు లింగంపల్లికి చెందిన ఆటోడ్రైవర్ భరత్ అలియాస్ శ్రీనివాస్ గౌడ్ గా గుర్తించారు. ఐతే ఈ భరత్ గౌడ్ ఫైనాన్స్ కూడ నడిపిస్తుంటాడు. ఈ క్రమంలోనే మృతురాలు విజయలక్ష్మీ తమ్ముడు సునిల్ ఆటో కోనేందుకు గతంలో ఫైనాన్స్ ఇచ్చాడు. ఆ డబ్బుల విషయంలోనే ఇటీవల కొల్లూరు పోలీస్ స్టేషన్ లో భరత్ గౌడ్ కేసుపెట్టాడు. తర్వాత వారి కుటుంబ సభ్యులతో మాట్లాడుకోని వారం క్రితమే కోర్టులో కేసు విత్ డ్రా చేసుకుంటానని హామి ఇచ్చినట్టు తెలుస్తుంది. అదలా ఉంచితే భరత్ గౌడ్ శుక్రవారం విజయలక్ష్మిని నరికి చంపాడు. ఆమెను అంత దారుణంగా ఎందుకు హతమార్చాడు అనే విషయం తెలియాల్సి ఉంది. పోలీసులు ఆ కోణంలో ఆరా తీస్తున్నారు.

## రాష్ట్రంలో ముమ్మరంగా వ్యవసాయ పనులు

**పలుచోట్ల ఇప్పటికే దుక్కులు దున్నిన రైతులు**

**మరిన్ని వర్షాలు పడితే జోరుగా నాట్లకు అవకాశం**

నిజాబాద్,జూన్14 అక్షరం న్యూస్...

ప్రస్తుత వాతావరణం చూస్తుంటే ఇంకా ఎండాకాలం కొనసాగుతున్నట్లుగా ఉంది. అడపాదడపా వర్షాలు పడుతున్నా పూర్తిస్థాయిలో వర్షాలు ఇంకా ప్రారంభం కాలేదు. తొలకరి సకాలంలో వచ్చినా విస్తృతంగా వర్షాలు పడడంలేదు. దీంతో ఇప్పటికే దుక్కులు దున్ని విత్తనాలు వేసేందుకు రైతులు సిద్దంగా ఉన్నారు. కొన్నిచోట్ల పత్తి నాటుకున్నారు. తొలకరి వర్షాలతో విత్తనాలు మొలకెత్తాల్సిన సమయమిది. మృగశిర కార్తె ప్రారంభంలోనే వర్షాలు కురియడం ఆనవాయితీ. అప్పుడే విత్తనాలు వేస్తారు. దుక్కులు దున్ని చాలా మంది రైతులు విత్తనాలు నాటుకునేందుకు సమాయత్తం అవుతున్నా తరుణంలో వర్షాలు మరింతగా పడాలని చూస్తున్నారు. కాల్వలు, ప్రాజెక్టుల్లోకి అప్పుడే నీరు చేరడం లేదు. చాలాచోట్ల ఎక్కువ మంది రైతులు వాణిజ్య పంట అయిన పత్తి పంటనే సాగు చేస్తారు. వర్షాకాలం ప్రారంభంలోనే రైతులు విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేసి ఖరీఫ్‌కు సిద్ధమయ్యారు. రైతులకు సాగునీరు, పెట్టుబడి పథకం,బీమా పథకం అమలు చేయడం, పండిన ధాన్యం కొనుగోలు చేయడం వంటి పథకాలు పక్కాగా అమలయితే దేశంలో కరువు కాటకాలు ఉండవంటున్నారు. రైతులు ఆత్మహత్యలకు పాల్పడరని అన్నారు. ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలో రైతు సంక్షేమ కార్యక్రమాలు ప్రారంభించుకుని, అమలు చేసుకుంటున్నామని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు పేర్కొన్నారు. ఎన్నో ఇబ్బందులను అధిగమించి ముందుకు సాగుతుంటే బిఆర్ఎస్ వాళ్లు కన్నీళ్లు పెట్టుకుంటున్నారని మండిపడ్డారు. గతంలో మాదిరిగా రైతులు ఇబ్బందులు ఎదుర్కోకుండా విత్తనాలు, ఎరువులు ముందుగానే స్టాక్ పెట్టుకుంటున్నామని పేర్కొన్నారు. పండిన పంటకు మద్దతు ధర ఇచ్చి కొనుగోలు చేస్తున్నమని పేర్కొన్నారు. నైరుతి రుతుపవనాలు రాష్ట్రాన్ని జూన్ మొదటి వారంలోనే తాకాయి. ఈ సారి రుతుపవనాలు త్వరగానే వచ్చాయి. ఈసారి జూన్ నుంచి సెప్టెంబర్ వరకు వర్షపాతం సాధారణం కంటే ఎక్కువగా నమోదయ్యే చాన్స్ ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది. జూన్‌లో నెలలో మాత్రం సాధారణ వర్షపాతమే నమోదు కానుందని తెలిపింది. వాతావరణంలో వచ్చిన మార్పుల నేపథ్యంలో రాష్ట్రంలో ఉష్ణోగ్రలకు కాస్త తగ్గాయి. రాష్ట్రంలోకి నైరుతి రుతుపవనాల రాకతో పలు జిల్లాల్లో వానలు పడ్డాయి. ఉరుములు, మెరుపుతో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిశాయి.

## రాష్ట్రస్థాయిలో గొర్రె వెంకన్నకు అరుదైన అవార్డు...



మహబూబాబాద్/కేసముద్రం/జూన్ 14/అక్షరం న్యూస్:-రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా అనేక దశాబ్దాలుగా సేవా కార్యక్రమాలు చేస్తున్న కేసముద్రం మండలం తాళ్లపూస పల్లి గ్రామానికి చెందిన గొర్రె వెంకన్న సేవలకు గాను రాష్ట్రస్థాయి అవార్డు దక్కింది. శుక్రవారం నాడు వివిధ స్వచ్ఛంద సంస్థలకు,ప్రభుత్వ అధికారులకు,రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులకు వారు అందించిన సేవలకు గాను హైదరాబాదులోని రాజ్ భవన్ లో రాష్ట్రస్థాయి అవార్డులను ప్రదానం చేశారు. ఈ నేపథ్యంలో మహబూబాబాద్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో గొర్రె వెంకన్న అనేక సామాజిక సేవలలో పలుమార్లు రక్తదానం చేసినందుకు గాను రాష్ట్రస్థాయిలో ఈ అవార్డు వారిని వరించింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఈ అవార్డు రావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మరింత తనపై బాధ్యతను పెంచిందని తెలిపారు.రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర జిల్లా మండల సభ్యులకు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ అజయ్ మిశ్రా,సీఈవో మదన్మోహన్,వివిధ జిల్లాల చైర్మన్లు తదితరులు పాల్గొన్నారు...

## సొంతగూటికి చేరిన లంకదాసరి కళ్యాణ్...




కరీంనగర్/సైదాపూర్,జూన్14(అక్షరం న్యూస్):మండలంలోని గుండ్లపల్లి గ్రామానికి చెందిన లంకదాసరి కళ్యాణ్శుక్రవారం సిపిఐ పార్టీ జాతీయ కార్య వర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి సమక్షంలో సొంత గూటికి సిపిఐ పార్టీలో చేరారు. సిపిఐ పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట్ రెడ్డి,సిపిఐ పార్టీ కరీంనగర్ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామిలు లంకదాసరి కళ్యాణ్ కు సిపిఐ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.సిపిఐ పార్టీ భలోపేతానికి కృషి చేయాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ బోయిని అశోక్, బత్తుల బాబు,చాడా శ్రీధర్ రెడ్డి, కంది రవీందర్ రెడ్డి,వొడ్నాల వేంకటేష్,శ్రీనివాస్,సమ్మయ్య, రాజేషం,ఒజ్జ కొంరయ్య,అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో రాజకీయ సందడి

- **ప్రజలకు కృతజ్ఞతలు చెప్పే పనిలో నేతలు**

హైదరాబాద్/అమరావతి,జూన్ 14 (అక్షరం న్యూస్...

సార్వత్రిక ఎన్నికల ఘట్టం ముగియడంతో ఇరు తెలుగు రాష్ట్రాల్లో మళ్లీ రాజకీయ సందడి మొదలయ్యింది. వచ్చేది స్థానిక ఎన్నికల కాలం కావడంతో ఛోటామోటా నేతలు ఇప్పటికే హడావిడి చేస్తున్నారు. ఎపిలో కొత్తగా ఎంపికయిన ఎమ్మెల్యేలు కూడా గ్రామాల బాట పడుతున్నారు. ప్రజలను కలిసి కృతజ్ఞతలు తెలియచేస్తున్నారు. దీంతో తెలంగాణతో పాటు ఎపిలోనూ రాజకీయ సందడి మొదలయ్యింది. ఎన్నికల సందర్భంగా గ్రామాల్లో రాజకీయ పార్టీల సందడి జోరుగా కనిపించింది. అయితే అది ప్రచారమే కావడం వల్ల ఇప్పుడు అసలుసిసలుగా రాజకీయం ఉండబోతున్నది. ఇచ్చిన హామీల మేరకు ప్రజలు కూడా నిలదీసే పరిస్థితి కనిపిస్తోంది. తెలంగాణలో బిజెపి, కాంగ్రెస్, ఎంపిలు, ఎమ్మెల్యేలు ప్రజలకు దన్యవాద కార్యక్రమాలల్లో ఉన్నారు. జిల్లాల్లో ప్రజాక్షేత్రంలోకి వెళ్లి బలోపేతం కావడానికి ప్రయత్నాలు చేస్తున్నాయి. ఒక్కో పార్టీ ఒక్కో పేరిట ప్రజల్లోకి వెళ్లి తమ వాణిని వినిపిస్తు న్నాయి. తెలంగాణ మొత్తం అభివృద్ధి చెందిందన్న ప్రచారంతో ప్రజలను బురిడీ కొట్టించిన బిఆర్ఎస్ నేతలు గ్రామాల్లో తలెత్తుకునే పరిస్థితి లేదు. ఎమ్మెల్యేలు జనంలో ఉండాలన్న అధికార పక్షం ఆదేశాన్ని తూచా తప్పకుండా పాటిస్తున్నారు. తమ ప్రభుత్వాల పాలన, పార్టీ కార్యక్రమాలు, లక్ష్యాలు, పనితీరును వివరించడానికి నేతలు ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పాలనపై వివరిస్తూ బీజేపీ నేతలు కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తున్నారు. గెలిచిన వారు ఎపిలో ప్రజలను నేరుగా కలుసుకునేలా కార్యక్రమాలను ఏర్పాటు చేసుకుంటున్నారు. తెలంగాణలో బిజెపి, కాంగ్రెస్ ఎంపిలు ప్రజలను కలిసి కృతజ్ఞతలు తెలియ చేస్తున్నారు.

## ఇందిరమ్మ ఇళ్లకోసం లబ్దిదారుల ఎదురుచూపి ఇచ్చిన హామీని నెరవేర్చుకుంటామన్న మంత్రి

- **ఇల్ల నమూనాలను పరిశీలిస్తున్న ప్రభుత్వం**

ఖమ్మం,జూన్14అక్షరం న్యూస్...

తెలంగాణలో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రకటించినా, ఎన్ఇనకల కారణంగా ఇంకా పట్టాలకు ఎక్కించలేదు. దీంతో ఇప్పుడు ప్రజలు తమకు ఇల్లు ఎప్ఉడు వస్తాయని ఎదురు చూస్తున్నారు. పూర్తిస్థాయిలో అమలు చేసేందుకు ప్రభుత్వం కూడా కసరత్తు ప్రారంభించింది. ఇన్నాళ్లూ ఎన్నికల కోడ్ కారణంగా ముందు కదలని పక్రియను ఇప్పుడు వేగవంతం చేసి ప్రజలకు ఇచ్చిన హామీని ఇలబెట్టుకోవాలని చూస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీల్లో పేదలకు ఇల్లు ఒకటి. ఇప్పటికే ప్రజాపాలన పేరుతో అర్హుల నుంచి అప్లికేషన్లు తీసుకున్నారు. అయితే ఇచ్చిన హామీని అమలు చేస్తామని గృహనిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పదేపదే హామీ ఇస్తున్నారు. కొత్త రేషన్ కార్డులు కూడా ఇస్తామని అంటున్నారు. ఇందిరమ్మ ఇళ్లు కావాలని అభ్యర్థిస్తూ 83 లక్షల మంది దరఖాస్తులు చేసుకున్నారు. వాటిని ఇప్పటి వరకు స్క్రూట్నీ చేయలేదు. ఇప్పుడు వాటిని వడపోసి అసలైన లబ్దిదారుల జాబితాను సిద్ధం చేయాల్సి ఉంది. ఓవైపు ఈ పక్రియ సాగుతుండగానే మరో వైపు అసలు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ఎలా ఉండాలనే అంశంపై అధ్యయనం ప్రారంబిస్తున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు డబుల్ బెడ్రూమ్ పేరుతో ఇళ్లు నిర్మించి ఇచ్చారు. ఇప్పుడు వాటి స్థానంలో ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇవ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వం భావిస్తోంది. తాత్కాలిక బడ్జెట్‌లో కూడా దీనికి ప్రభుత్వం నిధులు కేటాయించింది. ఈ పథకం కోసం రూ.7740 కోట్లు కేటాయించారు. అంతే కాకుండా ఈ పథకాన్ని కూడా సీఎం రేవంత్ రెడ్డి ఖమ్మంలో ప్రారంభించారు. ఈ పథకానికి హడ్కో వెయ్యికోట్ల రుణాన్ని కూడా మంజూరు చేసింది. ఇంతలో ఎన్నికల కోడ్ రావడంతో పనులు ముందుక సాగలేదు. ఇప్పుడు వాటిని త్వరగా పూర్తి చేయాలని భావిస్తున్నారు. ఈ క్రమంలో వివిధ రాష్ట్రాల్లో ప్రభుత్వం నిర్మిస్తున్న ఇళ్ల నమూనాలు పరిశీలించనున్నారు. ఆయా రాష్ట్రాల్లో లబ్దిదారుల ఎంపిక, ఇళ్ల నిర్మాణం, వాటి కోసం చెల్లిస్తున్న నిధులు అన్నింటిపై అధ్యయనం చేసి ఓ సరికొత్త మోడల్‌ను తయారు చేయనున్నారు. దాని ప్రకారం పథకాన్ని పూర్తి చేయాలని కాంగ్రెస్ సర్కారు భావిస్తోంది. దీని కోసం ప్రత్యేక టీంలను ఏర్పాటు చేశారు. ఏడాదికి నాలుగున్నర లక్షల ఇళ్లు నిర్మించి ఇవ్వాలని ప్రభుత్వం ఆలోచన. దానికి తగ్గట్టుగానే నిధులు కేటాయిస్తోంది. ఐదేళ్లలో ఇరవై లక్షలకుపైగా ఇళ్లు నిర్మించి ఇవ్వాలన్నది ప్లాన్. ఒక్కో నియోజకవర్గానికి ఒక ఏడాదిలో 3500 ఇళ్లు నిర్మించనున్నారు. గత ప్రభుత్వం మాదిరిగానే లాటరీ ద్వారా లబ్దిదారులను ఎంపిక చేస్తే వివాదాలు లేకుండా పక్రియ పూర్తి చేయవచ్చనే లోచన ప్రభుత్వం ఉంది.

## అదుపుతప్పి కట్టెల లారీ బోల్తా

### అక్కడే ఉన్న కానిస్టేబుల్, టీచర్ దుర్మరణం

మహబూబాబాద్,జూన్ 14అక్షరం న్యూస్...

మహబూబాబాద్ జిల్లాలోఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. శుక్రవారం ఉదయం మహబూబాబాద్ నుంచి నర్సంపేట కట్టెల లోడుతో వెళ్తున్న లారీ గూడూరు మండల కేంద్రంలో మూలమలుపు వద్ద టర్న్ అవుతుండగా బోల్తా పడింది. అదే సమయంలో అక్కడే రోడ్డుపై నిలిచి ఉన్న గూడూరు పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తున్న కానిస్టేబుల్ దనసరి పాపారావు, సీఆర్‌టీ టీచర్ చింత దేవేందర్‌పై పడటంతో అక్కడికక్కడే మృతి చెందారు. మరో వ్యక్తికి గాయాలు కాగా అతడిని గూడూరు హాస్పిటల్‌కు తరలించి చికిత్స అందిస్తున్నారు. లారీ డ్రైవర్, లారీ క్లీనర్ ఇద్దరు అక్కడి నుంచి పరారయ్యారు. బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలని గిరిజన సంఘాలు వచ్చి రోడ్డుపై పైఠాయించి ధర్నా నిర్వహించారు. సంఘటన స్థలాన్ని జిల్లా ఎస్పీ రామ్ నాద్ కేకన్ పరిశీలించారు. ప్రమాదం జరిగిన తీరును స్థానిక పోలీసుల నుంచి అడిగి తెలుసుకున్నారు. అనంతరం రోడ్డుపై పడి ఉన్న కట్టెల లారీ క్లియర్ చేయించి, ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా చూశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## టూవీలర్‌ను ఢీకొన్న బస్సు: ఒకరు మృతి

రాజన్నసిరిసిల్ల,జూన్14అక్షరం న్యూస్...

రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగిలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. రుద్రంగి గ్రామ శివారులో ద్విచక్ర వాహనాన్ని ఆర్టీసీ బస్సు ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ద్విచక్ర వాహనంపై వస్తున్న ఇద్దరు యువకుల్లో గండి అజయ్(19)అక్కడికక్కడే మృతి చెందాడు. బోయిని సంతోష్ అనే మరో యువకుడికి తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రుడిని హాస్పిటల్‌కు తరలించారు. మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం ప్రభుత్వ దవాఖానకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అజయ్ మృతితో తల్లిదండ్రుల రోదనలు మిన్నంటాయి.

## భారీ వర్షంతో వాగులో పడి గల్లంతయిన రైతు

వికారాబాద్,జూన్ 14అక్షరం న్యూస్...

వికారాబాద్ జిల్లా మోమిన్‌పేట్‌లో భారీ వర్షం కురిసింది. వర్షాలకు జిల్లాలోని వాగులు వంకలు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. పలుచోట్ల చెట్లు విరిగిపడి రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. కాగా, మేకవనం పల్లి గ్రామం నుంచి అమ్రదికుర్దు వెళ్లే దారిలో ఉధృతంగా ప్రవహిస్తున్న బండ్ల వాగులో పడి ఓ రైతు గల్లంతయ్యాడు. వాగు దాటే సమయంలో బైక్‌తో సహా మొహతాజ్ అలీ అనే రైతు కొట్టుకుపోయాడు. స్థానికులు వాగులో గాలింపు చర్యలు చేపట్టగా శుక్రవారం ఉదయం మృతదేహం లభ్యమైంది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మర్పల్లి ప్రభుత్వ దవాఖానకు తరలించారు. మృతుడు అమ్రదికాలన్ గ్రామానికి చెందిన మొహతాజ్ అలీగా గుర్తించారు.

## రాష్ట్రంలో 70 లక్షల మందికిపైగా రైతులు

- **రుణమాఫీ అందరికి వర్తింప చేయాలి**
- **మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి డిమాండ్**

హైదరాబాద్,జూన్ 14 అక్షరం న్యూస్...)

ప్రధానమంత్రి కిసాన్ సమృద్ధి యోజన ప్రాతిపదికగా ప్రభుత్వం రుణమాఫీ అమలు నిర్ణయంపై మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ఫైర్ అయ్యారు. రుణమాఫీ అందరికీ వర్తింప చేయాలని డిమాండ్ చేశారు. రుణమాఫీపై కాంగ్రెస్ ప్రభుత్వ ఆంక్షలు గర్హనీయమని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం మూడు విడుతల్లో ఇచ్చేది రూ.6 వేలు మాత్రమేనన్నారు. రాష్ట్రంలో 70 లక్షల మందికిపైగా రైతులు ఉండగా, కేంద్రం గరిష్టంగా 36.1 లక్షల మంది రైతులకే అమలు చేసిందని వెల్లడించారు. కేసీఆర్ హయాంలో ఎలాంటి ఆంక్షలు లేకుండా 70 లక్షల మంది రైతులకు రైతుబంధు ఇచ్చామని చెప్పారు. ఇందులో భాగంగా 11 విడుతల్లో రైతుల ఖాతాల్లో రూ.72,910 కోట్లు జమచేశామని తెలిపారు. యాసంగిలో ఎకరాకు రూ.5 వేలు అరకొరగా ఇచ్చి కాంగ్రెస్ సర్కార్ చేతులు దులుపుకున్నదని విమర్శించారు. వ్యవసాయ రంగాన్ని రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తున్నదని తెలిపారు. సాగునీళ్లు, కరెంటు, పంటల కొనుగోళ్లలో రైతాంగాన్ని ఇబ్బందిపెడుతున్నారని ఆరోపించారు. అబద్ధపు హామీలతో ప్రజలను మోసం చేసినందుకు ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

## తెలంగాణ ఐసెట్ ఫలితాలు విడుదల

హైదరాబాద్,జూన్14మెట్రో ఉదయం)




: తెలంగాణ ఐసెట్ ఫలితాలు విడుదలయ్యాయి. ఉన్నత విద్యా మండలి చైర్మన్ ఆర్ లింబాద్రి, కాకతీయ యూనివర్సిటీ ఇంచార్జి వీసీ వాకాటి కరుణ ఇద్దరూ కలిసి శుక్రవారం నాడు ఫలితాలను విడుదల చేశారు. అభ్యర్థులు తమ రిజిస్ట్రేషన్ నెంబర్, హాల్ టికెట్ నెంబర్, బర్త్ డేట్ ఆధారంగా అధికారిక వెబ్ సైట్ లో ఫలితాలను తెలుసుకోవచ్చు. కాగా, ఈ ఫలితాల్లో 91.92 శాతం మంది ఉత్తీర్ణత సాధించారు. ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశాల కోసం ఈ నెల 5, 6 తేదీల్లో ఐసెట్-2024 ఎగ్జామ్ నిర్వహించారు. ఐసెట్ కోసం మొత్తం 86,156 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా వీరిలో 71,647 మంది ఉత్తీర్ణులయ్యారు. ఐసెట్ ఫలితాల కోసం అధికారిక వెబ్‌సైట్ క్లిక్ చేయొచ్చు.

## నకిలీ డాక్యుమెంట్లతో మోసం

### 13వ డివిజన్ కాంగ్రెస్ కార్పొరేటర్ అరెస్ట్

హైదరాబాద్,జూన్144అక్షరం న్యూస్...

నకిలీ డాక్యుమెంట్ సృష్టించిన కేసులో 13వ డివిజన్ కార్పొరేటర్ నరేందర్ కుమార్(నందు)ను మీర్ పేట్ పోలీసులు అరెస్టు చేశారు. చంపాపేట్ కు చెందిన కృష్ణ అనే వ్యక్తికి కొంగర కలాన్ లో ఉన్నటువంటి భూమికి సంబంధించిన నకిలీ డాక్యుమెంట్లు చూపించి రూ. 5 కోట్లకు అగ్రిమెంట్ చేశాడు. అయితే రిజిస్ట్రేషన్ చేయించమని అడుగగా చేయించకపోవడంతో కృష్ణకు అనుమానం కలిగింది. ఆ భూమికి భూ యజమాని వివరాలు తెలుసుకుని సంప్రదించగా తమ భూమి ఎవరికీ అమ్మలేదని, ఎవరి వద్ద డబ్బు తీసుకోలేదని సదరు యజమాని చెప్పడంతో మోసపోయానని భావించిన కృష్ణ మీర్ పేట్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు. దాంతో పోలీసులు కేసు నమోదు చేసుకుని గురువారం రాత్రి కార్పొరేటర్ నరేందర్ కుమార్ ను అరెస్టు చేశారు. బిజెపి కార్పొరేటర్ గా గెలిచిన అతడు తర్వాత బిఆర్ఎస్ లో చేరాడు. ఆ తర్వాత గత పార్లమెంటు ఎన్నికలప్పుడు కాంగ్రెస్ పార్టీలో చేరాడు.

# జూలై6న బల్కంపేట ఎల్లమ్మ కళ్యాణోత్సవం

### భారీగా ఏర్పాట్లు చేస్తున్న ఆలయ అధికారులు

హైదరాబాద్,జూన్ 14అక్షరం న్యూస్...

బల్కంపేట ఎల్లమ్మ తల్లి కల్యాణం జూలై 9న వైభవంగా జరుగనుంది. వీటిని ఘనంగా నిర్వహించేందుకు ఆలయ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లను చేస్తున్నారు. జూలై 8న ఒగ్గు కళాకారులతో పుట్టమన్ను తెప్పించడంతో పాటు ఎస్ఆర్‌నగర్ వెంకటేశ్వర స్వామి ఆలయం నుంచి ఎదుర్కోళ్లు, (శాక్తేయముగా) నిర్వహిస్తూ ఎల్లమ్మ దేవాస్థానం వరకు ఊరేగింపుగా రావడంతో ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. 9న ఆలయానికి తూర్పు ముఖంగా ఏర్పాటు చేసిన రేకుల షెడ్డులో అమ్మవారి కల్యాణం నిర్వహిస్తారు. 10వ తేది 6 గంటలకు కల్యాణం వీక్షించేందుకు రాష్ట్ర నలు మూలల నుంచి వచ్చే భక్తులతో రథోత్సవ కార్యక్రమం ఉంటుంది. దీంతో ఉత్సవాలు ముగుస్తాయి. గత సంవత్సరం నిర్వహించిన కల్యాణానికి భక్తులకు ఎలాంటీ అసౌకర్యాం కలుగకుండా మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ నెల రోజుల ముందుగానే వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశాలు నిర్వహించి ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించేవారు.ఈ సారి మాత్రం కల్యాణ సమయం దగ్గర పడుతున్నా ఏర్పాట్లు, ఆలయ సుందరీకరణపై ఆలయ చైర్మన్, అధికారులు పెద్దగా దృష్టి సారించడం లేదని స్థానికులు వాపోతున్నారు. ఈవో నాగరాజు లాంగ్ లీవ్‌లో ఉండడం ఇన్‌చార్చి ఈవోగా బాధ్యతలు తీసుకున్న జ్యువెల్లరీ ఇన్‌స్పెక్షన్ అధికారి(జేవివో) అంజలి దేవి ఏర్పాట్లపై దృష్టి సారించాలని కోరుతున్నారు. గత సంవత్సరం అమ్మవారి కల్యాణం వీక్షించేందుకు అంచనాలకు మించి భక్తులు 10 లక్షల మంది విచ్చేశారు. ఈ సారి కూడా భక్తులు అధిక సంఖ్యలో విచ్చేయనున్న నేపథ్యంలో సౌకర్యాలపై అప్రమత్తం కావాల్సిన అవసరం ఉంది.



# పాలనపై దృష్టి సారించిన చంద్రబాబు

### 18న కేబినేట్‌లో పలు అంశాలపై చర్చ

### అసెంబ్లీ సమావేశాలను ఖరరారు చేసే యోచన

అమరావతి,జూన్ 14అక్షరం న్యూస్...

రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంతో ఇక పాలనను పట్టాలకు ఎక్కించేందుకు కసరత్తు చేస్తున్నారు. తొలిదశలో ఇచ్చిన హామీల మేరకు సిఎం నారా చంద్రబాబు నాయుడు పలు పథకాలకు సంతకాలు చేశారు. నాలుగోసారి ముఖ్యమంత్రిగా చంద్రబాబు బాధ్యతలు స్వీకరించగా, మంత్రివర్గాన్ని కూడా ఏర్పాటు చేశారు. ఈ క్రమంలోనే పలు కీలక నిర్ణయాలు తీసుకునే దిశగా ప్రభుత్వం ముందడుగు వేస్తోంది. ఈ నెల 18న మంత్రివర్గ సమావేశాన్ని ఏర్పాటు చేయనున్నట్లు తెలుస్తోంది. ఈ కేబినెట్ భేటీలో పలు కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉందని తెలుస్తోంది. ముఖ్యంగా ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలకు సంబంధించి మంత్రివర్గ సమావేశంలో చర్చించే అవకాశం ఉంది. అలాగే ఈ నెల 19న అసెంబ్లీ సమావేశాలు నిర్వహించేందుకు కూడా ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. ఇప్పటికే మంత్రులుగా పలువురు బాధ్యతలు స్వీకరించారు. వీరికి శుక్రవారం శాఖలను కేటాయించే అవకాశం ఉందని చెబుతున్నారు. ఇప్పటివరకు వస్తున్న సమాచారం ప్రకారం జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కు డిప్యూటీ సీఎంతోపాటు గ్రామీణాభివృద్ధి శాఖ బాధ్యతలు అప్పజెప్తారని చెబుతున్నారు. అలాగే నారా లోకేష్‌కు గతంలో మాదిరిగానే ఐటీతోపాటు అర్బన్ మంత్రిత్వ శాఖను కట్టబెట్టే అవకాశం ఉంది. మిగిలిన మంత్రులకు వారి సామర్థ్యాన్ని బట్టి శాఖలను చంద్రబాబు నాయుడు అప్పగిస్తారని చెబుతున్నారు. గురువారం సాయంత్రం నాటికి శాఖల కేటాయింపు పక్రియ పూర్తయ్యే అవకాశం ఉందని అనుకున్నారు. కానీ శాఖలను ప్రకటించలేదు. తెలుగుదేశం నేతృత్వంలోని కోటను రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన నేపథ్యంలో కొన్ని కీలక మార్పులు దశగా అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అమలు చేసిన పలు పథకాల పేర్లను మాచనన్నట్లు తెలుస్తోంది. పింఛన్ పథకానికి ఎన్టీఆర్ భరోసాగా పేరు మార్పు చేస్తూ శుక్రవారం ఆదేశాలు జారీ అయ్యాయి. వీటితోపాటు మిగిలిన పథకాలకు పేర్లు మార్చే అవకాశం ఉంది. గత ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలకు నాటి సీఎం జగన్, దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి పేర్లు ఎక్కువగా ఉన్నాయి. వీటి పేర్లను మార్చి ఎన్టీఆర్ తోపాటు ఇతర ముఖ్యమైన నాయకుల పేర్లు పెట్టే అవకాశం ఉంది. పింఛన్ పథకానికి వైఎస్సాఆర్ పేరును తొలగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అదే సమయంలో పెన్షన్ మొత్తాన్ని పెంచుతూ ఆదేశాలు కూడా జారీ అయ్యాయి. ఇప్పటికే పెన్షన్ పెంచుతూ సీఎం చంద్రబాబు నాయుడు సంతకాన్ని కూడా చేశారు. ఈ నేపథ్యంలోనే అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం రూ.3 వేలు ఉన్న పెన్షన్ రూ.4 వేలకు పెంచుతున్నారు. వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, నేతన్నలు, మత్స్యకారులు, కల్లు గీత కార్మికులు, డప్పు కళాకారులు, ఊఎ÷ం బాధితులు, హిజ్రాలకు ఇప్పటివరకు 3000 పెన్షన్ ఇస్తుండగా ఇకపై నాలుగు వేలు చెల్లించనున్నారు. దివ్యాంగులకు ప్రస్తుతం మూడు వేలు ఇస్తుండగా, ఇకపై ఆరు వేలు ఇవ్వనున్నారు. కుష్టు వ్యాధితో వైకల్యం సంభవించినవారికి ఆరువేలు చెల్లించనున్నారు. కిడ్నీ, కాలేయం, గుండె మార్పిడి చేసుకున్న వారికి, డయాలసిస్ స్టేజీకి ముందున్న కిడ్నీ వ్యాధిగ్రస్థులకు పదివేలు చెల్లించనున్నారు. మంచానికి పరిమితమైన వారికి రూ.15 వేలు వచ్చే నెల నుంచి అందించనున్నారు. ఎన్టీఆర్ హెల్త్ వర్సిటీగా మరోమారు పేరును మార్చనున్నారు.

# కృష్ణా జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

### కంటెయినర్‌ను ఢీకొన్న లారీ..ఆరుగురు దుర్మరణం

### క్షతగాత్రులకు మంత్రి కొల్లు రవీంద్ర పరామర్శ

### మృతుల కుటుంబాలకు 5లక్షల చొప్పన సాయం ప్రకటన



విజయవాడ,జూన్ 14అక్షరం న్యూస్...

కృష్ణా జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. శుక్రవారం తెల్లవారుజామున 5 గంటలకు కృత్తివెన్ను మండలం సీతనపల్లి వద్ద హైవేపై లారీ, కంటైనర్ ఢీకొన్నాయి. లారీ కృష్ణా జిల్లా బంటుమిల్లి వైపు, కంటైనర్ పుదుచ్చేరి నుంచి భీమవరం వైపు వెళుతుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ఘటనలో ఆరుగురు మృతి చెందారు. మృతుల్లో ఇరు వాహనాల డ్రైవర్లతో పాటు మరో నలుగురు ఉన్నారు. ఘటనాస్థలంలోనే ఐదుగురు చనిపోగా.. ఆస్పత్రికి తరలిస్తుండగా మరొకరు మృతిచెందారు. మృతులను కాకినాడ జిల్లా గొర్రిపూడి గ్రామానికి చెందిన గండి ధర్మవర ప్రసాద్ (27), అమలాపురానికి చెందిన పేసింగు కనకరాజు (34), కాట్రేనికోనకు చెందిన చింతా లోవరాజు (32), మాగపు సోమరాజు (30), ఎస్ యానాంకు చెందిన రేవు నాగభూషణం (26), తమిళనాడుకు చెందిన కంటైనర్ డ్రైవర్ అయ్యప్పన్ (42)గా గుర్తించారు. ప్రమాద సమయంలో కృష్ణా జిల్లా బంటుమిల్లి వైపు వెళ్తున్న లారీలో డ్రైవర్‌తో పాటు 10 మంది ప్రయాణికులున్నారు. కంటైనర్‌లో డ్రైవర్‌తో పాటు ఓ ప్రయాణికుడు ఉన్నారు. కర్రల లోడ్‌తో వెళ్తున్న ట్రాక్టర్‌ను తప్పించబోయి ప్రమాదం జరిగినట్లు సమాచారం. చేపలు పట్టేందుకు వెళ్తూ వీరంతా ప్రమాదానికి గురైనట్లు పోలీసులు వెల్లడించారు. మృతదేహాలను మచిలీపట్నం ఆసుపత్రికి తరలించారు. కారు డ్రైవర్ నిద్ర మత్తులో ఉన్నాడో లేదంటే మరో కారణమో కానీ జాతీయ రహదారిపై కంటైనర్‌ను ఢీకొట్టాడు. కృత్తివెన్ను మండలం సీతనపల్లి దగ్గర ఘటన చోటు చేసుకుంది. క్షతగాత్రులను మచిలీపట్నం ఆస్పత్రికి తరలించారు. మృతులంతా తాళ్లరేవు వాసులుగా గుర్తించడం జరిగింది.మచిలీపట్నం ప్రభుత్వ ఆసుపత్రిలో కృత్తివెన్ను రోడ్డు ప్రమాద క్షతగాత్రులను మంత్రి కొల్లు రవీంద్ర పరామర్శించారు. మృతుల కుటుంబాలకు ముందస్తుగా రూ.5లక్షలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. శుక్రవారం తెల్లవారుజామున కంటైనర్, మినీ వ్యాన్ ఢీకొని ఆరుగురు మృతి చెందగా.. నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. జిల్లా కలెక్టర్, ఎస్పీ, మాజీ ఎంపీ కొనకళ్ల నారాయణరావులతో కలిసి జిల్లా ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను మంత్రి కొల్లు రవీంద్ర పరామర్శించారు. సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు మృతులు ఒకొక్కరికి రూ.5లక్షలు చొప్పున మొత్తం రూ.30 లక్షలు ఎక్స్ గ్రేషియా అందిస్తామని కొల్లు రవీంద్ర వెల్లడించారు. ఎక్స్ గ్రేషియా మొత్తాన్ని ఈ రోజు సాయంత్రం లోపు అందజేస్తామని తెలిపారు. రోడ్డు ప్రమాదంలో ఆరుగురు మృతి చెందడం పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు అన్ని విధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఇటువంటి ప్రమాదాలు జరగకుండా అన్ని చర్యలు తీసుకుంటామని మంత్రి కొల్లు రవీంద్ర వెల్లడించారు.

# ఆంధ్రలో మంత్రులకు శాఖల కేటాయింపు









- **డిప్యూటి సిఎంగా పవన్ కళ్యాణ్**
- **పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలు**
- **నారాలో కేశ్‌కు ఐటి,ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్**
- **అచ్చన్నాయుడుకు వ్యవసాయ శాఖ**
- **పయ్యావుల కేశవ్‌కు ఆర్థిక శాఖ**
- **వంగలపూడి అనితకు హోంమంత్రిత్వ శాఖ**
- **నాదెండ్ల మనోహర్‌కు పౌరసరఫరాల శాఖ**
- **సత్యకుమార్‌కు వైద్యారోగ్య శాఖలు కేటాయింపు**

అమరావతి,జూన్14ఎఅక్షరం న్యూస్...

ఆంధ్రప్రదేశ్‌లో కొత్తగా కొలువైన మంత్రివర్గంలో చేరిన మంత్రులకు శాఖల కేటాయింపు జరిగింది. దీంతో ఎవరికి ఏయే శాఖలు అనేదానిపై ఇంతవరకూ నెలకొన్న ఉత్కంఠకు ఎట్టకేలకు తెరపడింది. శుక్రవారం మధ్యహ్నం మంత్రులకు శాఖలు కేటాయిస్తూ సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఇందులో జనసేన అధినేత పవన్ కల్యాణ్, యంగ్ లీడర్ నారా లోకేష్‌లకు కీలక శాఖలు ఇవ్వడం జరిగింది. అంతేకాదు.. యంగ్ మినిస్టర్లకు కీలక బాధ్యతలే చంద్రబాబు అప్పగించారు. ఇక హోం మంత్రి ఎవరవుతారనే దానిపై చంద్రబాబు పెద్ద ట్విస్టే ఇచ్చారు. ఎవరూ ఊహించని రీతిలో మహిళ, అందులోనూ ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన వంగలపూడి అనితకు కేటాయించడం విశేషమని చెప్పుకోవచ్చు. అనుకున్నట్లుగానే పవన్ కళ్యాణ్‌కు డిప్యూటి సిఎంతో పాటు గ్రామీణాభివృద్ధిని కేటాయించారు. జనసేనలో మరో నేత నాదెళ్ల మనోహర్‌కు పౌరసరఫరాల శాఖ కేటాయించారు. వైకాపా ప్రభుత్వంలోనూ మహిళకే హోంశాఖ కేటాయించారు. దీనినే చంద్రబాబు కూడా కొనసాగించారు. మంత్రుల శాఖలు ఇలా ఉన్నాయి.

నారా చంద్రబాబు : ముఖ్యమంత్రి, లా అండ్ ఆర్డర్పవన్ కల్యాణ్ : డిప్యూటీ సీఎం, పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, అటవీ, పర్యావరణం, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖలునారా లోకేష్ : మానవ వనరులు అభివృద్ధి, ఐటీ ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్ శాఖలుఅచ్చెన్నాయుడు : వ్యవసాయశాఖనాదెండ్ల మనోహర్ : ఆహారం, పౌరసరఫరాల శాఖవంగలపూడి అనిత : హోం మంత్రిత్వ శాఖపొంగూరు నారాయణ : పురపాలకశాఖ, పట్టణాభివృద్ధిసత్యకుమార్ యాదవ్ : ఆరోగ్యశాఖనిమ్మల రామానాయుడు : నీటిపారుదల శాఖమహ్మద్ ఫరూఖ్ : న్యాయశాఖ, మైనారిటీ సంక్షేమంఆనం రామనారాయణరెడ్డి : దేవాదాయ శాఖపయ్యావుల కేశవ్ : ఆర్థిక శాఖఅనగాని సత్యప్రసాద్ : రెవెన్యూ శాఖ

కొలుసు పార్ధసారథి: హౌసింగ్,డోలా బాలవీరాంజనేయస్వామి: సాంఘిక సంక్షేమ శాఖగొట్టిపాటి రవికుమార్ : విద్యుత్ శాఖకందుల దుర్గేష్ : పర్యాటకం, సాంస్కృతిక శాఖలుగుమ్మడి సంధ్యారాణి : స్త్రీ, శిశు సంక్షేమం, గిరిజన సంక్షేమ శాఖలు

బీసీ జనార్ధన్ : రహదారులు, భవనాల శాఖలుటీజీ భరత్: పరిశ్రమల శాఖ

ఎస్.సవిత : బీసీ సంక్షేమం, హ్యాండ్లూమ్ అండ్ టెక్స్‌టైల్స్ శాఖలువాసంశెట్టి సుభాష్ : కార్మిక, ఇన్సూరెన్స్ మెడికల్ సర్వీసెస్‌కొండపల్లి శ్రీనివాస్ : చిన్నతరహా పరిశ్రమలు, సెర్ప్, ఎన్‌ఆర్‌ఐ ఎంపర్‌పమెంట్ శాఖలుమండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి: రవాణా, యువజన, క్రీడా శాఖలు.



# బిభవ్ కుమార్‌కు బెయిల్‌పై నోటీసులు

న్యూఢిల్లీ,జూన్ 14అక్షరం న్యూస్...

ఆప్ రాజ్యసభ ఎంపీ స్వాతి మలివాల్‌పై దాడి చేసిన కేసులో అరెస్టయిన ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ సహాయకుడు బిభవ్ కుమార్ బెయిల్ పిటిషన్‌పై తమ వైఖరిని కోరుతూ ఢిల్లీ హైకోర్టు శుక్రవారం పోలీసులకు నోటీసులు జారీ చేసింది. స్టేటస్ రిపోర్టు దాఖలు చేయాలని జస్టిస్ అమిత్ శర్మతో కూడిన వెకేషన్ బెంచ్ ఢిల్లీ పోలీసులను కోరింది. ఈ కేసును జులై 1న విచారణకు కోర్టు లిస్ట్ చేసింది. ఈ కేసులో రెగ్యులర్ బెయిల్ కోసం బిభవ్ కుమార్ జూన్ 12న ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించిన తర్వాత ఇలా జరిగింది. ప్రస్తుతం జ్యుడీషియల్ కస్టడీలో ఉన్న బిభవ్ కుమార్‌కు జూన్ 7న ఢిల్లీ కోర్టు బెయిల్ నిరాకరించింది. అతనిపై ఆరోపణలు 'తీవ్రమైనవి' అని కోర్టు పేర్కొంది, పైగా అతను సాక్షులను ప్రభావితం చేయగలడనే భయం కూడా ఉందని పేర్కొంది.

## పోలీసులకు చిక్కిన ఆన్‌లైన్ వ్యభిచార ముఠా

- **పార్క్ మోటల్‌పై దాడిచేసి పట్టివేత**

హైదరాబాద్,జూన్ 14అక్షరం న్యూస్...

హైటెక్ వ్యభిచార ముఠాను పోలీసులు పట్టుకున్నారు. నిందితుడు ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా ముందుగా కస్టమర్‌లను సంప్రదించడం జరుగుతుంది. అనంతరం కస్టమర్‌ల డేటా బేస్‌ను తయారుచేసి.. వారు కోరుకున్న ప్రదేశంలో మహిళలు వారిని కలుసుకునేలా ఏర్పాటు చేస్తారు. కస్టమర్‌కు అనుకూలంగా ఉన్న లాడ్జ్‌ను బుక్ చేస్తారు. ఓ మహిళ కస్టమర్‌లతో లావాదేవీలు జరుపుతున్నట్టు పోలీసులు గుర్తించారు. అనేక మారు పేర్లతో సదరు మహిళ కస్టమర్లను ఆకర్షిస్తోందని తెలుసుకున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు పంజాగుట్ట పీఎస్ పరిధిలోని పార్క్ హోటల్‌లోని ఓ గదిపై దాడి చేసి బాధితురాలితోపాటు నిందితుడు కీర్తితేజను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. బాధితులు నివాసముంటున్న వివిధ ప్రదేశాలపై దాడి చేసి, పైన పేర్కొన్న ప్రధాన నిర్వాహకులు.. సబ్-ఆర్గనైజర్లను అరెస్టు చేశారు. వారి నుంచి రూ. 89,500 నగదు, రెండు కార్లు, రెండు బైక్స్, 18 సెల్‌ఫోన్లు, రెండు ల్యాప్‌టాప్‌లు, వివిధ బ్యాంకుల డెబిట్/క్రెడిట్ కార్డ్‌లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

## కాంగ్రెస్ హామీలు నీటిమూటలు

- **మాజీ మంత్రి హరీష్ రావు విమర్శలు**

హైదరాబాద్,జూన్14అక్షరం న్యూస్...

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నీటి మూటలను తలపిస్తున్నాయని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు అన్నారు. అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే హామీలు అమలు చేస్తామని బాండ్ పేపర్ల మీద రాసిచ్చిన కాంగ్రెస్ పార్టీ, 191 రోజులు గడిచినా ఆచరణలో మాత్రం విఫలమైందని విమర్శించారు. పక్క రాష్ట్రం ఏపీలో అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి అన్ని రకాల పింఛన్లు పెంచితే, ఒడిశా ముఖ్యమంత్రి వరి కనీస మద్దతు ధర క్వింటల్‌కు రూ. 3100 చేస్తూ నిర్ణయం తీసుకున్నారని హరీశ్‌రావు తెలిపారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరవాలని హితవుపలికారు. ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పినట్లుగా వృద్ధులు, వితంతువుల పింఛన్లు రూ.4 వేలు, దివ్యాంగులకు 6 వేలు పెంచుతూ తక్షణమే నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. 10 శాతం మాత్రమే పండించే సన్న వడ్లకు రూ. 500 బోనస్ ఇస్తామని చేతులు దులుపుకున్న కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలో చెప్పినట్లుగా అన్ని రకాల వడ్లకు బోనస్ ఇస్తామని ప్రకటించాలని బీఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేశారు. ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన ఆరు గ్యారెంటీలు, 13 హామీలను అమలు చేయాలన్నారు.

## ఆధార్ అప్‌డేట్‌కు మరో మూడు నెలల గడువు

**గడువును పొడిగించిన ఉడాయ్**

హైదరాబాద్,జూన్14అక్షరం న్యూస్...

ఆధార్‌ను వినియోగదారులు ఉచితంగా అప్‌డేట్ చేసుకోవడానికి గడువును మరో మూడు నెలల వరకూ పొడిగిస్తున్నట్లు యూనిక్ ఐడెంటిఫికేషన్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఉడాయ్) ప్రకటించింది. గతంలో ఇచ్చిన గడువు శుక్రవారం నాటికి ముగియడంతో ఈ తుది తేదీని మరో 3 నెలలు పొడిగిస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ విషయాన్ని ఉడాయ్ తన అధికారిక వెబ్‌సైట్‌లో ప్రకటించింది. పెరిగిన గడువు ప్రకారం దేశంలోని ప్రజలు తమ ఆధార్ కార్డులోని వివరాలను 14 సెప్టెంబరు 2024 వరకూ ఉచితంగా అప్‌డేట్ చేసుకోవచ్చు.ఆధార్ గుర్తింపు కార్డుల్లో చాలా ముఖ్యమైన డాక్యుమెంట్ కావడంతో బ్యాంకు ఖాతా ప్రారంభించడం దగ్గర నుండి వృద్ధాప్య పింఛను వంటి ప్రభుత్వ సంక్షేమ పథకాలకు లబ్ధిదారుడిగా గుర్తించేంత వరకూ ఉపయోగపడుతోంది. అలాగ్ బస్ టిక్కెట్ బుకింగ్ నుండి ఎయిర్ బస్ టిక్కెట్ వరకూ, పాఠశాలల్లో అడ్మిషన్ల నుండి పెద్ద పెద్ద కంపెనీల్లో ఉద్యోగంలో చేరేంత వరకూ ఆధార్ కీలకంగా మారింది. జననం నుండి మరణం వరకూ ప్రతీ దశలోనూ, ప్రతి విషయానికీ ఆధార్ ఎంతో ఉపయోగకరంగా ఉంటోంది. ఒక విధంగా చెప్పాలంటే ఆధార్ కార్డు అనేది ఒక వ్యక్తికి జాతక చక్రంగా మారింది. దీనిలో ఆ వ్యక్తి పేరు, జండర్, చిరునామా, వయస్సు, ఐరిష్, బయోమెట్రిక్ సమాచారం పూర్తిగా నిక్షిప్తమై ఉంది. ఆధార్‌కు ఉన్న ప్రాముఖ్యత కారణంగా, దానిని ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేసుకోవడం ఎంతో ముఖ్యం. వ్యక్తిగత వివరాలను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేసుకోకపోతే సదరు వ్యక్తి జాతకమే

మారిపోయే ప్రమాదం ఉంది. ప్రభుత్వం నుండి ప్రైవేటు సంస్థల వరకూ ఎటువంటి ప్రయోజనం పొందాలన్నా ఆధార్ అవసరం. అలాగే ఆధార్ అప్‌డేట్ కూడా అందే అవసరం. ఆధార్ కార్డు తీసుకొని 10 సంవత్సరాలు దాటి ఉంటే అలాంటి వ్యక్తులంతా వీలైనంత త్వరగా వివరాలను అప్‌డేట్ చేయాలని పౌరులందరికీ ఉడాయ్ సూచించింది. వివరాలను నవీకరించడానికి అసరమైన డాక్యుమెంట్లను అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. ఆధార్ ఉచితంగా అప్‌డేట్ చేసే సదుపాయం ఆన్‌లైన్‌లో మాత్రమే అందుబాటులో ఉంది. ఒకవేళ ఆధార్ కేంద్రానికి వెళ్ళి వివరాలను నవీకరించుకోవాలంటే అందుకు కొంత ఫీజు చెల్లించాల్సి ఉంటుంది.

## గొర్రెల పంపిణీ స్కామ్‌పై ఈడీ దూకుడు

**ఇప్పటికే ఆరుగురు అధికారులు అరెస్టు**

హైదరాబాద్,జూన్14(అక్షరం న్యూస్...

గొర్రెల పంపిణీ స్కామ్‌పై ఈడీ దూకుడు పెంచింది. ఇప్పటికే ఈ కేసులో ఆరుగురు అధికారులు అరెస్టు అయ్యారు. ఇప్పుడు ఈడీ జోక్యంతో ఇంకా ఎలాంటి పరిణామాలు జరుగుతాయో అన్న ఆసక్తి నెలకొంది. ఈడీ కేసు నమోదు చేసి 24 గంటలు కాకముందే తెలంగాణలోకి ఎంట్రీ ఇచ్చారు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు. గొర్రెల పంపిణీ స్కామ్‌లో కేంద్రంగా మారిన పశుసంవర్ధక శాఖ కార్యాలయానికి చేరుకున్నారు. ఇప్పటికే ఆ శాఖ అధికారులకు లేఖ రాసిన ఈడీ అధికారులు... పలు వివరాలు సేకరించే పనిలో ఉన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే గొర్రెల పంపిణీలో అక్రమాలు జరిగినట్టు తేల్చింది. అవినీతి నిరోధక శాఖను రంగప్రవేశంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది. వెయ్యికోట్లకుపైగా అవినీతి జరిగినట్టు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఏసీబీ అధికారులు కేసు నమోదు చేసి ఆరుగురు అధికారులను అరెస్టు చేశారు. ఏసీబీ దర్యాప్తు ఆధారంగా ఇందులో మనీలాండరింగ్ జరిగినట్టు నిర్ధారించుకున్న తర్వాత ఈడీ జోక్యం చేసుకొని కేసు నమోదు చేసింది. దీంతో ఇది ఎవరి మెడకు చుట్టుకుంటుందా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

# అనుకున్నట్టుగానే పవన్ కళ్యాణ్ డిప్యూటి సిఎం

**పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, అటవీ శాఖలు**

అమరావతి,జూన్14 అక్షరం న్యూస్...

అనుకున్నట్లుగానే పవన్ కళ్యాణ్ డిప్యూటి సిఎంగా తను కోరుకున్న పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, అటవీ, పర్యావరణం, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖలను సాధించారు.

ఇటీవల ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సమక్షంలో నూతనంగా ఎన్నుకోబడిన కూటమి ఎమ్మెల్యేలు మంత్రులుగా ప్రమాణం స్వీకారం చేసిన విషయం తెలిసిందే. ఏయే శాఖకు ఎవరెవరు మంత్రి అనే విషయాన్ని శుక్రవారం వరకు ప్రకటించలేదు. ప్రమాణ స్వీకారం అనంతరం చంద్రబాబు తిరుపతిలో తన మొక్కులు తీర్చుకుని, గురువారం సాయంత్రం అధికారికంగా బాధ్యతలు చేపట్టారు. బాధ్యతలు చేపట్టిన మరుసటి రోజు అంటే శుక్రవారం.. కేబినెట్ మినిస్టర్స్ జాబితాను విడుదల చేశారు. ఈ జాబితాలో పవర్ స్టార్, జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌కు డిప్యూటీ సీఎంతో పాటు పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, అటవీ, పర్యావరణం, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖలను కేటాయించారు. వాస్తవానికి పవన్ కళ్యాణ్ డిప్యూటీ సీఎం అనే విషయాన్ని చంద్రబాబు ప్రకటించక ముందే కేంద్ర మంత్రి అమిత్ షా, మెగాస్టార్ చిరంజీవి సోషల్ మీడియా ఎక్స్ ద్వారా ప్రకటించారు. డిప్యూటీ సీఎంతో పాటు హోమ్ మినిస్టర్ కూడా పవన్ కళ్యాణెళి అనేలా సోషల్ మీడియాలో భారీ స్థాయిలో ప్రచారం జరిగినా.. ఫైనల్‌గా పవన్ కళ్యాణ్‌కు పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, అటవీ, పర్యావరణం, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖల మంత్రిగా నియమిస్తూ అధికారికంగా విడుదల చేసిన జాబితాలో ప్రకటించారు. పవన్ కళ్యాణ్‌కు కూడా ఈ శాఖలపై ఆసక్తి ఉన్నట్లుగా కూడా వార్తలు వైరల్ అయ్యాయి. ఇక ఈ ప్రకటనతో ఫ్యాన్స్, జనసేన కార్యకర్తలు, అభిమానులు సోషల్ మీడియా వేదికగా ఆనందం వ్యక్తం చేస్తున్నారు.



## కువైట్‌లో మరణించిన వారి మృతదేహాలు తరలింపు

**కేరళకు చేరుకున్న 45మంది భౌతిక కాయాలు**

కొచ్చి,జూన్14అక్షరం న్యూస్...

కువైట్‌లోని అల్ మంగాఫ్‌లో బుధవారం జరిగిన ఘోర అగ్ని ప్రమాదంలో 49 మంది కార్మికులు మరణించిన సంగతి తెలిసిందే. వారిలో 45 మందిని భారతీయులుగా గుర్తించారు. ఇప్పుడు ఆ మృతదేహాలను వాయుసేన విమానంలో కేరళలోని కొచ్చి అంతర్జాతీయ విమానాశ్రయానికి తీసుకువచ్చారు. శుక్రవారం ఉదయం ఆ విమానం భారత్‌కు చేరుకుంటుందన్న సమాచారంతో బాధిత కుటుంబాలు ఎయిర్‌పోర్టుకు వచ్చాయి. దాంతో ఆ ప్రాంతమంతా ఉద్విగ్నంగా మారిపోయింది. అలాగే కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్, కేంద్రమంత్రి సురేశ్ గోపి, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు కే సురేంద్రన్‌తో పాటు పలువురు విమానాశ్రయంలో ఉన్నారు. మృతదేహాలను తరలించేందుకు భారత వాయుసేన గురువారం రాత్రి ఓ విమానాన్ని కువైట్ చేరుకొంది. ఈ ఘటనపై సమాచారం అందుకున్న ప్రభుత్వం.. అక్కడి పరిస్థితుల్ని పర్యవేక్షించేందుకు, మృతదేహాలను సాధ్యమైనంత త్వరగా స్వదేశానికి తీసుకువచ్చేందుకు కేంద్రమంత్రి కీర్తివర్ధన్‌ను అక్కడకు పంపింది. మృతుల్లో 23 మంది కేరళవాసులు కాగా.. ఏడుగురు తమిళనాడుకు చెందిన వారు ఉన్నారు. ఏపీకి చెందినవారు ముగ్గురు. ఒక కర్ణాటక వ్యక్తి ఉన్నారు. మిగిలిన వారు ఉత్తరాది రాష్ట్రాలకు చెందిన వ్యక్తులు. దాంతో కొచ్చి తర్వాత ఈ విమానం ఢిల్లీకి వెళ్లనుంది.

## తెలంగాణను రోల్‌మాడల్‌గా నిలబెడతాం: కోమటిరెడ్డి

నల్లగొండ,జూన్14అక్షరం న్యూస్...

):రాబోయే నాలుగున్నరేళ్లలో తెలంగాణను దేశానికి రోల్ మోడల్ గా తీర్చిదిద్దుతామని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. మూడు -నాలుగేళ్లలో మూసీ నదిని సుందరీకరిస్తామని చెప్పుకొచ్చారు. వచ్చే మూడేళ్లలో విద్యావ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పులు తెస్తామని స్పష్టం చేశారు. నల్లగొండ జిల్లా బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు పంప్ హౌస్, ప్రాజెక్టు రిజర్వాయర్ లను మంత్రి కోమటిరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రగతి భవన్, ఫామ్ హౌస్ కే పరిమితమైన మాజీ సీఎం కేసీఆర్ చదువు గురించి ఏనాడూ పట్టించుకోలేదని మండిపడ్డారు. విద్యారంగంపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేకమైన దృష్టి పెట్టి?ందని .. పాఠశాలల నుండి విశ్వవిద్యాలయం వరకు విద్యావ్యవస్థను పటిష్ట పరచడమే ప్రభుత్వం ముందున్న ధ్యేయమని చెప్పుకొచ్చారు. తెలంగాణ ఏర్పడి పదే÷-ళ్లైనా అసలైన రాష్ట్రం డిసెంబర్ 3 న వచ్చిందని మంత్రి కోమటిరెడ్డి తెలిపారు.

## పక్క రాష్ట్రాన్ని చూసి రేవంత్ నేర్చుకోవాలి

**బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి**

హైదరాబాద్,జూన్14(అక్షరం న్యూస్...

సీఎం రేవంత్‌రెడ్డి పక్క రాష్ట్రాన్ని చూసి నేర్చుకోవాలని బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలైనా హామీలు అమలు చేయడం లేదని మండిపడ్డారు. ప్రభుత్వం, ముఖ్యమంత్రికి మూడు రోజుల క్రితం లేఖ రాశానని తెలిపారు. మహేశ్వర్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ 'ఏపీలో చంద్రబాబు అధికారంలోకి వచ్చిన కొన్ని గంటల్లోనే వృద్ధాప్య పెన్షన్లను 2 వేల నుంచి 4 వేలు పెంచుతూ సంతకం పెట్టారు. తెలంగాణలో వృద్ధాప్య పెన్షన్లు 4 వేలు చేస్తానని రేవంత్ అన్నారు. ప్రభుత్వం ఏర్పడి 6 నెలలు అయింది. సర్కార్ బడుల్లో ఫస్ట్ క్లాస్ నుంచి టెన్త్ వరకు పంపిణీ చేసే పుస్తకాలు విద్యార్థులకు ఇచ్చి మళ్లీ తీసుకున్నారు. రాష్ట్ర ఖజానాపై మరో భారం పడుతుంది. వ్యక్తిగత కారణాలతో ప్రజా ధనాన్ని వృథా చేస్తే ఊరుకోం. అధికారుల నిర్లక్ష్యం వల్ల కేసీఆర్ బొమ్మ పుస్తకాలపై వచ్చి ఉండొచ్చు, వారి పై చర్యలు తీసుకోవాలి. కానీ ఇచ్చిన పుస్తకాలు తీసుకోవద్దు. పుస్తకాలపై జాతీయ గీతం ఉందని తెలిసింది దాన్ని తీసేయడం మంచి పద్ధతి కాదు. ఏపీలో గత ముఖ్యమంత్రి బొమ్మ ఉన్న పుస్తకాలు పిల్లలకు ఇచ్చారు. అధ్యక్షుడి మార్పుపై బీజేపీ నిర్ణయం తీసుకుంటుంది. ప్రజలు బీఆర్ఎస్,కాంగ్రెస్ అవినీతిని చూశారు. ప్రజలు మా వైపు ఉన్నారు. ఏ స్కాం జరిగిన దానిపైన విచారణ జరుగుతుందని తెలిపారు.

## ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టాల్సిందే

**ఖజానా లోటు పూడ్చేందుకు కసరత్తు తప్పదు**

**ఆర్థికమంత్రి పయ్యావులు కేశవ్**



అమరావతి,జూన్14(అక్షరం న్యూస్...

ఎపి ఆర్థిక వ్యవస్థ పూర్తిగా చిన్నాభిన్నం అయ్యిందని, ఆస్తులు, అప్పులు చూసి ముందుకు వెళ్లాల్సిన అసవరం ఉందని ఆర్థికమంత్రి పయ్యావులు కేశవ్ అన్నారు. ఇందుకోసం అధినేత చంద్రబాబుతో కలసి నడుస్తానని అన్నారు. ఇకపోతే రాష్ట్ర ఖజానా ఎంత ఉందో తాము ఇంకా చూడాల్సి ఉందన్నారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో నిధుల మళ్లింపు, భవిష్యత్ ఆదాయం తాకట్టు వంటి అనేక అవకతవకలు జరిగాయని పయ్యావుల కేశవ్ అన్నారు. కాగ్ కూడా ఈ మేరకు నివేదిక ఇచ్చిందని, సంక్షేమానికి సమపాళ్లలో ప్రాధాన్యత ఇస్తామని ఆయన పేర్కొన్నారు. సంపద సృష్టి పేరుతో పన్నులు వేసేది లేదని స్పష్టం చేశారు. చంద్రబాబు బ్రాండ్‌తో పరిశ్రమలు, ఐటీ కంపెనీలను ఏపీకి తీసుకువస్తామని పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. ఇకపోతే ఏపీలో తప్పనిసరిగా ప్రతిపక్షం ఉండాలని కోరుకుంటున్నట్టు ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. ఎందుకంటే వైఎస్సార్సీపీ అధినేత జగన్ రెడ్డి ప్రతిపక్ష నేతగా అసెంబ్లీకి వచ్చి ప్రజల తరఫున మాట్లాడాలని తాను కోరుకుంటున్నట్టు వ్యాఖ్యానించారు. శాసనసభకు జగన్ రావాలని కోరుకుంటున్నానని, గతంలో చంద్రబాబు మొదటిసారి సీఎం అయినప్పుడు నాడు ప్రతిపక్ష నేతగా ఉన్న దివంగత నేత పీజేఆర్‌ను ఇంటికి వెళ్లి కలిశారని మంత్రి గుర్తుచేశారు. రాష్ట్రంలో ప్రతిపక్షం ఉండాలని ఆవశ్యకత ఉందని ఆయన పేర్కొన్నారు.చంద్రబాబు ఒత్తిడిలో ఉన్నప్పుడే ఆయనలో నిజమైన స్ఫూర్తి బయటకు వస్తుందని కేశవ్ అన్నారు. దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి సీఎంగా ఉన్నప్పుడు ప్రతిపక్షం మొత్తాన్ని సస్పెండ్ చేసి చంద్రబాబు ఒక్కరినే అసెంబ్లీలో ఉంచారని ఆయన గుర్తుచేశారు. అప్పుడే చంద్రబాబులో ఉన్న ఫైటింగ్ స్పిరిట్ బయటకు వచ్చిందని చెప్పుకొచ్చారు.

## నూతన పాలసీతో నాసిరకం మద్యం అరికడతాం

**గంజాయి రవాణా పూర్తిగా అరికట్టే చర్యలు**

**మంత్రి కొల్లు రవీంద్ర వెల్లడి**

అమరావతి,జూన్14అక్షరం న్యూస్...

యువతను మత్తులో పెట్టి, గంజాయికి బానిసలుగా వైసీపీ నేతలు మార్చారని ఎక్సైజ్, మైనింగ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. అడ్డమైన బ్రాండ్లతో జగన్ అడ్డంగా సంపాదించాడని అన్నారు. ఏపీలో నూతన మద్యం పాలసీతో నాసిరకం మద్యం లేకుండా చేస్తామని అన్నారు. గంజాయి రవాణా పూర్తిగా అరికట్టే చర్యలు త్వరలో చేపడతామని అన్నారు. తన మీద నమ్మకం ఉంచి రెండు కీలక శాఖలు అప్పగించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబుకు కొల్లు కృతజ్ఞతలు తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వంలో మద్యం, ఇసుక మాఫియా దోచుకున్నాయని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికార వ్యవస్థలను కూడా పూర్తిగా నిర్వీర్యం చేశారని మండిపడ్డారు. డిస్టిలరీలు,మద్యం కంపెనీలు మొత్తం వైసీపీ నేతలకే ఇచ్చారని చెప్పారు. నాసిరకం మద్యంతో పేదల జీవితాలతో వైసీపీ నేతలు అడుకున్నారని ధ్వజమెత్తారు. గంజాయిని కూడా విచ్చల విడిగా రవాణా చేయించారని విమర్శించారు. ఇసుక నిలిపివేసి నిర్మాణ రంగాన్ని నాశనం చేశారని దుయ్యబట్టారు. లక్షల మంది కార్మికులు పొట్ట కొట్టారని ఫైర్ అయ్యారు. ఇసుక దోపిడీతో కోట్లు దోచుకుని ప్రజలకు కన్నీళ్లు మిగిల్చారని విమర్శించారు. వారి అవినీతి, అక్రమాలు, సహకరించిన అధికారులపై విచారణ చేయించి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ప్రజలకు పూర్తిగా అందుబాటులో ఉండే విధంగా ఇసుక పాలసీ ఉంటుందని స్పష్టం చేశారు. చంద్రబాబు సారథ్యంలో సుపారిపాలనతో రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.

## ఇచ్చన మాట ప్రకారం పెన్షన్ పెంచిన బాబు

**అభివృద్ధిపైనా సిఎం చంద్రబాబు దృష్టి**

**జగన్ అక్రమాలపై విచారణ జరపాల్సిందే: బుచ్చయ్య చౌదరి**

రాజమహేంద్రవరం,జూన్14 అక్షరం న్యూస్...

ఇచ్చిన మాట ప్రకారం పింఛన్ సాయాన్ని రూ.3వేల నుంచి రూ.4వేలకు సీఎం చంద్రబాబు పెంచారని తెదేపా ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి అన్నారు. సంక్షేమంపైనే కాకుండా అభివృద్ధి పైనా తమ ప్రభుత్వం దృష్టి పెడుతోందని చెప్పారు. అన్న క్యాంటీన్లను కూడా తెరిపిస్తున్నామన్నారు. రాజమహేంద్రవరంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. తప్పులు చేసిన అధికారులను విడిచిపెట్టబోమని, చట్టప్రకారం చర్యలుంటాయని బుచ్చయ్య చౌదరి హెచ్చరించారు. రాష్ట్రంలో గంజాయి నిర్మూలనకు పటిష్ఠ చర్యలు తీసుకుంటామన్నారు. గత ప్రభుత్వంలో అధికారులు కనీసం ప్రొటోకాల్ పాటించలేదు.. ప్రతిపక్షానికి ఇవ్వాల్సిన మర్యాద కూడా ఇవ్వలేదన్నారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో జరిగిన భూ అక్రమాలపై విచారణ చేయిస్తామని తెలిపారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ సీఎంజగన్మోహన్ రెడ్డిగోరంట్ల బుచ్చయ్య చౌదరి ఫైర్ అయ్యారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన రాజమండ్రిలో మీడియాతో మాట్లాడుతూ.. ఒక్క ఛాన్స్ అంటూ వచ్చిన జగన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని నాశనం చేశారని, నవరత్నాల పేరుతో ప్రజలను మోసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్మోహన్ రెడ్డి చర్యలతో తెలుగు జాతి తీవ్రంగా నష్టపోయిందని, ఇప్పుడు రాష్ట్రాన్ని బాగుచేయాల్సిన అవసరం ఉందని గోరంట్ల బుచ్చయ్య చౌదరి అభిప్రాయపడ్డారు. ఆ బాధ్యత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీసుకున్నారని అన్నారు. సీఎంగా బాధ్యతలు తీసుకుంటూనే చంద్రబాబు పనులు ప్రారభించారని, ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు పలు కీలక÷ళ్లైపై సంతకాలు చేశారని, భారీగా ఉద్యోగాల భర్తీకి పనులు ప్రారంభించారని బుచ్చయ్య చౌదరి వ్యాఖ్యానించారు. 40ఏళ్ల తన అనుభవానికి మంత్రి పదవి వస్తుందని ఆశించానని.. అయినా మంత్రి పదవి రాలేదని తనకు అసంతృప్తి లేదని బుచ్చయ్యచౌదరి అన్నారు. సీఎం చంద్రబాబు మాటతప్పలేదు.. మడమ తిప్పలేదని.. తొలి సంతకంతోనే ఎన్నికల హామీలు నెరవేర్చారని, జగన్ సహా దోపిడీ చేసిన అధికారులను శిక్షించాలని బుచ్చయ్య చౌదరి కోరారు.

## విద్యార్థులు, యువతకు అవకాశాలు

**అవసరమైన మేరకు స్కిల్ శిక్షణ**

**విద్యార్థులతో చంద్రబాబు**

అమరావతి,జూన్14 అక్షరం న్యూస్...

మన విద్యార్థులు, యువత కోసం ప్రపంచవ్యాప్తంగా ఉన్న అవకాశాలను అన్వేషించాలని భావిస్తున్నాం. ఇంట్లో ఉంటూ పనిచేసుకునే రిమోట్ ఉద్యోగాలు అందుబాటులో ఉంటే చదువుకుంటూనే పనిచేసుకునే వీలుంటుంది. దీనికోసం మండల కేంద్రాలు, పట్టణాల్లో కొన్ని రిమోట్ వర్క్‌స్టేషన్లు ఏర్పాటు చేయాలనుకుంటున్నాం. ఇంట్లో.. లేదా అక్కడికి వెళ్లి పనిచేసుకోవచ్చు. ఉద్యోగావకాశాలు పెంచడమే మా మొదటి లక్ష్యం అని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు. నైపుణ్యగణన దస్త్రంపై సంతకం చేసిన తర్వాత ఆయన... తద్వారా లబ్ధిపొందే విద్యార్థులు, యువతతో కాసేపు ముచ్చటించారు. అందరికీ ఐటీ అంటే ఆసక్తి ఉండదు. హోటల్ మేనేజ్‌మెంట్, ఫిల్మ్ మేకింగ్ వంటి ఇతర రంగాల్లోనూ అవకాశాలు అందుకునేలా యువతను ప్రోత్సహించాలని కొందరు కోరారు. ఇది చాలా మంచి ఆలోచన. ఉదాహరణకు పవన్‌కల్యాణ్‌కు ఆయన అన్నయ్య చిరంజీవి కొంత నటన నేర్పించారు. దాన్ని అందిపుచ్చుకుని ఆయన స్వయంకృషితో పైకి ఎదిగారు. అందరికీ అలాంటి ఆసరా లభించదు. ప్రభుత్వంగా మేము ఆ బాధ్యత తీసుకుంటాం. అవకాశాలు బాగుండే రంగంలో నైపుణ్యశిక్షణ ఇప్పిస్తాం. విదేశాల్లో నర్సు ఉద్యోగాలకు డిమాండు ఉంది. అలాంటి రంగాల్లో ప్రోత్సహిస్తాం అని సిఎం అన్నారు. యువత స్టార్టప్‌లు పెట్టుకోవడానికి ప్రభుత్వం సాయం చేయాలన్నారు. యువతకు సరైన శిక్షణ, చేయూత లభించకపోవడం వల్లే స్టార్టప్‌లు విఫలమయ్యాయి. ఈ సమస్యల్ని అధిగమించేలా ప్రణాళిక రూపొందించి సాయం అందిస్తాం. నాణ్యమైన విద్య లభించేలా రాష్ట్రమంతటా ఇంజినీరింగ్ కళాశాలలు పెంచాం. దాన్ని అందిపుచ్చుకుని మనవాళ్లు ప్రపంచమంతటా విస్తరించారు. తెదేపా ప్రభుత్వం వల్ల వారికి మంచి జరిగిందని భావించి సొంత డబ్బులు పెట్టుకుని ఏపీకి వచ్చి ఓట్లు వేశారు. దాన్ని నేను ఎప్పటికీ మరిచిపోనని చంద్రబాబు అన్నారు.

ఎపి టిడిపి కొత్త అధ్యక్షుడిగా పల్లా

## చంద్రబాబును కలిసి కృతజ్ఞతలు తెలిపిన శ్రీనివాసరావు



అమరావతి,జూన్14అక్షరం న్యూస్...

ఆంధ్రప్రదేశ్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా పల్లా శ్రీనివాసరావును నియమించారు. ఇప్పటి వరకు అధ్యక్షుడిగా ఉన్న అచ్చన్నాయుడు మంత్రివర్గంలో చేరడంతో పల్లాను నియమించారు. ఈ మేరకు టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు శుక్రవారం అధికారికంగా ప్రకటించారు. టీడీపీ అధ్యక్షుడిగా తనను ప్రకటించడంతో నేడు పల్లా శ్రీనివాసరావు చంద్రబాబును కలిశారు. పల్లాకు చంద్రబాబు అభినందనలు తెలిపారు. ఇటీవల జరిగిన ఏపీ సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్సీపీ అభ్యర్థి గుడివాడ అమర్‌నాథ్‌పై భారీ మెజార్టీతో పల్లా శ్రీనివాసరావు గెలుపొందారు. రాష్ట్రంలో అత్యధికంగా 95,235 ఓట్ల తేడాతో పల్లా గెలుపొందారు. ఈ నేపథ్యంలో బీసీ-యాదవ వర్గానికి చెందిన పల్లాను చంద్రబాబు ఎంపిక చేశారు. ఇప్పటి వరకు ఏపీ టీడీపీ అధ్యక్షుడిగా అచ్చెన్నాయుడు వ్యవహరించిన విషయం తెలిసిందే. అచ్చెన్నాయుడు మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి, బాధ్యతలు చేపట్టడంతో టీడీపీ అధ్యక్షునిగా వేరే వారిని నియమించాలని చంద్రబాబు ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. ఇప్పుడు పల్లా శ్రీనివాసరావును నియమించడంతో టీడీపీ కేడర్ అభినందనలు చెబుతున్నారు.

## ఆయిల్ ఫామ్ సలహా కమిటీ ఏర్పాటు..



**ఖమ్మం/ వైరా జూన్ 14 (అక్షరంన్యూస్):** తెలంగాణ ప్రభుత్వం 22 మందితో కూడిన రాష్ట్ర స్థాయి ఆయిల్ ఫామ్ సలహా కమిటీ ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు 353 జి.ఓ. జారీ చేసింది. ఈ కమిటీలో ఖమ్మం జిల్లా నుండి వైరా శాసన సభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ ని మెంబర్ గా నియమించారు. జిల్లాలో ఆయిల్ ఫామ్ అభివృద్ధి కొరకు ప్రభుత్వానికి సహాయ సహకారాలు అందిస్తానని, ఆయిల్ ఫామ్ అధిక విస్తీర్ణంలో సాగులోకి తీసుకురావడం కొరకు కృషి చేస్తానని తెలిపినారు. ఆయిల్ ఫామ్ రైతులు మరియు ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీలతో సమస్యలను ప్రభుత్వ దృష్టికి తెస్తానని ఆయన తెలిపారు. ఈ కమిటీలో వారిని నియమించిన సందర్భంగా వైరా ఉద్యాన అధికారి ఆకుల వేణు ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

## బడిఈడు పిల్లలను పాఠశాలల్లో చేర్పించాలి

**- వైస్ చైర్మెన్ విజయ్‌బాబు**



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జూన్ 14/ అక్షరం న్యూస్ :** బడిఈడు పిల్లలను పాఠశాలల్లో చేర్పించి వారి భవిష్యత్తుకు బాటలు వేయాలని నార్సింగి మున్సిపాలిటీ వైస్ చైర్మెన్ విజయ్‌బాబు అన్నారు. శుక్రవారం బడిబాట కార్యక్రమంలో భాగంగా కోకాపేట్ ప్రాథమిక, ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వం ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, యూనిఫాంలను ఆయన కౌన్సిలర్ జీ.శివారెడ్డితో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా వైస్ చైర్మెన్ మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తుకు ప్రభుత్వం చొరవతో పని చేస్తుందన్నారు. ప్రభుత్వం యూనిఫాంలు, పుస్తకాలను ఉచితంగా అందిస్తుందని, అర్హత కలిగిన ఉపాధ్యాయులు విద్యార్థులకు విద్యాబోధన చేస్తారని, ఈ అవకాశాన్ని సద్వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఏపీసీ చైర్మన్లు లక్ష్మమ్మ, భాగ్యలక్ష్మి, బిజెపి లీడర్ నాగేష్ యాదవ్, హెడ్మాస్టర్ వి.రాములు,బి.మాధవరెడ్డి, రెండు పాఠశాలల ఉపాధ్యాయుల బృందం మున్సిపాలిటీ సిబ్బంది మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేఎంసీ 18 వ వార్డులో మంచినీటి సమస్యను పరిష్కరించాలి

**- కార్పొరేటర్ గోకరి శ్రీలత సురేష్‌గౌడ్**



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జూన్ 14/ అక్షరం న్యూస్ :** బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ 18 వ వార్డు లోని వివిధ కాలనీలలో మంచినీటి సమస్యను పరిష్కరించాలని స్థానిక కార్పొరేటర్ గోకరి శ్రీలత సురేష్ గౌడ్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం వాటర్ డిపార్ట్మెంట్ మేనేజర్ సత్యనారాయణను కలిసి మంచినీటి సమస్యపై వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ 18 వ వార్డులోని పలు కాలనీలలో ఆరు, ఏడు రోజులకు ఒకసారి నీటిని సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. వాటర్ లైన్‌మెన్‌లను అడిగితే పై నుంచి వాటర్ రావడం లేదని, తానేం చేయాలని చేతులెత్తేస్తున్నారన్నారు. ఈ సమస్య ఎక్కడ నుంచి వస్తుంది, దాన్ని గమనించి మాకు కనీసం మూడు రోజులకు ఒకసారి అయినా నీటిని సరఫరా చేయాలని కోరామన్నారు. ఈ మేరకు మేనేజర్ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాచలపల్లి ఎంక్లేవ్ కాలనీ ప్రెసిడెంట్ నరేందర్ గౌడ్, సరస్వతి కాలనీ ప్రెసిడెంట్ మల్లేష్, శంకర్ నాయక్, శివకుమార్, ప్రవీణ్, ఎం.సత్యం, విట్టల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఓ మహిళా పోలీసు ఆత్మహత్య

**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జూన్ 14/ అక్షరం న్యూస్ :** తాను నివాసం ఉంటున్న అపార్టుమెంట్ పై నుంచి దూకి మహిళ పోలీసు ఆత్మహత్య చేసుకుంది. ఈ సంఘటన నార్సింగి పోలీసు స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని మైహోం అవతార్ గేటెడ్ కమ్యూనిటీలో నివాసం ఉంటున్న అనురాధ (38) పోలీసు కమాండ్ కంట్రోల్ రూంలో సీనియర్ ఆసిస్టెంగా విధులు నిర్వహిస్తుంది. ఆమె భర్త జనార్ధన్ ప్రభుత్వ ఉపాధ్యాయుడు, ఆమెకు ఓ పాప, బాబు ఉన్నారు. కాగా ఆమె గత కొంతకాలంగా చర్మపూత వ్యాధితో బాధపడుతుంది. ఇటీవల వ్యాధి తీవ్రత బాగా పెరగడంతో అనురాధ మనోవేదనకు గురైంది. గతంలోనూ ఆత్మహత్యాయత్నం చేసింది. ఈ క్రమంలో శుక్రవారం తాను నివాసం ఉంటున్న 14 వ అంతస్తు నుంచి కిందికి దూకి ఆత్మహత్యకు పాల్పడింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని వివరాలు సే కరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదుచేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## ముఫ్తీ ఇంట వలీమాకు హాజరైన ఎంపీ రఘురాం రెడ్డి..




**ఖమ్మం/ తల్లాడ జూన్ 14 (అక్షరంన్యూస్):** ఖమ్మం:ముస్లిం మత పెద్ద ముఫ్తీ మహమ్మద్ జలాలుద్దీన్ ఖాస్మీ కుమారుడి వివాహం సందర్భంగా నగరంలోని ఈఆర్ఆర్ గార్డెన్స్ లో నిర్వహించిన వలీమా వేడుకకు ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి హాజరయ్యారు. నిండు నూరేళ్ళు చల్లగా ఉండాలని వరుడు మహమ్మద్ జమాలుద్దీన్ ఉసామాను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు నూకల నరేష్ రెడ్డి, నాయకులు కొప్పుల చంద్రశేఖర్ రావు, షేక్ మియా భాయ్, జహీర్ అలీ, ఇలియాజ్, నజీముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



# ఆగిపోయిన సెంట్రల్ లైటింగ్ పనులను వెంటనే చేపట్టాలి

-సెంట్రల్ లైటింగ్ పనులు తిరిగి ప్రారంభించాలని
-చొప్పదండి మున్సిపల్ కమీషనర్ కి వినతిపత్రం అందించిన
-బీజేపీ చొప్పదండి పట్టణ అధ్యక్షులు బత్తిని ప్రశాంత్, చొప్పదండి పట్టణ బీజేపీ నాయకులు



**చొప్పదండి/ కరీంనగర్,జూన్ 14 (అక్షరం న్యూస్ ):** కరీంనగర్ జిల్లా చొప్పదండి పట్టణం లో ఆగిపోయిన సెంట్రల్ లైటింగ్ పనులను వెంటనే చేపట్టాలని చొప్పదండి మున్సిపల్ కమీషనర్ కి బీకజేపీ చొప్పదండి పట్టణ శ్రేణులు కలిసి వినతిపత్రం అందించారు. శు క్రవారం రోజున చొప్పదండి పట్టణ బీజేపీ శాఖ ఆధ్వర్యంలో చొప్పదండి మున్సిపల్ కార్యాలయం లో చొప్పదండి మున్సిపల్ కమీషనర్ ని కలిసి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా చొప్పదండి పట్టణ బీజేపీ అధ్యక్షులు బత్తిని ప్రశాంత్ మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల క్రితం 33 కోట్ల రూపాయలు తో ప్రారంభించిన సెంట్రల్ లైటింగ్ పనులు ఇంకా పూర్తి కాకపోవటం విడ్డురం గా ఉందని, వివిధ పత్రికల్లో కూడా సెంట్రల్ లైటింగ్ పనులు అర్ధాంతరంగా ఆగి పోవటం పై ఎన్నో కథనాలు వచ్చాయని, అయినప్పటికీ చొప్పదండి మున్సిపల్ యంత్రాంగం కి ఏమాత్రం చిత్తశుద్ధి లేదని, అలాగే పాత రోడ్డు మీదనే కేవలం డివైడర్ లు నిర్మించి రోడ్డు ను వెడల్పు చేయకపోవడం వలన రోడ్డు మీద రెండు వైపులా రోడ్డు ఇరుకుగా మారి రోడ్డు మీద వెళుతున్న ద్విచక్ర వాహన దారులకి ప్రమాదం గా మారిందని, వెనుకనుంచి వచ్చే వాహనాలు ఢీకొని ప్రమాధములు జరుగుతున్నాయని అన్నారు. గత పదిహేను రోజుల్లో వివిధ రకాల వాహనం లు డివైడర్ లను ఢీకొని ప్రమాదం లు జరిగాయని, కాబట్టి డివైడర్ లు ప్రారంభం అయ్యే దగ్గర మూడు వందల మీటర్ల ముందు నుండే డివైడర్ లు ప్రారంభం అవుతున్నాయని తెలిసేలా రేడియం స్టిక్కర్లు, బోర్డులు ఏర్పాటు చేయాలనీ తెలిపారు. వారం రోజుల్లోపల సెంట్రల్ లైటింగ్ పనులు తిరిగి ప్రారంభించనట్లు అయితే భారతీయ జనతా పార్టీ చొప్పదండి పట్టణ శాఖ తరపున పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని అన్నారు.
ఈ కార్యక్రమం లో బీజేపీ పట్టణ కార్యదర్శి చిల్ల శ్రావణ్, బీజేపీ దళిత మోర్చా పట్టణ అధ్యక్షులు వడ్లూరి సుధాకర్, నాయకులు జిట్టా కుమార్, తాడూరి శివకృష్ణ,అనుమల్ల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యా వ్యవస్థ పటిష్టతకు తెలంగాణ ప్రభుత్వం కృషి





**- మైలారం నాగపూర్ణ శ్రీనివాస్**

**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జూన్ 14/ అక్షరం న్యూస్ :** కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా వ్యవస్థ పటిష్టతకు చొరవ చూపుతుందని నార్సింగి మున్సిపాలిటీ చైర్మెన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని ఖానాపూర్‌లో నిర్వహించిన సామూహిక అక్షరభ్యాస కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మైలారం నాగపూర్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రాథమిక, హై స్కూళ్లల్లో విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించడమే కాకుండా మధ్యాహ్న భోజనాన్ని అందిస్తుందన్నారు. అంతేకాకుండా యూనిఫాంలు, పుస్తకాలను సైతం అందిస్తున్నట్లు వివరించారు.
ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు అమరేందర్‌రెడ్డి, కౌన్సిలర్ ఉషారాణి, ప్రవళిక కిరణ్, పీఏసీఎస్ చైర్మెన్ టి.కృష్ణ, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఏదునూరి చంద్రయ్య పార్థివ దేహాన్ని సందర్శించి, నివాళులర్పించిన వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్







**ఖమ్మం/వైరా జూన్ 14 (అక్షరంన్యూస్):** వైరా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు తండ్రి ఏదునూరి చంద్రయ్య మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే రాందాస్ నాయక్ పువ్వాడ దుర్గాప్రసాద్.. చంద్రయ్య పార్థివ దేహాన్ని సందర్శించి, పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. వైరా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు తండ్రి చంద్రయ్య శుక్రవారం తెల్లవారు జామున గుండెపోటుతో మృతి చెందారు. విషయం తెలిసి సీతారాములు ని పరామర్శించి, వారి తండ్రి భౌతికకాయానికి నివాళు లు అర్పించి అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపిన మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి వారితో పాటు ఈ కార్యక్రమంలో పాలేటి నరసింహరావు, దాసరి దానియేలు, పొదిల హరినాథ్, బోళ్ళ గంగారావు, వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పమ్మి అశోక్, శీలం వెంకట రామిరెడ్డి, శీలం చంద్రశేఖర్ రెడ్డి, పణితి శ్రీను, పల్లపు కొండలు, కర్నాటి హనుమంతరావు, కన్నెగంటి హుస్సేన్, మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు చింతనిప్పు మాధవరావు,వంకుడొత్తు బిక్యా, ఏదునూరి శ్రీను, తోటకూర వీరబాబు, తేళ్ళూరి వీరయ్య, బొడ్డు కృష్ణ, తదితరులు నివాళులు అర్పించారు.

# నేడు అశ్వారావుపేటలో పామాయిల్ రైతులు రాష్ట్ర సదస్సు..

**- తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు**
**- పామాయిల్ రైతులు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు చింతనిప్పు చలపతిరావు..**



**ఖమ్మం/ వైరా జూన్ 14 (అక్షరంన్యూస్)** వైరా: పామాయిల్ సాగు రైతులు రాష్ట్ర సదస్సు శనివారం అశ్వారావుపేట నియోజకవర్గ కేంద్రం లో జరుగుతుంది అని పామాయిల్ సాగు రైతులు జయప్రదం చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, పామాయిల్ సాగు రైతులు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు చింతనిప్పు చలపతిరావు కోరారు, వైరా బోడేపూడి వెంకటేశ్వరరావు భవన్ లో మల్లెంపాటి రామారావు అధ్యక్షతన జరిగిన రైతు సంఘం విస్తృత సమావేశం లో రాంబాబు, చలపతిరావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం లక్షల ఎకరాల్లో పామాయిల్ సాగు చేయాలని విస్తృత ప్రచారం చేస్తున్నది కాని పామాయిల్ ధర అంతర్జాతీయ మార్కెట్లో ఎచ్చ్ తగుల తో ముడి పెట్టడం ద్వారా గతం లో టన్ను పామాయిల్ గెలలు 23 వేల రూపాయలు ఉండగా ప్రస్తుతం 13400 కు పడిపోయింది అని విదేశీ దిగుమతి సుంకం 40 శాతం నుంచి 6 శాతం కేంద్ర ప్రభుత్వం తగ్గించడం వల్ల రైతులకు ధర విషయంలో తీవ్రంగా నష్టపోతున్నారు అని అన్నారు.
రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అందించే సబ్సిడీలు సకాలంలో విడుదల చేయడం లేదని, ఎండాకాలంలో అగ్ని ప్రమాదం వల పామాయిల్ తోటలు దగ్ధం అవటం వలన కోట్ల రూపాయలు నష్టం వాటిల్లింది అని పామాయిల్ సాగు విషయం లో సమగ్ర విధానం రూపొందించాలి అని కనీస మద్దతు ధర టన్ను కు 20 వేల రూపాయలు ప్రభుత్వం నిర్ణయం చేయాలని,పంటల బీమా కల్పించాలని కోరారు .
శనివారం జరిగే రాష్ట్ర సదస్సు జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు వనమా చిన్న సత్యనారాయణ, పామాయిల్ రైతులు సంక్రాంతి పురుషోత్తం, వడ్లమూడి మధు,పాసుగులపాట్ల చలపతిరావు, మాడపాటి మల్లిఖార్జున్,రైతు సంఘం నాయకులు హరి వెంకటేశ్వరరావు, బెజవాడ వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

# తడిసి ముద్దయిన భద్రాచలం...

**- భారీ వర్షానికి నేలకొరిగిన చెట్లు విద్యుత్ సరఫరాలో అంతరాయం...**



**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ జూన్ 14/ అక్షరం న్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా రుతుపవనాలు వ్యాపించినప్పటికీ భద్రాచలంలో మాత్రం గత పది రోజుల నుండి ఒక్క పూతతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలకు శుక్రవారం సాయంత్రం కురిసిన భారీ వర్షంతో ఉపశమనం లభించింది. సుమారు రెండు గంటలకు పైగా కురిసిన భారీ వర్షంతో భద్రాచలం తడిసి ముద్దవగా పట్టణ వ్యాప్తంగా అనేక చోట్ల చెట్లు కరెంటు తీగలపై పడటంతో విద్యుత్ సరఫరా కి తీవ్ర అంతరాయం నెలకొంది. ప్రధానంగా పట్టణంలోని అశోక్ నగర్ కొత్త కాలనీ జగదీష్ కాలనీ రాజుపేట గ్రామాలే పరిష ప్రాంతాలలో భారీ వర్షానికి చెట్లు విద్యుత్ తీగలపై పడటంతో సరఫరాలో అంతరాయం నెలకొంది. వెంటనే స్పందించిన విద్యుత్ అధికారులు యుద్ధ ప్రాతిపదికన చెట్ల కొమ్మను తొలగించినప్పటికీ పట్టణంలో అనేక ప్రాంతాలలో రాత్రి సమయం వరకు విద్యుత్ పునర్ధన జరగలేదు. మధ్యాహ్నం వరకు ఎండ ఉక్కపోతతో ఉన్న భద్రాచలం సాయంత్రం ఒక్కసారిగా చల్లబడి ఉరుములు మెరుపులతో ఈదురు గాలులతో భారీ వర్షం కురిసింది. రుతుపవనాల ప్రభావంతో మరొక మూడు రోజులపాటు వర్షాలు పడతాయి అన్న వాతావరణ అధికారులు హెచ్చరికలతో లోతట్టు ప్రాంత ప్రజల అప్రమత్తమయ్యారు. ఇది ఇలా ఉండగా పట్టణంలోని వైయస్సార్ నగర్ లో సైడ్ డ్రైనేజీ లేక తొలకరి వానకే వీధులు చెరువులను తలపిస్తుండగా సాక్షాత్తు ఐఏఎస్ అధికారి కార్యాలయమైన ఐటీడీఏ ముందే ఈ విధమైన పరిస్థితి నెలకొన్న నేపథ్యంలో ఆ ప్రాంత ప్రజలు తీవ్ర ఆవేదనకు గురై వెంటనే ఏర్పాటు చేయాలని ప్రభుత్వ పెద్దలను వేడుకుంటున్నారు.

# పెండింగ్ ధరణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి







**- జిల్లా కలెక్టర్లను ఆదేశించిన సిసిఎల్ఏ కమీషనర్ నవీన్ మిట్టల్**
**- జిల్లా కలెక్టర్లతో పెండింగ్ ధరణి దరఖాస్తుల పరిష్కారంపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష...**

**ఖమ్మం/ తల్లాడ జూన్ 14 (అక్షరంన్యూస్):** పెండింగ్ ధరణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని సిసిఎల్ఏ కమీషనర్ నవీన్ మిట్టల్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. శుక్రవారం సిసిఎల్ఏ కమీషనర్ నవీన్ మిట్టల్, హైదరాబాద్ సీసీఎల్ఏ కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్లతో పెండింగ్ ధరణి దరఖాస్తుల పరిష్కారంపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఖమ్మం కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ తో కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీసీఎల్ఏ కమీషనర్ నవీన్ మిట్టల్ మాట్లాడుతూ, లోక్ సభ సాధారణ ఎన్నికల షెడ్యూల్ ప్రకటన కంటే ముందు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి రాష్ట్రంలో 1.38 లక్షల పెండింగ్ ధరణి దరఖాస్తులను పరిష్కరించామని అన్నారు. ప్రస్తుతం పెండింగ్ లో ఉన్న ధరణి దరఖాస్తుల పరిష్కారానికి మరోసారి ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని, తహసిల్దార్, రెవెన్యూ డివిజన్ అధికారి, అదనపు కలెక్టర్, కలెక్టర్ స్థాయిలలో పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలని ఆయన అన్నారు. సక్సేషన్, పెండింగ్ మ్యూటేషన్ వంటి దరఖాస్తులను రికార్డులు పరిశీలించి వెంటనే పరిష్కరించాలని, డేటా కరెక్షన్ దరఖాస్తులు క్షేత్రస్థాయి విచారణ చేపట్టి పరిష్కరించాలని ఆయన తెలిపారు. మండలాల వారీగా పెండింగ్ దరఖాస్తులను రివ్యూ చేసుకోవాలని, అధికంగా పెండింగ్ ఉన్న మండలాలకు అవసరమైన అదనపు సిబ్బందిని కేటాయించాలని ఆయన అన్నారు. ధరణి వెబ్ సైట్ సంబంధించి జిఎల్ఎం, టిఎం 33 దరఖాస్తులలో డిజిటల్ సంతకాల ప్రక్రియ మార్పులు చేస్తున్నామని, కొన్ని సమస్యలు తహసిల్దార్ స్థాయిలో, మరికొన్ని సమస్యలు రెవెన్యూ డివిజన్ అధికారి, మరికొన్ని సమస్యలు కలెక్టర్ స్థాయిలో పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రాష్ట్ర స్థాయిలో ప్రతి మంగళవారం, శుక్రవారం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే భూ సంబంధిత సమస్యలను సైతం కలెక్టర్లకు బదిలీ చేయడం జరుగుతుందని, వీటిని అత్యంత ప్రాధాన్యతతో సత్వర పరిష్కారం జరిగేలా చూడాలని సిసిఎల్ఏ కమీషనర్ అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా భూముల రిజిస్ట్రేషన్ విలువ పెంపు ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలిస్తుందని, దీని కోసం జిల్లాలో భూముల మార్కెట్ విలువ, ప్రస్తుత రిజిస్ట్రేషన్ విలువ వివరాలతో కూడిన నివేదికను అందించాలని, మార్కెట్ విలువ నమోదులో ఎక్కడా స్థానికంగా ఎటువంటి వివాదాలు రాకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని ఆయన అన్నారు. సబ్ రిజిస్టర్ కార్యాలయం ఏర్పాటుకు అనువైన భవనం లేదా భూమి కేటాయించి ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్లకు సిసిఎల్ఏ అన్నారు. సీసీఎల్ఏ నుంచి జిల్లా కలెక్టర్లకు రిటర్న్ వచ్చిన దరఖాస్తులలో అధికంగా ఆర్.ఎస్.ఆర్ దరఖాస్తులు, సంబంధిత ఆధారిత డాక్యుమెంట్లు జత చేయని దరఖాస్తులు ఉంటాయని అన్నారు. ఆర్ఎస్ఆర్ దరఖాస్తులలో తప్పుడు ఎంట్రీ జరిగిందా ధ్రువీకరించి, తప్పుడు ఎంట్రీని తొలగించి, ఆర్ఎస్ఆర్ సవరణకు రిపోర్టుతో సహా దరఖాస్తులు పంపాలని కలెక్టర్లకు సీసీఎల్ ఏ కమీషనర్ సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ, ఖమ్మం జిల్లాలో అదనపు కలెక్టర్, ఆర్డీవోలు, తహసిల్దార్ల స్థాయిలలో పెండింగ్ ఉన్న ధరణి దరఖాస్తులను ప్రత్యేక కార్యాచరణ అమలు చేసి వచ్చే పక్షం రోజుల్లో పరిష్కరిస్తామని అన్నారు. ప్రత్యేక డ్రైవ్ లో జిల్లాలో 3500 దరఖాస్తులు పరిష్కరించినట్లు, ఫిజికల్ గా 5 వేల దరఖాస్తులు పరిష్కరించినట్లు ఆయన అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో అధికారులు నిమగ్నమైనందున పెండింగులో ఉన్నట్లు, ఇక వీటిపై దృష్టి కేంద్రీకరించి పరిష్కరించనున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం ఆర్డీవోలు, తహశీల్దార్లతో కలెక్టర్ ధరణీ దరఖాస్తుల పరిష్కారంపై సమీక్షించి, సూచనలు చేశారు. చిన్న చిన్న కారణాలతో దరఖాస్తులు తిరస్కరించవద్దని, ఎలా ఆమోదించాలి అనే భావనతో ముందుకు వెళ్లాలని అన్నారు. తహశీల్దార్ రోజుకు కనీసం 25 దరఖాస్తులు పరిష్కరించాలని, ఈ దిశగా కార్యాచరణ చేసి, పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం వేగవంతం చేయాలని కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా ధరణి మాడ్యూల్స్ పై తహశీల్దార్లకు అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, ఆర్డీవోలు జి. గణేష్, ఎల్. రాజేందర్, కలెక్టరేట్ ఏవో అరుణ, జిల్లాలోని తహశీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

# భవిష్యత్తు పోరాటాల ను నిర్దేశించనున్న రాష్ట్ర మహాసభలు




**- వేజ్ బోర్డు తో సహా 12 తీర్మానాలు జరుగుతాయి...**
**- టియుడబ్ల్యు రాష్ట్ర మహాసభల ఏర్పాట్లు భేష్..**
**- పాత్రికేయుల సమావేశంలో రాష్ట్ర నాయకులు**

**ఖమ్మం/తల్లాడ జూన్ 14 (అక్షరంన్యూస్):** పోరాటాల పురిటిగడ్డ ఖమ్మం నగరంలో ఈనెల 19- 20 తేదీల్లో జరగనున్న టీయూడబ్ల్యు జె ఐజేయు రాష్ట్ర మహాసభలు జర్నలిస్టుల సమస్యలపై భవిష్యత్తు పోరాటాలకు దిశా నిర్దేశం చేయనున్నాయని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు నగునూరి శేఖర్, విరాహతలి పేర్కొన్నారు. శుక్రవారం రాష్ట్ర మహాసభల ఏర్పాట్లను పరిశీలించేందుకు మరి కొంతమంది రాష్ట్ర నాయకులతో కలిసి వారు ఖమ్మం వచ్చిన సందర్భంగా డిపిఆర్సి భవనంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడారు. ఖమ్మం పోరాటాల గడ్డ అని ఏపీయూడబ్ల్యూజే ఉండగా రెండుసార్లు రాష్ట్ర మహాసభలు ఇక్కడే జరిగాయని, మళ్లీ ఇప్పుడు టి యు డబ్ల్యూ జే ఐ జే యు మూడవ రాష్ట్ర మహాసభలకు ఖమ్మం జిల్లా ఆతిథ్య మిస్తోందని వారు అన్నారు. దేశంలోనే జర్నలిస్టు సమస్యలపై పోరాడే అతిపెద్ద సంఘం ఐజేయుకు అనుబంధంగా ఉన్న టి యు డబ్ల్యూ మహాసభలు ఖమ్మంలో జరగడం ఒక ప్రత్యేకతను సంతరించుకున్నాయని వారు అభిప్రాయపడ్డారు. ఈ మహాసభలో గ్రామీణ విలేకరులకు మినిమం హానరరీ తో పాటు వేజ్ బోర్డు అమలు, జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చ, అదే సందర్భంలో వివిధ పత్రికలు మీడియా యాజమాన్యాల తీరు తదితర అంశాలపై మహాసభలో చర్చించి 12 తీర్మానాలను ఆమోదించనున్నట్లు చెప్పారు. దశాబ్దాల సుదీర్ఘ జర్నలిస్టుల పోరాటాలు దేశస్థాయిలో ఐజేయు సాధించిన విజయాలు తదితర అంశాలపై రూపొందించిన సిడిని ఆవిష్కరించనున్నట్లు వారు తెలిపారు. ఖమ్మంలో మహాసభలు నిర్వహించే ప్రాంగణానికి జర్నలిస్టు ఉద్యమంలో సుదీర్ఘకాలం పోరాటం చేసిన రాష్ట్ర నాయకులు అమర్నాథ్ పేరు పెట్టినట్లు పేర్కొన్నారు.

**మహా సభలను ప్రారంభించనున్న మంత్రి పొంగులేటి..**

మహాసభలను రాష్ట్ర సమాచార పౌర సంబంధాల రెవెన్యూ గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రారంభిస్తారని తెలిపారు. ముఖ్యఅతిథిగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గ హాజరవుతారు అన్నారు. విశిష్ట అతిధి మీడియా అకాడమీ చైర్మన్ ఐజేయు జాతీయ అధ్యక్షులు కే శ్రీనివాసరెడ్డి, గౌరవ అతిథులుగా ప్రధాన కార్యదర్శి బల్విందర్ సింగ్ జమ్ము, ఐజ యు మాజీ అధ్యక్షులు స్టీరింగ్ కమిటీ సభ్యులు ఎస్ఎన్ సిన్ హ, ఐజేయు మాజీ అధ్యక్షులు దేవులపల్లి అమర్, ప్రత్యేక అతిథులుగా రాజ్యసభ సభ్యులు రేణుకా చౌదరి వద్దిరాజు రవిచంద్ర బండి పార్థసారథి రెడ్డి ఎంపీ రఘురామిరెడ్డి ఎమ్మెల్సీ తాత మధుసూదన్ రావు జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమ్రాజు మున్సిపల్ మేయర్ పి నీరజ మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు కొత్తగూడెం శాసనసభ్యులు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కోణంనేని సాంబశివరావు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు ఉత్త రా అమెరికా తెలుగు సంఘం తానా మాజీ అధ్యక్షులు జయ శేఖర్ తాళ్లూరి హాజరవుతున్నట్లు వారు తెలిపారు. అదేవిధంగా ఐ జే యు , కార్యదర్శి వై .నరేందర్ రెడ్డి , ఐజేయు జాతీయ కౌన్సిల్ సభ్యులు డి .సోమ సోమ సుందర్ ,ఎంఏ మాజీద్ కల్లూరి సత్యనారాయణ ఆలపాటి సురేష్ కుమార్ పాల్గొంటారని తెలిపారు.

**ముగింపు సభకు ముఖ్యఅతిథిగా బట్టి విక్రమార్క..**

మహాసభల ముగింపు రోజు రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ముఖ్య అతిథిగా హాజరు అవుతారని తెలిపారు అదేవిధంగా విశిష్ట అతిథిగా కె శ్రీనివాసరెడ్డి మీడియా అకాడమీ చైర్మన్ గౌరవ అతిథులు బల్విందర్ సింగ్ జమ్ము ఎస్ ఎన్ సిన్ హ, ఐజ యు మాజీ అధ్యక్షులు దేవులపల్లి అమర్ హాజరవుతారని తెలిపారు. ముగింపు సభలోనే రాష్ట్ర టి యు డబ్ల్యూ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకుంటారని వారు తెలిపారు. రాష్ట్ర మహాసభల ఏర్పాట్లపై వారు సంతృప్తి వ్యక్తం చేశారు. పాత్రికేయుల సమావేశంలో టియుడబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర ఉపాధ్యక్షులు కట్టెకుల రామనారాయణ, ఖమ్మం జిల్లా కమిటీ అధ్యక్ష కార్యదర్శులు వనం వెంకటేశ్వర్లు, ఏనుగు వెంకటేశ్వరరావు, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్ష కార్యదర్శులు ఆవుల శ్రీనివాసరావు, కనకం సైదులు, ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర నాయకులు నర్వనేని వెంకటరావు, ఖదీర్ ,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు అమరవాది రవీంద్ర శేషు, నాయకులు నల్లజాల వెంకటరావు, మురారి, మాటేటి వేణుగోపాల్ , నగర అధ్యక్ష కార్యదర్శులు మైసపాపారావు చెరుకుపల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# సామ్రాజ్య వాద తిరుగుబాటు విప్లవ స్వప్నం చేగువేర




**ఖమ్మం/ తల్లాడ జూన్ 14 (అక్షరంన్యూస్):** సామ్రాజ్య వాద తిరుగుబాటు విప్లవ స్వప్నం కామ్రేడ్ చేగువేరా అని అఖిల భారత విద్యార్థి సమాఖ్య(ఏఐఎస్ఎఫ్ ) జాతీయ కార్యవర్గ సభ్యులు ఇటికాల రామకృష్ణ అన్నారు. స్థానిక ఖమ్మం శుక్రవారం ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి ఆధ్వర్యంలో గిరి ప్రసాద్ భవన్ లో చేగువేరా 96వ జయంతి సందర్భంగా చేగువేరా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఇటికాల రామకృష్ణ మాట్లాడుతూ ఆయా దేశాల్లో అణిచివేత పై గెరిల్లా పోరాటాలు నడిపి స్వాతంత్ర్య ఫలాలు అందించిన ప్రపంచ విప్లవ వీరుడు చేగువేర అన్నారు.చేగువేరా ఆశయం, పోరాటం నేటికి సజీవమైనదని,అయన త్యాగం అజరామరమైనదని అన్నారు. ఎక్కడ అసమానత అణిచివేత మొదలైన, అక్కడ చేగువేర రగిలించిన విప్లవ చైతన్యం ఎత్తిన ప్రతి పిడికిలిలో రగులుతూ జ్వలిస్తూనే ఉంటుందన్నారు.అర్జెంటీనా లో జన్మించి, క్యూబా విప్లవ సాధనలో నిలిచి, బొలీవియా విప్లవ సాధనలో 39 ఏళ్ల వయసులో అమరుడైన చేగువేరా చిరస్మరణీయుడు, యువతకు స్ఫూర్తి ప్రదాత అన్నారు. 1928 జూన్ 14న అర్జెంటీనా దేశంలోని రొసారియా పట్టణంలో జన్మించి బ్యూనాస్ ఎయిర్స్ యూనివర్శిటీలో మెడిసిన్ పూర్తిచేసిన అనతికాలంలోనే లాటిన్ అమెరికా తిరిగి అక్కడున్న ప్రజలందరి బతుకులు మార్చడంకోసం ఏ వైద్యం చేయగలం, ఏ మెడిసిన్ ఇవ్వగలం అంటూ మదనపడుతున్న సమయంలోనే 1955 మెక్సికోలో క్యూబా ప్రవాస విప్లవకారుడు ఫైడల్కాస్ట్రోతో పరిచయం ఏర్పడింది. క్యూబా విప్లవంలో డాక్టర్గా చేరాడు. దోపిడీకి గురవుతున్న ప్రజలకు విప్లవాత్మక మెడిసిన్ అవసరమని భావించి విప్లవకారుడిగా పరిణితి చెంది విప్లవ గెరిల్లా దళానికి నాయకుడయ్యాడు. క్యూబా స్వాతంత్ర్యం కోసం అస్తమా వ్యాధిని సైతం లెక్కచేయకుండా చే నిజమైన గెరిల్లా నాయకుడయ్యాడు. 1959లో ఆవిష్కృతమైన స్వాతంత్ర్య క్యూబాలో చేగువేరా పరిశ్రమల మంత్రిగా, జాతీయ బ్యాంకు అధ్యక్షుడిగా, ప్రణాళిక సంఘం అధ్యక్షుడిగా, రక్షణ కేంద్రాల అధిపతిగా, ఆర్థిక, మైత్రీ బృందాల సభ్యులుగా ఎన్నో బాధ్యతలు తన 39 ఏండ్ల ప్రాయంలోనే నిర్వహించాడు. అయితే తన కాలం కంటే ముందున్న వారు దార్శనికులు, అందరి అభిమానాన్నీ చూరగొన్నవారు అగ్రనాయకులు, సవాళ్లు సమరాల్లో ముందున్నవాళ్ళు సాహసికులు అంటారు. ఈ మూడింటికీ చేగువేరా అచ్చుగుద్దినట్టు సరిపోతాడు. అని పేర్కొన్నారు అయినప్పటికీ నిరంతర సాహసికుడిగానే వెలుగొందుతుంటాడని అనడంలో ఎటువంటి సందేహం లేదు. అన్నారు ఎందుకంటే ఎన్ని పదవులున్నప్పటికీ అన్నింటినీ వదిలేసి తను అత్యంత ఇష్టపడే స్నేహితుడు కాస్ట్రో, క్యూబా ప్రజలకూ 1965లో వీడ్కోలు పలికి ఎన్నో దేశాలు తిరిగాడు. సైనిక ప్రభుత్వం చేత ఎంతో ఘోరంగా పీడింపబడుతున్న బొలీవియా దేశ ప్రజలను విముక్తం చేసే బాధ్యతను భుజానికేసుకుని కమ్యూనిస్టు గెరిల్లా దళాన్ని స్వయంగా తయారు చేసుకుని విప్లవోద్యమాన్ని నిర్మించి నాయకత్వం వహించాడు. తన విప్లవ గెరిల్లా మేధస్సుతో పరిమితమైన యాభైమంది గెరిల్లాలతో 1800మంది కల్గిన బొలీవియా నియంత సైన్యాలను గడగడలాడించాడు. ఆ క్రమంలోనే దుర్మార్గమైన అమెరికా సిఐఎ ఆయుధ సంపత్తంతా రంగంలోకి దిగి 1967 అక్టోబర్ 9న బొలీవియా పర్వతశ్రేణుల్లో నుంచి చేగువేరా పయనమై.. చే ప్రపంచమంతా విప్లవోద్యమాన్ని నిర్మించాలన్న ఆయన ఆలోచనను తట్టుకోలేక అమెరికా సామ్రాజ్యవాదులు కుట్రపన్ని చే ను అంతమొందించారు. అయినా అమెరికాకు ఆశాభంగం తప్పలేదు. తత్ఫలితంగానే చేగువేరా నేల నలుదిక్కులా పయనించాడు. ప్రజల నరాల్లో చైతన్యమై ప్రవహించాడు. రగిలే అగ్నికణమయ్యాడు. చేగువేరా జీవిత చరిత్ర వందభాషల్లోకి అనువాదమైంది. లాటిన్ అమెరికా నుంచి యూరప్ ఖండం వరకు, ఆసియా ఖండం నుంచి ఆఫ్రికా ఖండం వరకు జరిగే ప్రతీ ఉద్యమ చిహ్నం ,చే రూపమే అన్నారు . చేగువేరా స్ఫూర్తితో యు వత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా సన్మార్గంలో పయనించాలని రామకృష్ణ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్షులు మడిపల్లి లక్ష్మణ్ , సహాయ కార్యదర్శిలు నాగులమెర ,శివ ,కౌశిక్ మనోజ్, ప్రసాద్, అజయ్ గోపి నరేష్ సాయి రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతంగా సామూహిక అక్షరాభ్యాస..




**ఖమ్మం/ తల్లాడ జూన్ 14 (అక్షరంన్యూస్):** ఖమ్మం రూరల్ మండల పరిధిలోని ఆరెంపుల మండల పరిషత్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు పద్మ ఆధ్వర్యంలో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఏపిసి చైర్మన్ పప్పుల విజయ మాట్లాడుతూ..విద్యార్థులకు చిన్నప్పటినుండే చదువు పట్ల ఆసక్తి పెంపొందించాలని,ప్రభుత్వ పాఠశాలలో పూర్తి స్థాయిలో ఆంగ్ల మాధ్యమంలో విద్యను అందించేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ, ఉపాధ్యాయులు అంజలి, శ్రీలత, షాహిన్, సహాయకారులు చిర్ర.రాజ్యం,రాధమ్మ మరియు విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు.

## రాష్ట్ర మహాసభల లోగోను ఆవిష్కరించిన రాష్ట్ర నాయకులు



**ఖమ్మం/తల్లాడ జూన్ 14 (అక్షరంన్యూస్):** ఈనెల 19 20 తేదీల్లో ఖమ్మం నగరంలో అట్టహాసంగా జరగనున్న టి యు డబ్ల్యూ జే ఐ జేయు రాష్ట్ర తృతీయ మహాసభల సందర్భంగా లోగోను ఆ సంఘం రాష్ట్ర నాయకులు శుక్రవారం ఆవిష్కరించారు. రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు నగునూరి శేఖర్, విరాహతలి, రాష్ట్ర ఉపాధ్యక్షులు కే .రామనారాయణ, రాష్ట్ర కమిటీ సభ్యులు అమరవాది రవీంద్ర శేషు, మాటేటి వేణుగోపాల్, సామినేని మురారి, ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర నాయకులు నర్వనేని వెంకటరావు, ఎస్ డి ఖదీర్, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వనం వెంకటేశ్వర్లు, ఏనుగు వెంకటేశ్వరరావు, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆవుల శ్రీనివాసరావు, కనకం సైదులు, నాయకులు నల్లజాల వెంకటరావు ,గర అధ్యక్ష కార్యదర్శులు మైస పాపారావు, చెరుకుపల్లి శ్రీనివాసరావు, జిల్లా ఉపాధ్యక్షులు మొహిద్దిన్, జిల్లా నాయకులు నామ పురుషోత్తం ,శివానంద, జనార్ధన చారి, ఏలూరి వేణుగోపాల్, మేడి రమేష్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఏదునూరి చంద్రయ్యకు బీఆర్ఎస్ నాయకులు ఘన నివాళి..




**ఖమ్మం/వైరా జూన్ 14 (అక్షరంన్యూస్):** వైరా మున్సిపాలిటీ పరిధిలో మూడో వార్డులో ఆకస్మికంగా మృతి చెందిన ఏదునూరి చంద్రయ్య పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన వైరా మున్సిపాలిటీ వైస్ ఛైర్మన్ ముళ్ళపాటి సీతారాములు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కట్ల కృష్ణార్జున రావు, మద్దెల రవి, కాపా మురళీకృష్ణ , లగడపాటి ప్రభాకర్ రావుగారు,అప్పం సురేష్ , ఆదూరి ప్రేమ్ కుమార్,మోతపోతుల సురేష్ , యంద్రతి గోపాలరావు , కారుకొండ బోసు, దొంతేబోయిన గోపి ,తోటకూర విరబాబు, తదితరులు నాయకులు నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

## ఏదునూరి చంద్రయ్య మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించిన టిపిసిసి కార్యదర్శి కట్ల రంగారావు



**ఖమ్మం/వైరా జూన్ 14 (అక్షరంన్యూస్):** వైరా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఏదునూరు సీతారాములుతండ్రిగారైన ఎదునూరి చంద్రయ్య శుక్రవారం ఉదయం అనారోగ్యంతో మృతి చెందారు. వైరా మున్సిపాలిటీ పరిధిలోని సంత బజార్ నందు వారి నివాసం వద్ద చంద్రయ్య మృతదేహానికి పూలమాలలు వేసి ఘనంగా టిపిసిసి కార్యదర్శి కట్ల రంగారావు నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్ల సంతోష్, నంద్రు నాగరాజు, జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ కన్వీనర్ గుత్తికొండ వీరబాబు, కంభంపాటి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ రఘురాం రెడ్డి ని కలిసిన వరంగల్ మాజీ మేయర్



**ఖమ్మం/తల్లాడ జూన్ 14 (అక్షరంన్యూస్):** ఖమ్మం: కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు, వరంగల్ మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డిని శుక్రవారం వరంగల్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. తన భర్త ఎర్రబెల్లి వరద రాజేశ్వర్ రావు తో కలిసి వెళ్లి పుష్పగుచ్ఛం అందజేశారు. భారీ మెజారిటీతో ఎంపీగా గెలుపొందిన సందర్భాన్ని పురస్కరించుకుని శుభాకాంక్షలు తెలిపారు. నిరంతరం ప్రజల బాగు కోరే వ్యక్తిగా.. అత్యున్నత చట్టసభలో గళం వినిపిస్తారని ఆకాంక్షిస్తూ ఆనందం వ్యక్తం చేశారు.

**వేం పురుషోత్తం రెడ్డికి ఎంపీ నివాళి..**

రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి సోదరుడు వేం పురుషోత్తం రెడ్డి ప్రథమ వర్ధంతిని వరంగల్ లో నిర్వహించగా ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాంరెడ్డి హాజరయ్యారు. ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఎంపీ వెంట రాష్ట్ర విద్యా, మౌలిక వసతుల సంస్థ చైర్మన్ మువ్వా విజయబాబు, కాంగ్రెస్ నాయకులు కొప్పుల చంద్రశేఖర రావు తదితరులు ఉన్నారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609